సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 17

SUNDAY Special | ఆదివారం 9-4-2023



'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'



చెన్నై సూపర్‌కింగ్స్ ఘన విజయం

సొంత మైదానం వాంఖెడేలో శనివారం జరిగిన పోరులో రోహిత్ శర్మ నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ 7 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది.

- 12లో




వంటకోసం ప్రాణమిస్తాడు..

మాస్టర్ చెఫ్ పోటీలో విజేతగా నిలిచి.. రూ. 25 లక్షల ప్రైజ్ మనీ సాధించిన అస్సాం టీ తోట కార్మికుడు నయన్‌జ్యోతి సైకియా.

- 11లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్

చెన్నై విమానాశ్రయంలో రూ.1,260 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవంతిని ప్రధాని మోదీ ప్రారంభించారు.

- వివరాలు 6లో



తైవాన్‌పై చైనా ఆగ్రహజ్వాల

తైవాన్ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించడంతో ఆగ్రహించిన చైనా.. తైవాన్ సముద్ర జల్లాల్లో యుద్ధవిమానాలను మోహరించింది.

- వివరాలు 6లో



పాత మైసూరు.. కొత్తపోరు

వొక్కలిగ ప్రాబల్య ప్రాంతమైన పాత మైసూరులో వచ్చే ఎన్నికల్లో పాగా వేయడానికి బీజేపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

- వివరాలు 6లో



కోర్టు కమిటీ ఉత్తమం: పవార్

అదానీ షేర్ల కొనుగోలు వివాదంపై జేపీసీ కంటే సర్వోన్నత న్యాయస్థానం కమిటీ మరింత అర్థవంతంగా ఉంటుందని పవార్ అన్నారు.

- వివరాలు 6లో

కుటుంబ పాలనకు విముక్తి

అవినీతి, కుటుంబ పాలన వేర్వేరు కాదు.. బంధుప్రీతితో అవినీతి పెరుగుతుంది

కేసీఆర్ కుటుంబంపై పరోక్షంగా ప్రధాని మోదీ విమర్శలు

కుటుంబమంతా అధికారంలో ఉంటారు..

ప్రతీ ప్రాజెక్టులో వారి స్వార్థమే కనిపిస్తుంటుంది

ఇలాంటి అక్రమాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలా, వద్దా?

అవినీతిపై పోరుకు తెలంగాణ ప్రజలు సహకరించాలి

రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేక కేంద్ర ప్రాజెక్టుల్లో జాప్యం

దీనివల్ల తెలంగాణ ప్రజలకే నష్టం జరుగుతోందని వ్యాఖ్య

అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పించవద్దని విజ్ఞప్తి

అంతకుముందు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లిన ప్రధాని

తిరుపతి వందేభారత్ రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభం

రైల్వే, రోడ్డు, మెడికల్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





బేగంపేట విమానాశ్రయంలో సంజయ్ చెయ్యి పట్టుకొని ఆప్యాయంగా పలకరిస్తున్న మోదీ

సాక్షి, హైదరాబాద్: అవినీతి, కుటుంబ పాలన రెండూ వేర్వేరు కాదని, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుందని.. దీని నుంచి విముక్తి కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కుటుంబ, వంశవాద పార్టీలు అన్నింటినీ తమ నియంత్రణలోనే ఉంచుకుని, నడిపించాలని అనుకుంటున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేక కేంద్ర ప్రాజెక్టుల పనుల్లో జాప్యం జరుగుతోందని.. దీనితో తెలంగాణ ప్రజలే నష్టపోతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. శనివారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు జాతికి అంకితం చేశారు. అనంతరం

మిగతా 2వ పేజీలో ▶

ప్రాజెక్టులు, పనులివీ..

- తిరుపతి– సికింద్రాబాద్ వందేభారత్ రైలుకు పచ్చజెండా..
- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన
- 13 కొత్త ఎంఎంటీఎస్ సర్వీసుల ప్రారంభోత్సవం
- సికింద్రాబాద్–మహబూబ్‌నగర్ రైల్వేలైన్ డబ్లింగ్, విద్యుదీకరణ జాతికి అంకితం
- బీబీనగర్ ఎయిమ్స్ భవనానికి శంకుస్థాపన
- తెలంగాణ, ఏపీల పరిధిలో జాతీయ రహదారులు, అనుసంధాన రోడ్లకు శంకుస్థాపన

..వణికిపోతున్నారు!

బంధుప్రీతిని, అవినీతిని పెంచి పోషిస్తున్న వారికి దేశ ప్రయోజనాలు, సమాజ శ్రేయస్సుతో సంబంధం లేదు. పైగా నిజాయతీగా పనిచేసే వారికి సమస్యలు సృష్టిస్తున్నారు. కుటుంబ పాలకులకు మూడు అంశాలు ముఖ్యం. మొదటిది వారి కుటుంబాన్ని ప్రశంసిస్తూనే ఉండాలి, రెండోది అవినీతి సొమ్ము ఆ కుటుంబానికి వస్తూనే ఉండాలి, మూడోది పేదలకు పంపే డబ్బు అవినీతిపరుల చేతికి అందుతూనే ఉండాలి. ఇలా అవినీతికి అసలు మూలమైన కుటుంబ పాలనపై నేడు మోదీ దాడి మొదలుపెట్టాడు. అందుకే వాళ్లు వణికిపోతున్నారు, ఏ పని చేసినా కోపంతోనే చేస్తున్నారు. **- ప్రధాని మోదీ**

'బండి సంజయ్.. మేరా బేటా..' | వేదికపై నలుగురే.. మిగతా కుర్చీలు ఖాళీ | అభివృద్ధి–రాజకీయం.. బ్యాలెన్స్

2లో

ప్రధాని మోదీ వచ్చింది విషం కక్కేందుకే..

రాష్ట్రానికి ఏమిచ్చారని కేంద్రాన్ని అడ్డుకుంటాం?

కుటుంబ పాలన గురించి మాట్లాడే హక్కు మోదీకి లేదు



మాట్లాడుతున్న తలసాని. చిత్రంలో గంగుల, శ్రీనివాస్‌గౌడ్

- బీజేపీ సీఎంల అవినీతిపై విచారణ చేసే దమ్ము లేదు..
- నిధులివ్వకుండా మమ్మల్ని బదనాం చేస్తే ఊరుకోం
- ప్రధాని ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ నేతల మండిపాటు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ పర్యటనలో భాగంగా శనివారం హైదరాబాద్‌కు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో మండిపడింది. కడుపులో పెట్టుకున్న విషాన్ని కక్కేందుకే ప్రధాని రాష్ట్ర పర్యటనకు వచ్చారని, ఆయన స్థాయికి తగిన రీతిలో ప్రసంగం లేదని రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగం పూర్తిగా మోసపూరితమని, ఇక్కడి అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. అధికారిక సభను పూర్తిగా రాజకీయమయం చేసి విద్వేషాన్ని రగిలించే యత్నం చేశారని ధ్వజమెత్తారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదంటూ ప్రధాని పచ్చి అబద్ధాలు చెప్పారని, రేషన్ కార్డులు మొదలుకుని అన్నింటా నాటకీయతను రంగరించి విషం చిమ్మారని దుయ్యబట్టారు. అన్ని వ్యవస్థలను గుప్పిట పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్న మోదీకి అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు తెలంగాణ కుటుంబమైతే ప్రధాని మోదీకి మాత్రం అదానీయే కుటుంబమని ఎద్దేవా చేశారు.

ఎవరి బలమెంతో తేల్చుకుందాం

ప్రధాని మోదీ ప్రసంగంలోని అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధమని, వాదనలో ఎవరి బలమెంతో చూసుకుందామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్ చేశారు. బీఆర్ఎస్‌ను తిట్టాలనుకుంటే ఢిల్లీ నుంచి కూడా ఆ పని చేయొచ్చని, దూషణ కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రావాలా అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను తిడితే ప్రజలే తిరగబడతారని హెచ్చరించడంతోపాటు, ప్రధాని రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకాలని ఏ చట్టంలో ఉందో చెప్పాలన్నారు. మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంతో కలిసి బీఆర్ఎస్ శాసనసభా పక్షం కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. 'అభివృద్ధిని రాష్ట్ర

మిగతా 3వ పేజీలో ▶

సీఎం కోసం శాలువా తెచ్చిన..

ఆయన కోసం సీటు కేటాయించాం.. అయినా ఎందుకు రాలే? కేసీఆర్ ప్రధాని కార్యక్రమానికి హాజరు కాలేనంత బిజీనా?: బండి

సాక్షి, హైదరాబాద్: 'సీఎం కేసీఆర్ చాలా బిజీ.. తెలంగాణ అభివృద్ధి కోసం రూ.11,360 కోట్ల పనుల ప్రారంభానికి మోదీ వస్తే కూడా హాజరు కాలేనంత బిజీ.. ప్రధాని వచ్చినా రాలేకపోయేంత ముఖ్యమైన పని ఆయనకు ఏముంది?' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. 'ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎంను నేను స్వయంగా కోరా. ఆయన కోసం ప్రత్యేకంగా సీటు కేటాయించాం. సన్మానించేందుకు శాలువా కూడా తెచ్చిన. మరి సీఎం ఎందుకు రాలేదు?' అని సంజయ్ నిలదీశారు. తన చర్యల ద్వారా సీఎం కేసీఆర్ అభివృద్ధి నిరోధకుడిగా నిలిచిపోతున్నారని, ఇది సిగ్గుచేటని ధ్వజమెత్తారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ప్రధాని సభ

మిగతా 2వ పేజీలో ▶

కాంగ్రెస్‌లో 'పని విభజన'



పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు కీలక బాధ్యతలు

- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ.. పనిచేయలేని నేతలు తప్పుకోవాలని సూచన
- సమావేశాలకు గైర్హాజరయ్యే నేతలకు షోకాజ్ నోటీసులు
- గాంధీభవన్‌లో ఠాక్రే, రేవంత్, ఏఐసీసీ కార్యదర్శుల కీలక భేటీ

సాక్షి, హైదరాబాద్: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని విభజన చేసుకుంటోంది. అందులో భాగంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు కీలక బాధ్యతలు అప్పజెప్పనుంది. ఇప్పటికే కొందరు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు పని బాధ్యతలు ఇవ్వగా, అందులో క్రియాశీలంగా లేని వారిని ఆ బాధ్యతల నుంచి తప్పించడంతో పాటు మరికొందరికి కొత్తగా బాధ్యతలు ఇవ్వనుంది. అనుబంధ సంఘాలను బలోపేతం చేయడంతో పాటు జిల్లాల్లో పార్టీ కేడర్‌ను కదిలించే కీలక బాధ్యతలు, కార్యాచరణ అప్పగిస్తామని, ఈ ఎనిమిది నెలల పాటు అవిశ్రాంతంగా పనిచేయడం ద్వారా రానున్న ఎన్నికల్లో అధికారం దక్కేలా కృషి చేయాలని పార్టీ నేతలను కోరింది. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే శనివారం గాంధీ భవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో భేటీ అయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు నదీమ్‌జావెద్, రోహిత్‌చౌదరిలతో పాటు చామల కిరణ్‌రెడ్డి, నేరెళ్ల శారద,

మిగతా 3వ పేజీలో ▶



భూపాలపల్లిలో నిర్వహించిన ధర్నాలో మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ తదితరులు

గనుల వేలం ఆపకుంటే యుద్ధమే



తమిళనాడు తరహాలో మినహాయించాలి

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపై ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ డిమాండ్

ఒకే దేశంలోని రాష్ట్రాలకు వేర్వేరు నిబంధనలు ఎందుకని ప్రశ్న

- వివరాలు 5లో

కేంద్రం సింగరేణి ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలి

- ముక్తకంఠంతో నినదించిన కార్మికులు, బీఆర్ఎస్ శ్రేణులు
- తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణివ్యాప్తంగా మహాధర్నాలు
- బీజేపీ హటావో.. సింగరేణి బచావో అంటూ నల్లబ్యాడ్జీలతో నిరసన
- పాల్గొన్న మంత్రులు పువ్వాడ అజయ్, ఎర్రబెల్లి దయాకర్, సత్యవతి, ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల, ఇతర ప్రజాప్రతినిధులు

5లో

జూడాల సమ్మె బాట



డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం తప్పనిసరి చేసి.. సౌకర్యాలు మరవడంపై ఆగ్రహం

- స్టైపెండ్ పెంపు, ప్రతి నెల పదో తేదీలోగా చెల్లించాలని డిమాండ్
- హామీలు అమలు కాకపోవడంతో సమ్మెకు నిర్ణయం
- ఈనెల 11 నుంచి అత్యవసర సేవలకు మాత్రమే హాజరు
- జూనియర్ డాక్టర్ల సంఘం ప్రకటన

13లో



పరువునష్టం దావా ఉపసంహరించుకోండి

- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది
- ప్రతిపక్ష బాధ్యత నిర్వర్తించకుండా అడ్డుకొనేందుకే నోటీసులిచ్చారు
- మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కౌంటర్

- వివరాలు 3లో

రైల్వేబడ్జెట్‌లో తెలంగాణకు రూ. 4,400 కోట్లు

రెండు వందే భారత్ రైళ్లు ఇచ్చాం

ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్‌గా సికింద్రాబాద్ అభివృద్ధి : రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్

2లో



తెలంగాణ సమగ్ర అభివృద్ధే మోదీ లక్ష్యం: కిషన్‌రెడ్డి

ప్రధాని మోదీని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి

ఇదండీ సంగతి



... అలానే అర్థం చేసుకోవాలేమో సార్!

రెండు ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతి

200 ఎంబీబీఎస్ సీట్లకు ఎన్ఎంసీ పచ్చజెండా

సాక్షి, హైదరాబాద్: కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లో కొత్తగా ప్రభుత్వ వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రభుత్వానికి తెలియజేసింది. మరో 7 వైద్య కళాశాలల అనుమతుల ప్రక్రియ వివిధ స్థాయిల్లో ఉంది. 2023–24 వైద్య విద్యా సంవత్సరానికి సంబంధించి ఆ రెండు కళాశాలల్లో 200 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతి వచ్చినట్లయింది. మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, బోధన అధ్యాపకులను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని నేషనల్ మెడికల్ కమిషన్ కోరింది. తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లు ఎక్కడైనా రుజువైతే అనుమతి రద్దవుతుందని హెచ్చరించింది. కాగా ఆయా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు, వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేయడం తప్పనిసరి చేయాలని స్పష్టం చేసింది. కోర్సులు, అందుబాటులో ఉన్న అధ్యాపకులు, వారి 5 ఏళ్ల అనుభవం, విద్యార్థులు చేరిన అనుబంధ విశ్వవిద్యాలయం మొత్తం సమాచారాన్ని ప్రదర్శించడం తప్పనిసరి చేయాలని పేర్కొంది. ప్రతి స్పెషాలిటీలో అందుతున్న వైద్యసేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పరికరాలను కూడా ప్రదర్శించాలని సూచించింది. రెండు వైద్య కళాశాలలకు అనుమతి రావడంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు.


తొలిసారిగా ఫైటర్ జెట్‌లో రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

భారత రాష్ట్రపతి, రక్షణ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము తొలిసారి యుద్ధ విమానంలో ప్రయాణించారు. అస్సాంలోని తేజ్‌పూర్ వైమానిక దళ స్థావరం నుంచి సుఖోయ్–30ఎంకేఐ రకం విమానంలో ఆమె ప్రయాణం అరగంటసేపు సాగింది. 106వ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ తివారీ ఆ విమానాన్ని నడిపారు. కాక్‌పిట్‌లో కూర్చున్న రాష్ట్రపతికి మహిళా అధికారి ఒకరు హెల్మెట్ తొడిగి, అవసరమైన సాంకేతికపరమైన జాగ్రత్తలు వివరించారు.

6లో







కరెంట్‌కు 'సెంట్రల్' ఆంక్షలు!

- రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బకాయిలు కలిగి ఉండొద్దు
- గ్రీన్ ఎనర్జీపై పన్నులు, సెస్‌లు విధించరాదు
- అంతర్రాష్ట్ర క్రయవిక్రయాలకు అడ్డంకిగా మారరాదు..
- నష్టాలు మిగలకుండా ఎప్పటికప్పుడు చార్జీలు పెంచాలి
- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త ఆదేశాలు

5లో

రెండ్రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. మధ్యప్రదేశ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకు ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలహీనపడింది. రాష్ట్రానికి తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నాయి. ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, సోమవారం పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం రాష్ట్రంలో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే నల్లగొండలో గరిష్ట ఉష్ణోగ్రత 38.8 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నిజామాబాద్‌లో 20 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

తెలంగాణ, ఏపీల్లోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
రెంటచింతల	41.8	25.3
అనంతపురం	40.8	23.6
నల్లగొండ	38.8	22.4
విజయవాడ	38.0	24.0
భద్రాచలం	38.6	26.0
ఖమ్మం	37.2	25.0
మహబూబ్‌నగర్	37.2	25.5
రామగుండం	36.6	21.8
విశాఖపట్నం	35.8	25.2
మెదక్	35.6	21.4
హనుమకొండ	35.5	21.5
హకీంపేట్	34.0	22.5
దుండిగల్	34.0	21.6
హైదరాబాద్	34.3	23.3
ఆదిలాబాద్	33.3	20.7
నిజామాబాద్	33.1	20.0

భారీ భద్రత.. ట్రాఫిక్ జామ్

ప్రధాని రాక నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, పరేడ్‌గ్రౌండ్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ భద్రతను ఏర్పాటుచేశారు. ప్రధాని ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అవగానే బేగంపేట–సికింద్రాబాద్ మార్గంలో ట్రాఫిక్‌ను నిలిపివేశారు. దీంతో కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. పరేడ్‌గ్రౌండ్స్‌కు తరలాల్సిన బీజేపీ కార్యకర్తలు ట్రాఫిక్‌లో ఇరుక్కోవడంతో నడుచుకుంటూ వెళ్లడం కనిపించింది. ఇక ప్రధానికి స్వాగతం పలుకుతూ రాజకీయ నాయకులు పోటీపోటీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

రెండు గంటల్లోనే ముగిసిన పర్యటన

ప్రధాని మోదీ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానంలో 11.27 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రత్యేక కాన్వాయ్‌లో బయలుదేరి 11.50కు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి కార్యక్రమాల తర్వాత పరేడ్‌గ్రౌండ్స్‌కు వెళ్లారు. మధ్యాహ్నం 1.44 గంటలకు తిరిగి ఢిల్లీకి బయలుదేరారు. గవర్నర్ తమిళిసై, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని తదితరులు ప్రధానికి వీడ్కోలు పలికారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కార్యక్రమం సుమారు 20 నిమిషాలపాటు, పరేడ్‌గ్రౌండ్స్ కార్యక్రమాలు, సభ గంటా 40 నిమిషాలపాటు కలిపి.. మొత్తంగా ప్రధాని పర్యటన 2 గంటల్లో ముగిసింది.



భుజాలపై మోసిన అభిమానం!

పరేడ్‌గ్రౌండ్స్‌లో ప్రధాని సభ మొదలవడానికి ముందు అక్కడికి వచ్చిన బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌ను పలువురు కార్యకర్తలు భుజాలపై ఎక్కించుకుని లోపలికి తీసుకొచ్చారు. అదే సమయంలో వచ్చిన పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌ను కూడా కొందరు కార్యకర్తలు భుజాలపై ఎక్కించుకుని సభా ప్రాంగణంలోకి తీసుకొచ్చారు. మోదీ సభకు వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు 'మోదీ.. మోదీ..' అంటూ నినాదాలు మారుమోగాయి. సభ ముగిశాక కూడా కార్యకర్తలు బండి సంజయ్‌ను భుజాలపై ఎత్తుకుని మైదానంలో తిరిగారు. 'హిందూ టైగర్.. కాబోయే సీఎం..' అంటూ నినాదాలు చేశారు.

సీఎం కోసం శాలువా తెచ్చిన..

▶ మొదటి పేజీ తరువాయి

ముగిసిన అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు. కార్యక్రమానికి హాజరుకాని కేసీఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని, ప్రధాని, గవర్నర్, కేంద్ర మంత్రులు వచ్చిన సభకు కేసీఆర్ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఎన్నికలయ్యాక అభివృద్ధే ముఖ్యమని ప్రధాని చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా తెలంగాణ అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నాం. అలాంటి కార్యక్రమానికి సీఎం హాజరుకాని విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన సమయంలో కేసీఆర్‌కు బుద్ధి చెప్పడం ఖాయం' అని సంజయ్ అన్నారు.





శనివారం పరేడ్ గ్రౌండ్స్‌లోని బహిరంగ సభా వేదిక నుంచి వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి. సభకు హాజరైన ప్రజలు, బీజేపీ శ్రేణులు

కుటుంబ పాలనకు విముక్తి

▶ మొదటి పేజీ తరువాయి

ప్రసంగించారు. ఎక్కడా నేరుగా బీఆర్‌ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్ పేర్లను ప్రస్తావించకుండా.. పరోక్షంగా ఘాటు విమర్శలు చేశారు. 'భారత్‌మాతాకీ జై'అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. 'ప్రియమైన సోదర, సోదరీమణులారా.. మీ అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు'అని తెలుగులో మొదటి మాటలు చెప్పారు. తర్వాత హిందీలో కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే..

''దేశం కొందరి తృప్తి (తుష్టికరణ్) నుంచి అందరి సంతృప్తి (సంతుష్టికరణ్) వైపు మళ్లినప్పుడే నిజమైన సామాజిక న్యాయం పుడుతుంది. తెలంగాణ సహా యావత్ దేశం అందరి అభివృద్ధి బాటలో నడవాలి. ఆజాదీకా అమృత్‌కాల్‌లో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి తెలంగాణ త్వరితగతిన అభివృద్ధి చెందడం చాలా ముఖ్యం.

అవినీతిపై పోరాటానికి సహకరించండి

కుటుంబ పాలన, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుంది. తండ్రి, కొడుకు, కూతురు అధికారంలో ఉంటారు. ప్రతి ప్రాజెక్టు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిలో వారికి కుటుంబ స్వార్థమే ధ్యేయం. అన్నీ తమ నియంత్రణలోనే ఉంచుకోవాలని భావిస్తుంటారు. ఎవరైనా వారి నియంత్రణను సవాలు చేసినప్పుడు తీవ్రంగా ద్వేషిస్తారు. ఇలాంటి అక్రమాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలా వద్దా? మేం చేస్తున్న అవినీతి వ్యతిరేక పోరాటానికి తెలంగాణ ప్రజలు సహకరించాలి. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో వచ్చే 25 ఏళ్లకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఉమ్మడిగా తెలంగాణ వికాసాన్ని పరిపూర్ణం చేద్దాం.

వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..

2014లో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంతోపాటే తెలంగాణ రాష్ట్రం ఉనికి మొదలైంది. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వానిదే. తొమ్మిదేళ్లుగా కేంద్రం రూపొందించిన అభివృద్ధి నమూనాను తెలంగాణ సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టి సారించాం. గత తొమ్మిదేళ్లలో 70 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మించుకున్నాం., ఎంఎంటీఎస్ విస్తరణతో అభివృద్ధి వైపు అడుగులు వేశాం. కొత్త ఎంఎంటీఎస్ సర్వీసులతో హైదరాబాద్, సికింద్రాబాద్, సమీప జిల్లాల్లోని లక్షలమంది పౌరులకు ప్రయోజనం చేకూర్చడంతోపాటు కొత్త వ్యాపార కేంద్రాలు, పెట్టుబడులకు ఊతమిచ్చేలా తెలంగాణకు రూ.600 కోట్లు కేటాయించాం.

కోవిడ్, యుద్ధంతో ఆర్థిక వ్యవస్థలు క్షీణించినా

కరోనా మహమ్మారి, రెండు దేశాల యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనూహ్యంగా క్షీణించాయి. అయినా ఆధునిక మౌలిక సదుపాయాల కోసం రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టిన కొన్నిదేశాల్లో భారతదేశం ఒకటి. ఈసారి బడ్జెట్‌లో ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఏకంగా రూ.10 లక్షల కోట్లు కేటాయించాం.

తెలంగాణకు రైల్వేబడ్జెట్ 17 రెట్లు పెంపు

గత తొమ్మిదేళ్లలో తెలంగాణకు రైల్వే బడ్జెట్ పదిహేడు రెట్లు పెరిగింది. కొత్త రైలు మార్గాలు, డబ్లింగ్, విద్యుదీకరణ వంటి పనులు రికార్డు సమయంలో జరిగాయి. సికింద్రాబాద్–మహబూబ్‌నగర్ లైన్ విద్యుదీకరణ ఇందుకు ప్రధాన ఉదాహరణ. దీనితో హైదరాబాద్- బెంగళూరు మధ్య కనెక్టివిటీ మెరుగుపడుతుంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రంలో హైవే నెట్‌వర్క్‌ను కూడా శరవేగంగా అభివృద్ధి చేస్తున్నాం. రూ.2,300 కోట్లతో నిర్మిస్తున్న అక్కల్‌కోట్-కర్నూల్ సెక్షన్.. రూ.1,300 కోట్లతో మహబూబ్‌నగర్-చించోలి సెక్షన్, రూ.900 కోట్లతో కల్వకుర్తి-కొల్లాపూర్ సెక్షన్, రూ.2,700 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి సెక్షన్ చేపడుతున్నాం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు జాతీయ రహదారులు 2,500 కిలోమీటర్లలోపే ఉంటే.. ఇప్పుడు 5వేల కిలోమీటర్లకు పెరిగింది. ఇందుకోసం కేంద్రం రూ.35వేల కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో రీజనల్ రింగ్ రోడ్డు సహా రూ.60 వేల కోట్ల విలువైన హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి.

మా అభివృద్ధిని చూసి ఆందోళన

2014లో కేంద్ర ప్రభుత్వం వారసత్వ రాజకీయ సంకెళ్ల నుంచి విముక్తి పొందిన ఫలితాన్ని దేశం కళ్లెదుట కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సాధిస్తున్న పురోగతిని చూసి కొంత మంది చాలా ఆందోళన చెందుతున్నారు. బంధుప్రీతి, అవినీతిని పెంచిపోషిస్తున్న వారికి ప్రతి ప్రాజెక్టులోనూ తమ కుటుంబ ప్రయోజనాలే ప్రధానమన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలి.



భాగ్యలక్ష్మి ఆలయ నగరం నుంచి తిరుపతి వెంకన్నకు..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని పెంచే అవకాశం నాకు వచ్చినందుకు ప్రజలకు కతజ్ఞతలు చెప్తున్నాను. రైల్వేలు, రోడ్డు కనెక్టివిటీ, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి రూ.11,300 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను చేపట్టాం. భక్తి, విశ్వాసం, ఆధునికత, టెక్నాలజీ, పర్యాటకాన్ని అనుసంధానిస్తూ భాగ్యలక్ష్మి దేవాలయ నగరం (హైదరాబాద్)ను వెంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతితో కలిపే వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించాం.

రాష్ట్రంలో ఈ మూడింటికీ తోడ్పాటు

తెలంగాణలో పరిశ్రమలు, వ్యవసాయం రెండింటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. నేడు శంకుస్థాపన చేసిన/ప్రారంభించిన ప్రాజెక్టులు సులభ ప్రయాణం (ఈజ్ ఆఫ్ ట్రావెల్), సులభ జీవనం (ఈజ్ ఆఫ్ లివింగ్), సులభ వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను పెంచుతాయి. ఇప్పటికే రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం. 11 లక్షలకుపైగా పేద కుటుంబాలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. తెలంగాణలో తొలిసారి కోటి కుటుంబాలకు జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు తెరిచాం. రెండున్నర లక్షల మంది చిరు వ్యాపారులకు గ్యారెంటీ లేకుండా ముద్ర రుణాలు అందాయి. 40 లక్షల మందికిపైగా చిన్న రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు రూ.9 వేల కోట్లు అందాయి..'' అని మోదీ పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్‌లో 18 నిమిషాలు.. విద్యార్థులతో ముచ్చట్లు

- సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చిన తొలి ప్రధాని మోదీనే
- సికింద్రాబాద్–తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం
- రైలు బోగీలో విద్యార్థులతో, లోకో పైలట్‌తో సంభాషణలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. శనివారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. నేరుగా పదో నంబర్ ప్లాట్‌ఫాంపై నిలిపి ఉంచిన సికింద్రాబాద్–తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులోని సీ1 బోగీలోకి వెళ్లారు. సికింద్రాబాద్ నుంచి నల్లగొండ వరకు వెళ్లేందుకు రైలెక్కిన వివిధ పాఠశాలల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అక్కడి నుంచి ఆ రైలును నడిపే లోకో పైలెట్ల వద్దకు వెళ్లి మాట్లాడారు. తర్వాత ప్లాట్‌ఫాంపైకి వచ్చి.. మధ్యాహ్నం 12.02 గంటల సమయంలో పచ్చజెండా ఊపి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలంగాణ సంస్కృతిని సమున్నతంగా ఆవిష్కరించేలా రూపొందించిన చేర్యాల పెయింటింగ్‌ను ప్రధానికి బహూకరించారు. మొత్తంగా సుమారు 18 నిమిషాలపాటు రైల్వేస్టేషన్‌లో ఉన్న మోదీ.. పరేడ్‌గ్రౌండ్స్‌కు బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు ఒక ప్రధాని రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ప్రధాని రాక సందర్భంగా స్టేషన్‌ను అందంగా అలంకరించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, దక్షిణమధ్య రైల్వే అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యోగాకు దగ్గరగా.. ఒత్తిడికి దూరంగా..

చదువులో చురుగ్గా ఉండాలంటే ఒత్తిడిని దూరం చేసుకోవాలని.. సరైన ప్రణాళికతో చదువుతూండటమే దీనికి మార్గమని విద్యార్థులకు ప్రధాని సూచించారు. ఒత్తిడిని నియంత్రించే శక్తి యోగాకు ఉందని, దానికి దగ్గరకావాలని చెప్పారు. వందే భారత్ రైలు మన సాంకేతిక పరిజ్ఞానంలో ఓ గొప్ప విజయమని, భవిష్యత్తులో మీరు ఇలాంటి మరిన్ని విజయాలను భారత్‌కు అందించాలని విద్యార్థులకు సూచించారు. ''ప్రధాన మంత్రి మోదీని దగ్గరి నుంచి చూడటం, ఆయనతో మాట్లాడే అవకాశం రావడం మర్చిపోలేని అనుభూతి. ఇది అద్భుతంగా అనిపించింది. ఆయన పరీక్షలు, మానసిక ఒత్తిడి, యోగా గురించి అడిగారు'' అని కార్యక్రమం అనంతరం విద్యార్థి రామకృష్ణ పేర్కొన్నాడు.



శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని



ప్రధాని మోదీ రాకను నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లో సీపీఐ, సీపీఎం శ్రేణుల నిరసనలు



ప్రధాని ఏం తెచ్చారు?

కూనంనేని సాంబశివరావు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రానికి ఏం తెచ్చారని, వచ్చి ఏం ఇచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిలదీశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం పరిధిలోని విభజన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని, తెలంగాణ రాష్ట్ర వనరులను అదానీకి దోచిపెట్టే ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని మండిపడ్డారు.

ఓసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన బీసీ ప్రధాని మోదీనే: జాజుల శ్రీనివాస్ గౌడ్

సాక్షి, హైదరాబాద్: బీసీ ప్రధాని అని చెప్పుకునే మోదీ బీసీ వర్గాలకు రిజర్వేషన్లు పెంచకుండా, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా, బీసీ జనగణన చేయకుండా నిర్లక్ష్యం చేశారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు మేలు చేయకపోగా ఓసీ రిజర్వేషన్లను తీసుకొచ్చి బీసీలకు అపార నష్టం చేకూర్చారని చెప్పారు. మోదీ తనకు అవసరమైనప్పుడు బీసీ కార్డు వాడుతున్నారన్నారు.

అభివృద్ధి-రాజకీయం.. బ్యాలెన్స్

శనివారం రాష్ట్ర పర్యటనలో ప్రధాని మోదీ అటు అభివృద్ధి నినాదం–ఇటు రాజకీయ విమర్శలను బ్యాలెన్స్ చేశారనే అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. మోదీ 28 నిమిషాల పాటు ప్రసంగించగా.. అందులో దాదాపు 13 నిమిషాల పాటు కేంద్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మిగతా 15 నిమిషాలు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్‌ల పేర్లు ప్రస్తావించకుండా పరోక్షంగా పదునైన విమర్శలు గుప్పించారు. అవినీతి, కుటుంబ పాలన వేర్వేరు కాదని, బంధుప్రీతి అవినీతికి మూలమని కుండబద్దలు కొట్టారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ బహిరంగ వేదికపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

'బండి సంజయ్.. మేరా బేటా..'

ప్రధాని మోదీకి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై, బీజేపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ బండి సంజయ్ భుజంపై చేయివేసి 'బండి సంజయ్.. మేరా బేటా' అంటూ పలకరించారు. సంజయ్ చెయ్యి పట్టుకుని ఎలా ఉన్నావంటూ కుశల ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానికి గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వనీ వైష్ణవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ఈటల, రఘునందన్‌రావు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వాగతం పలికారు. ప్రధాని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాక బండి సంజయ్ విజ్ఞప్తి మేరకు.. బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి నుంచి ఆఫీసులో పనిచేసే స్వీపర్లు, ఆఫీస్ బాయ్స్, డ్రైవర్స్ వరకు సుమారు 40 మందిని కలిశారు. ''ఎన్నేళ్ల నుండి బీజేపీ ఆఫీస్‌లో పనిచేస్తున్నారు? ఎలా ఉన్నారు?' అంటూ మోదీ వారిని పలకరించారు.



వేదికపై సీఎం కేసీఆర్ కోసం ఏర్పాటు చేసిన కుర్చీ

వేదికపై నలుగురే.. మిగతా కుర్చీలు ఖాళీ

పరేడ్‌గ్రౌండ్స్ సభలో వేదికపై ప్రధాని మోదీతోపాటు గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి మాత్రమే కూర్చుకున్నారు. మిగతా కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం.. ఈ సభలో సీఎం కేసీఆర్ ఉపన్యాసం కోసం ఏడు నిమిషాల సమయాన్ని, ఆయన కోసం వేదికపై ఒక కుర్చీని కేటాయించారు. ఇక రోడ్లు, వైద్యశాఖల కార్యక్రమాలు ఉన్న కారణంగా మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, హరీశ్‌రావు, మహమూద్ అలీ, స్థానిక మంత్రి తలసాని, స్థానిక ఎంపీ, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిల కోసం కలిపి మరో ఐదు కుర్చీలను ఏర్పాటు చేశారు. వీరెవరూ రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా ఉండిపోయాయి. ఇక బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్, ఎంపీలు కె.లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్‌తోపాటు ఇతర నేతలంతా వేదిక దిగువన కూర్చున్నారు.



శనివారం బేగంపేట ఎయిర్‌పోర్టులో ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రైల్వేబడ్జెట్‌లో తెలంగాణకు రూ.4,400 కోట్లు

- రెండు వందే భారత్ రైళ్లు ఇచ్చాం: రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్
- ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్‌గా సికింద్రాబాద్ అభివృద్ధి
- రాష్ట్ర ప్రభుత్వం రైల్వేల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి
- తెలంగాణ సమగ్ర అభివృద్ధే మోదీ లక్ష్యం: కిషన్‌రెడ్డి
- ప్రధానిని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఈసారి రైల్వేబడ్జెట్‌లో రూ.4,400 కోట్లు కేటాయించామని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ప్రపంచ స్థాయి స్టేషన్‌గా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ, ఏపీలకు రెండు వందే భారత్ రైళ్లను అందించామని చెప్పారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో అశ్వనీ వైష్ణవ్ మాట్లాడారు. 'సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్'పేరుతో ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైల్వేల అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. శ్రీవెంకటేశ్వర స్వామి సులభతర దర్శనం కోసమే వందేభారత్ రైలును ప్రారంభించినట్లు చెప్పారు.

తెలంగాణను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారు: కిషన్‌రెడ్డి

తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ప్రధాని మోదీ ఆలోచన అని.. మంచి మౌలిక వసతులు కల్పించేందుకే మోదీ హైదరాబాద్‌కు వచ్చారని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా భారీ ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని చెప్పారు. తెలంగాణలోని 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేశామన్నారు. ఇప్పటివరకు దేశంలో 14 వందే భారత్ రైళ్లను ప్రారంభించామని, అందులో రెండింటిని తెలంగాణకు ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారని పేర్కొన్నారు. రూ.714 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తుండటం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొంతకాలం ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ ఆగిపోయిందని.. బీజేపీ ఎంపీలు వెళ్లి ప్రధానికి విజ్ఞప్తి చేయగా.. కేంద్రం చొరవ తీసుకుని మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్‌ను, 13 కొత్త ఎంఎంటీఎస్ రైళ్లను ప్రారంభిస్తోందని చెప్పారు. తెలంగాణను అన్నిరకాలుగా ఆదుకుంటున్న ప్రధాని మోదీని రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.



బీబీనగర్ ఎయిమ్స్ భవన సముదాయ నమూనాను పరిశీలిస్తున్న మోదీ, తమిళిసై, కిషన్‌రెడ్డి

ప్రధాని విమర్శలు విడ్డూరం: వినోద్ కుమార్



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుతో సహా రాష్ట్రంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం అందజేసిన వినతులను పక్కన పెట్టిన ప్రధాని మోదీ కేంద్రానికి తెలంగాణ సహకరించడం లేదని చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను వినోద్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత నాయకులుగా ఎదిగారని, కుటుంబపాలన అని విమర్శలు చేస్తున్న మోదీ ముందుగా బీజేపీలోని రాజకీయ వారసుల గురించి మాట్లాడాలన్నారు. తెలంగాణలో జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల గురించి ప్రధాని నుంచి ఒక్క ప్రకటన కూడా వెలువడలేదన్నారు. కరోనా సమయంలో భారత్ బయోటెక్‌ను ప్రధాని మోదీ సందర్శించినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రికి కనీసం ఆహ్వానం అందని విషయాన్ని గుర్తు చేశారు.

'మోదీకి అన్ని చోట్లా నిందితుల స్వాగతం'



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీకి వెళ్లిన ప్రతీ చోటా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారే స్వాగతం పలుకుతున్నారని పీయూసీ చైర్మన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ పర్యటనలోనూ స్వాగతం పలికిన పేపర్ లీకేజీ కేసు నిందితుడు బండి సంజయ్‌ను ప్రధాని మోదీ పొగిడినట్లుగా ఉందన్నారు. శనివారం ఆయన బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, అవినీతిలో అగ్రస్థానంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కుటుంబ పాలన అంటూ కేసీఆర్‌ను విమర్శించిన మోదీ, బీజేపీలో ఎంతమంది నేతల వారసులు ఉన్నారో తెలుసుకోవాలన్నారు. ప్రధాని మోదీ సహా బీజేపీలో చాలా మంది నేతలకు నకిలీ సర్టిఫికెట్లు ఉన్నాయన్నారు. అవినీతి కుంభకోణాల్లో మునిగిన నేతలు బీజేపీలో చేరగానే కేసులు మాఫీ అవుతున్నాయని, బీజేపీ 'భ్రష్టాచార్ జనతా పార్టీ'గా మారిందని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్‌ది స్కీమ్‌ల ప్రభుత్వమైతే బీజేపీది స్కామ్‌ల ప్రభుత్వం అని జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

చేసిందేమీ లేదు కాబట్టే చెప్పలేకపోయారు: పల్లా



సాక్షి, హైదరాబాద్: తొమ్మిదేళ్లలో తెలంగాణకు చేసిందేమీ లేనందునే ప్రధాని మోదీ పరేడ్ మైదానం సభలో ఏమీ చెప్పలేకపోయారని, అధికారిక సభను మోదీ రాజకీయసభగా మార్చారని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలసి శనివారం బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీబీ నగర్ ఎయిమ్స్‌కు భూ కేటాయింపు విషయంలో ప్రధాని అసత్యాలు చెప్పారని, హైదరాబాద్ మెట్రో రైలు, ఔటర్ రింగు రోడ్డు ప్రాజెక్టుల్లో కేంద్రం ప్రమేయం లేకున్నా గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. జాతీయ రహదారుల కోసం కేంద్రం రూ.20 వేల కోట్లు ఇస్తే, తెలంగాణ ప్రజలు రూ.9వేల కోట్లు టోల్ రుసుము రూపంలో తిరిగి చెల్లించారని చెప్పారు. ప్రధాని మోదీ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను కూడా అదానీకి కట్టబెడతారేమోనని అనుమానాలు వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వమే అగ్రస్థానంలో ఉందన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని జోస్యం చెప్పారు.

చేసేది కొంతే... ప్రచారం కొండంత

ప్రధాని మోదీపై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శలు



సాక్షి, హైదరాబాద్: గంటలు ఊపుడు, చప్పట్లు కొట్టుడు, దీపాలు పెట్టుడు తప్ప ప్రధాని మోదీ దేశానికి చేసేదేమీ లేదని పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఎద్దేవా చేశారు. మోదీ పనిచేసేది కొంచెమే అయితే ప్రచారం మాత్రం కొండంత చేసుకుంటారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్లో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వందేభారత్ రైలు ప్రారంభానికి వచ్చిన మోదీ అధికారిక కార్యక్రమంలో తెలంగాణకు ఏం చేశారో, రాష్ట్ర విభజన హామీలను ఏం చేశారో చెప్పకుండా పిట్టల దొరలా రాజకీయాలు మాట్లాడి వెళ్లిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి జరుగుతుందని మోదీ చెబుతున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోరని, ఢిల్లీ మద్యం కుంభకోణంపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహకారం గురించి ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండటమేంటని నిలదీశారు. చెప్పిన పనులు చేయకపోవడంలో పీఎం మోదీ, సీఎం కేసీఆర్ ఒకటేనని, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రెండూ మోసపూరిత పార్టీలేనని పేర్కొన్నారు.

ప్రజలు కేసీఆర్‌ను బహిష్కరిస్తారు: లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ బహిష్కరిస్తున్నట్టుగానే, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు కూడా ఆయనను తెలంగాణ నుంచి బహిష్కరిస్తారని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. కేంద్రం నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్షపార్టీల సీఎంలు రాజకీయాలకు అతీతంగా హాజరవుతుంటే.. కేసీఆర్ మాత్రం పాల్గొనడం లేదని ఓ ప్రకటనలో విమర్శించారు. ఏడాది కాలంలో ప్రధాని ఐదు పర్యాయాలు రాష్ట్ర పర్యటనకు వస్తే, ప్రతిసారి కేసీఆర్ ముఖం చాటేశారన్నారు. రాజకీయాల్లో ఒకరిని ఒకరు విమర్శించుకోడం సహజమని, అభివృద్ధి విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి నాయకులు ఒకేవేదికపై వచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. కేంద్రం రూపాయి ఇవ్వకుండానే తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అన్ని విషయాలను వారు జాగ్రత్తగా గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఆకాంక్షలు, అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రధాని మోదీ నిరంతరం నిధులు విడుదల చేశారని, తాజాగా రూ.11,300 కోట్ల పైచిలుకు విలువైన ప్రాజెక్టులతో తెలంగాణలో ఒక కొత్త అభివృద్ధి శకం మొదలుపెట్టారని డా.కె.లక్ష్మణ్ ప్రశంసించారు.

'సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేసీఆర్'



సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రధాని మోదీని అవమానిస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. ఇలాంటి స్థితి ఏ రాష్ట్రంలోనూ లేదని, తెలంగాణ ప్రజలంతా దీనిపై ఆలోచించాలని కోరారు. తెలంగాణ కోసం వేల కోట్లు కేటాయించి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని వస్తే కేసీఆర్ పాల్గొనకపోగా బీఆర్‌ఎస్ నేతలతో నిరసనలు చేయించి, కేంద్రానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు కట్టించడం దుర్మార్గమని మండిపడ్డారు. తెలంగాణ గడ్డపై ప్రధాని మోదీ అడుగుపెట్టిన ఐదు సార్లూ అవమానించేలా వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ కార్యక్రమాలు వేరు.. రాజకీయాలు వేరు అనే కనీస ఆలోచన లేకుండా వ్యవహరించడం సిగ్గుచేటని కుమార్ శనివారం మీడియాతో అన్నారు. ప్రధాని సభను అడ్డుకోవడానికి సీఎం చేసిన కుట్రలను తిప్పికొట్టిన వాళ్లందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అధికార దురహంకారంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రధాని పర్యటనను అడ్డుకోవాలని, బహిరంగ సభను ఫెయిల్ చేయాలని కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. మోదీ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

మోదీని కేసీఆర్ అవమానిస్తున్నారు: పొంగులేటి



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి ఎప్పుడు వచ్చినా ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా సీఎం కేసీఆర్ అవమానిస్తున్నారని బీజేపీనేత, తమిళనాడు కో–ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానిపై కేసీఆర్ అగౌరవం ప్రదర్శించడం వరుసగా ఐదోసారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతులపై గౌరవం కోల్పోయిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకే అవమానకరంగా మారారని విమర్శించారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం మోదీ రాష్ట్రానికి వస్తున్నా.. కేసీఆర్ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. రూ.11,300 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని ప్రారంభించారని, ఇది కేసీఆర్‌తో పాటు తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఘట్టమని పేర్కొన్నారు. ఈ తీరును గమనిస్తున్న తెలంగాణ ప్రజలు ఆయనకు కర్రు కాల్చి వాతపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని పొంగులేటి హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో 'పని విభజన'

▶ మొదటి పేజీ తరువాయి

ఎం.ఎ.ఫయీమ్, గౌరీశంకర్, వినోద్‌కుమార్ తదితర నేతలు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు బాధ్యతల అప్పగింతపై చర్చించారు. పనిచేయలేని నేతలు స్వచ్ఛందంగా తప్పుకోవాలని, ఆ స్థానంలో ఇతరులకు బాధ్యతలివ్వాలని సమావేశంలో తీర్మానించారు. గత సమావేశాలకు రాని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు షోకాజ్‌నోటీసులివ్వాలని నిర్ణయించారు.

కాంగ్రెస్ వాదన బలంగా వినిపించాలి

రాష్ట్రంలోని బీఆర్‌ఎస్, బీజేపీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వాదనను అటు ప్రసార మాధ్యమాల్లోనూ, ఇటు సోషల్‌మీడియాలోనూ బలంగా వినిపించాలని ఠాక్రే, రేవంత్‌రెడ్డిలు సూచించారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్ర సోషల్‌మీడియా సమావేశంలో దిశానిర్దేశం చేశారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లే అంశంపై ఫోకస్ పెట్టాలని కోరారు. అనంతరం రిజర్వుడు నియోజకవర్గాల్లో లీడర్‌షిప్ మేనేజ్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన ఎల్‌డీఎంఆర్‌సీ సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశంలో రిజర్వుడు నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే ప్రణాళికపై కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించారు.

అమ్మ కాని 'అమ్మ'



పసిబిడ్డకు తల్లిపాలే అమృతం. కానీ అమ్మతనం అందివచ్చినా పిల్లలకు పాలు ఇవ్వలేని స్థితి కొందరు తల్లులది. ఆ తల్లుల పాలిట ఆపద్బాంధవిలా, శిశువులకు తల్లిలా నిలుస్తోంది ఖమ్మం జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని సమగ్ర తల్లిపాల సేకరణ కేంద్రం. ఏడాదిలో 599 మంది తల్లుల నుంచి సేకరించిన పాలను 626 మంది శిశువులకు అందజేసి ఆకలి తీర్చింది. శిశు మరణాలు తగ్గించడం, వారిని ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా దేశంలోని బెంగళూరు, కేరళ, ఢిల్లీ, చెన్నై తర్వాత ఐదో పెద్ద కేంద్రాన్ని ఖమ్మం ఆస్పత్రిలో గత ఏడాది ఏప్రిల్ 30న ఏర్పాటుచేశారు. హైదరాబాద్‌లోని నిలోఫర్, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రుల్లో మినీ మిల్క్ బ్యాంకులు ఉండగా ఖమ్మంలో మాత్రం 'అమృతం' పేరిట మెగా మదర్ మిల్క్ బ్యాంక్ అందుబాటులోకి వచ్చింది.
– సాక్షిప్రతినిధి, ఖమ్మం

ఖమ్మంలో అన్ని హంగులతో మెగా మదర్ మిల్క్ బ్యాంక్

- రాష్ట్రంలో మొదటిది.. దేశంలో ఐదవది
- ఇప్పటికి 626 మంది శిశువులకు పాలు అందజేత
- 599 మంది తల్లుల నుంచి పాలు సేకరించి నిల్వ
- నిలోఫర్, వరంగల్‌ల్లో మినీమిల్క్ బ్యాంక్‌లు

ప్రసవాలే ప్రాధాన్యతగా..

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోజుకు సగటున 30 నుంచి 40 వరకు ప్రసవాలు జరుగుతుంటాయి. ఇక్కడ కంగారూ మదర్ కేర్ సెంటర్ ఉండటంతో బరువు తక్కువగా పుట్టిన శిశువులను తీసుకొస్తారు. వీరిలో తల్లి పాలు అందని పిల్లలు ఎక్కువగా ఉంటుండడంతో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో సమగ్ర చనుబాల నిర్వహణ కేంద్రం(ఎస్ఎల్ఎంసీ) ఇక్కడ ఏర్పాటు చేశారు. రూ.42 లక్షల వ్యయంతో కేంద్రం.. భవన నిర్మాణానికి మరో రూ.73.39 లక్షలు వెచ్చించారు. ఇక్కడ తల్లుల నుంచి సేకరించిన చనుబాల బాటిళ్లను 400 నుంచి 600 వరకు నిల్వ సామర్థ్యం కలిగిన యంత్రాలున్నాయి. తల్లుల నుంచి సేకరించిన పాలను మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతలో భద్రపరుస్తుండడంతో ఆరునెలల పాటు వినియోగించే అవకాశం ఉంటుంది. కేజీన్నర లోపు బరువుతో పుట్టిన పిల్లలకే కాక, తల్లికి సరిపడా పాలు రాని సందర్భాల్లో పిల్లలకు ఈ పాలు పట్టిస్తారు. ఫలితంగా తల్లిపాలు అందక జరిగే శిశు మరణాలను అరికట్టడం సాధ్యమవుతోంది. ఆస్పత్రికి ప్రసవాల కోసం వచ్చే వారికి ఈ విషయమై అవగాహన కల్పించడంతో ఇప్పటివరకు 599 మంది తల్లుల నుంచి 2,14,100 మి.లీ. పాలను సేకరించి 626 మంది శిశువులకు అందజేశారు. ఇక్కడ తల్లిపాలు సేకరించేందుకు ఆరు బ్రెస్ట్ పంప్స్ ఏర్పాటు చేశారు.

నిల్వ చేసుకునేందుకు వీలుగా..

ఆస్పత్రిలో డెలివరీ అయిన శిశువులు అనారోగ్యం పాలైతే ఇంక్యుబేటర్‌లో మూడు, నాలుగు రోజులు ఉంచాల్సి ఉంటుంది. దీంతో వారి తల్లులు తమ పాలను నిల్వ చేసుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నారు. బ్రెస్ట్ పంప్స్ ద్వారా పాలు సేకరించి నిల్వ చేశాక, మళ్లీ శిశువులకు అవసరమైనప్పుడు అవే పాలు పడుతున్నారు. ఇలా 1,274 మంది తల్లులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. అంతేకాకుండా శిశుగృహాలు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవం జరిగి పాలు లేని శిశువులకు కూడా ఈ కేంద్రం ద్వారా పాలు అందజేస్తున్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రితోపాటు ఏరియా ఆస్పత్రులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవసరమైన శిశువులకు పాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేస్తోంది.



తల్లి నుంచి పాలు సేకరించే విధానం..

శిశువులకు వరం



ఆస్పత్రిలోని ఎస్ఎల్ఎంసీ పాలు అందని శిశువులకు ఇది వరం లాంటిది. పాలు ఎక్కువగా ఉన్న తల్లులు ఈ బ్యాంకుకు అందజేసేలా అవగాహన కల్పిస్తున్నాం. శిక్షణ తీసుకున్న స్టాఫ్ నర్సుల పర్యవేక్షణలో పాల సేకరణ, నిల్వ, పంపిణీ కొనసాగుతోంది.
– డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి

తల్లులు ముందుకొస్తున్నారు



ఈ అంశాలపై 14 రోజుల పాటు నీలోఫర్‌లో శిక్షణ పొందాం. ఆస్పత్రిలో ప్రసవించే తల్లులకు పాలు ఎక్కువగా ఉంటే ఈ కేంద్రంలో ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నాం. పాలు ఉండి పిల్లలకు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నవారికి కూడా ఫీడింగ్ విధానం గురించి వివరిస్తున్నాం. చాలా మంది తల్లులు పాలు ఇవ్వడానికి ముందుకొస్తున్నారు.
– కృష్ణవేణి, స్టాఫ్ నర్స్, ఎస్ఎల్ఎంసీ, ఖమ్మం

పిల్లలు ఏడవడం చూడలేక..



జిల్లా ఆస్పత్రిలోనే నాకు డెలివరీ జరిగింది. నేను ఉంటున్న వార్డులో కొందరు తల్లుల వద్ద పాలు సరిపోక పిల్లలు ఏడుస్తుండడం చూశా. అది చూడలేక.. నా దగ్గర మా పాపకు సరిపోను పాల కన్నా ఎక్కువే ఉండటంతో కేంద్రంలో ఇచ్చా. ఆ పిల్లలకు ఈ పాలు ఇస్తుండటం ఆనందాన్ని కలిగించింది.
– గుగులోతు అనిత, పెద్దతండా, ఖమ్మం

'ప్రధాని సభకు ఆహ్వానించలేదు'



అమీర్‌పేట (హైదరాబాద్): ప్రధాని మోదీ సభకు పార్లమెంట్ సభ్యుడినైన తనను ఆహ్వానించకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఎంపీ కె.కేశవరావు చెప్పారు. అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని, రాజకీయాలతో ముడి పెట్టరాదని స్పష్టం చేశారు. ప్రధాని రాకను ఆయన స్వాగతిస్తూనే.. పర్యటనపై రైల్వే జనరల్ మేనేజర్ కూడా తనతో మాట్లాడలేదని కేశవరావు పేర్కొన్నారు.

ప్రధాని మోదీ వచ్చింది విషం కక్కేందుకే..

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శిస్తున్న ప్రధాని మోదీ తెలంగాణకు ఏమిచ్చారో చెబితే బాగుండేది. తన అవినీతి బండారం బయటపడుతుందనే అదానీపై వస్తున్న ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేసేందుకు మోదీ వెనుకాడుతున్నారు. తెలంగాణ అభివృద్ధి సాధించకపోతే కేంద్రం అవార్డులు ఎందుకిస్తోంది. బీజేపీలో కుటుంబ రాజకీయాలు, ఆ పార్టీ సీఎంల అవినీతి గురించి మోదీకి నోరు పెగలడం లేదు. ప్రొటోకాల్ ఉల్లంఘనకు తెరలేపింది మోదీయే'అని తలసాని అన్నారు.

సున్నం వేసి ఇల్లు నాదే అన్నట్లుంది...

'సున్నం వేసి ఇల్లు నాదే అనే రీతిలో ప్రధాని మోదీ వ్యవహారం ఉంద'ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం మినహా మోదీకి ఏదీ చేతకాదని, అదానీ కోసమే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పక్కన పెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. మోదీ రాష్ట్రానికి నిధులు ఇవ్వకున్నా సహిస్తామని, కానీ ప్రభుత్వాన్ని బదనాం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యాసంగి ధాన్యం కొనుగోలు గురించి మోదీ తన ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదని మంత్రి గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము మోదీకి లేదని, రేషన్ బియ్యం, రేషన్ కార్డుల విషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు.

నేడు సీపీఐ, సీపీఎం సంయుక్త సమావేశం

సాక్షి, హైదరాబాద్: సీపీఐ, సీపీఎం పార్టీల సంయుక్త సమావేశం ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగనుంది. ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశంలో ఇరు పార్టీల నేతలు పాల్గొననున్నారు. జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, డి.రాజా, కె.నారాయణ, బీవీ రాఘవులుతోపాటు రాష్ట్ర నాయకులు సయ్యద్ అజీజ్‌పాషా, తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు ప్రసంగించనున్నారు.

పరువునష్టం దావా ఉపసంహరించుకోండి

- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది
- మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కౌంటర్



సాక్షి, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో మంత్రి కేటీఆర్ తనకిచ్చిన లీగల్ నోటీసులకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. ఈ ఉదంతంపై నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించకుండా తనను అడ్డుకోవడంలో భాగంగా రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన లీగల్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ ఇచ్చిన నోటీసులకు తన న్యాయవాది కుమార్ వైభవ్ ద్వారా కేటీఆర్ న్యాయవాది ఇనుగంటి సుధాన్షురావుకు శనివారం సమాధానం పంపారు.

కేటీఆర్‌వి నిరాధార ఆరోపణలు..

'ఏదైనా ప్రజాసంబంధిత అంశంలో ప్రభుత్వ పారదర్శకతను ప్రశ్నించే బాధ్యత ప్రతిపక్ష నాయకుడిపై ఉంటుంది. టీఎస్‌పీఎస్సీ లీకేజీ వ్యవహారంలో నేను చేసింది కూడా అదే. కానీ ప్రతిపక్ష నేతగా ప్రజల వాణిని వినిపించే నా గొంతును నియంత్రించేందుకు కేటీఆర్ నాకు నోటీసులిచ్చారు. దర్యాప్తు సంస్థలనే కాకుండా ప్రజలను కూడా ప్రభావితం చేసేలా మాట్లాడారు. లీకేజీలో ఇద్దరు ఉద్యోగుల తప్పిదమే ఉందంటూ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఇదే విషయాన్ని నేను ప్రజలకు చెబుతూ కేటీఆర్ వైఖరిని ప్రశ్నించాను. మంత్రిగా కేటీఆర్ నాపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి, రాజకీయ దురుద్దేశాలతో కూడినవి. అందువల్ల కేటీఆర్ వెంటనే నోటీసులను ఉపసంహరించుకోవాలి. లేదంటే తదుపరి పర్యవసానాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది'అని రేవంత్ తన సమాధానంలో పేర్కొన్నారు.



> దేవా! ఆకాశము కంటె అత్యున్నతుడవుగా నిన్ను కనుపరచుకొనుము.
> నీ ప్రభావము సర్వభూమి మీద కనబడనిమ్ము.
>
> – క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.తదియ ఉ.9.20 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** విశాఖ ప.1.51 వరకు, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** సా.5.44 నుండి 7.20 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.3.10 నుండి 4.42 వరకు.

సూర్యోదయం : 5.52
సూర్యాస్తమయం : 6.10
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

ఏకే ఆంటోనీ (82), కాంగ్రెస్

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఏప్రిల్ 6 అజిత్ బర్త్ డే. ఈసారి అజిత్ బర్త్ డేని ఈశ్వర విలాసం వీధిలో ఇంటికి దగ్గరగా ఉన్న ఒక ఓల్డేజ్ హోమ్‌లో జరుపుకోవాలని అనుకున్నాం. భోజనాలకు ఆర్డర్ ఇచ్చాం. ఎలిజబెత్ ఆ ముందు రోజే తెప్పించి ఉంచిన పండ్లు, స్వీట్లు, ఒక పెద్ద కేకు, ఆ కేకుతో పాటు వచ్చిన కొన్ని అందమైన కొవ్వొత్తులు అన్నీ బర్త్‌డే సెలబ్రేషన్ కోసం సిద్ధంగా ఉన్నాయి.

ఏప్రిల్ 6 వచ్చింది. ఆర్డర్ ఇచ్చిన భోజనాలు తయారై వచ్చాయి. ఇంట్లో అందరం హోమ్‌కి వెళ్లేందుకు రెడీ అయ్యాం. ఆఖరి నిమిషంలో అనిల్ కనిపించలేదు!

"అన్నయ్యేడి అజిత్?" అన్నాను.

"అవును, అనిల్ ఎక్కడ?" అని ఎలిజబెత్.

వెంటనే అనిల్‌కి ఫోన్ చేసి, "నాట్ ఆన్సరింగ్ నాన్నా.." అన్నాడు అజిత్.

అనిల్ గానీ, అజిత్ గానీ ఇంట్లో చెప్ప కుండా ఎక్కడికీ వెళ్లరు. మరి అనిల్ ఎక్కడికి వెళ్లినట్లు! నా ఫోన్‌లోంచి అనిల్‌కి కాల్ చేయబోయాను.

"నాన్నా! అడుగో అన్నయ్య.." అని పెద్దగా అరిచాడు అజిత్.. టీవీ వైపు చూస్తూ!



టీవీలో బ్రేకింగ్ న్యూస్! అనిల్ ఆంటోనీ బీజేపీలో చేరాడని!!

కుప్పకూలిపోయాన్నేను. వాడు పార్టీని వదలి వెళ్లినట్లు లేదు. తండ్రి మీద కోపంతో ఇల్లొదిలి వెళ్లినట్లుగా ఉంది.

"బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో అనిల్ ఆంటోనీ బీజేపీలో చేరడం శుభసూచకం.." అంటూ పీయూష్ గోయెల్, మురళీధరన్! వారి పక్కనే.. చిరునవ్వులు చిందిస్తూ.. అనిల్!

ఏప్రిల్ 6 అంటే ఇప్పటివరకు నాకు నా చిన్నకొడుకు అజిత్ పుట్టినరోజు మాత్రమే. ఇకనుంచీ ఎవరిదో ఒక పార్టీ ఆవిర్భవించిన రోజు అని కూడా జ్ఞప్తికి వస్తుందేమో!

ఆవేదనగా ఎలిజబెత్ వైపు చూశాను. "అనిల్ ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడు ఎలీజా..?" అన్నాను. ఆ ప్రశ్నకు సమాధానం నాకు టీవీలోంచి వినిపిస్తోంది.

"అంతా కలిసి ఒక కుటుంబం కోసం పని చేసే పార్టీలో ఉండటం కంటే, ఒక దేశం కోసం అంతా ఒక కుటుంబంలా పనిచేసే పార్టీలో చేరడం గౌరవం అనిపించింది. అందుకే బీజేపీలో చేరాను.." అంటున్నాడు అనిల్!!

ఆ రాత్రి నేను భోజనం చేయలేదు. అజిత్, ఎలిజబెత్‌లను కూడా 'భోజనం చేశారా?' అని అడగలేదు. హోమ్‌లోని వాళ్లకు భోజనం అందిందని తెలుసుకున్నాక, నేరుగా హాల్లోకి వెళ్లి.. ఒక్కడినే చీకట్లో కూర్చున్నాను.

'నీ కొడుకు అన్నమాటలు విన్నావా ఆంటోనీ? మీరంతా దేశం కోసం కాకుండా, మా కుటుంబం కోసం పని చేస్తున్నారట!'.. అంటూ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ వచ్చి నా చుట్టూ వలయంలా తిరుగుతూ నన్ను ప్రశ్నిస్తున్నట్లుగా ఉంది.

చప్పున లేచి గదిలో లైట్ వేయబోయి, సాధ్యం కాక ఆగిపోయాను.

ఎవరో వచ్చిన అలికిడైంది. అనిల్! ఢిల్లీ నుంచి వచ్చినట్లున్నాడు. వచ్చి, నా ముందర మోకాళ్లపై కూర్చున్నాడు. వాడి తల నిమిరాను.

"కుటుంబం అంటే నువ్వు, నేను, మమ్మీ, అజిత్ మాత్రమే కాదు అనిల్! నెహ్రూ, రాహుల్ కూడా! ఇన్ని తరాల కుటుంబాన్ని కాదనుకుని నువ్వు వెళ్లిపోయావ్!" అన్నాను.

"కానీ నాన్నా.. మిమ్మల్ని ఒక మాట అడిగేదా?" అన్నాడు. "ఊ.." అన్నాను.

"కుటుంబం అంటే అందరి పేర్లూ అందరికీ తెలిసుండాలి కదా నాన్నా? నెహ్రూ నుంచి రాహుల్ వరకు అందరి పేర్లూ మాకు తెలుసు. మరి మా పేర్లేమిటో రాహుల్‌కి తెలుసా? అనిల్, అజిత్ ఏకే ఆంటోనీ కొడుకులని తెలుసా? అనిల్ పెద్దవాడని, అజిత్ చిన్నవాడనీ తెలుసా?" అని అడిగాడు!

"ఒక ఫ్యామిలీలో ఉన్నప్పుడు తెలియ కుండా ఎలా ఉంటుంది అనిల్?!" అన్నాను.

"ఫ్యామిలీలోంచి వెళ్లిపోయినప్పుడు తెలియడం కాదు నాన్నా.. ఫ్యామిలీలో ఉన్నప్పుడే తెలిసి ఉండాలి కదా.." అన్నాడు అనిల్!!

నేరమా? దుష్ప్రవర్తనా?

వివాహేతర సంబంధాన్ని దాచివుంచడానికి అమెరికా అధ్యక్ష పదవి అభ్యర్థిగా 2016లో డోనాల్డ్ ట్రంప్ ఒక మహిళకు డబ్బు ఇచ్చారనే విషయంలో పెద్ద సందేహాలేమీ లేవు. కానీ ఆ ప్రయత్నాలు ప్రత్యేకించి శిక్షాస్మృతిని కూడా ఉల్లంఘించాయా అన్నది కఠిన ప్రశ్న. న్యూయార్క్ రాష్ట్ర చట్టాలను కూడా అవి ఉల్లంఘించాయనే ఆరోపణల ప్రాతిపదికన న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ట్రంప్‌పై 34 నేరాలతో కూడిన అభియోగ పత్రం మోపింది. ఈ సంఖ్య కేసు బలం గురించి పేర్కొనలేదు. ప్రాసిక్యూటర్ల వాదన బలమైనదా, కాదా అనే దానిపై ఆధారపడి ఇవి పెరుగుతాయి లేదా తగ్గిపోతాయి.

అభిప్రాయం



రూత్ మార్కస్

2016లో అమెరికా అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నిలబడిన డోనాల్డ్ ట్రంప్, తన వివాహేతర సంబంధాలకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టకుండా రహస్యంగా ఉంచడానికి, ఆ వ్యవహారంలో పాల్గొన్న మహిళకు డబ్బు చెల్లించి ఆమె నోరు మూయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. దీనిపై పెద్దగా సందేహించాల్సిందేమీ లేదు. అయితే ట్రంప్ గురించిన నిజాన్ని ఓటర్లు తెలుసుకోకుండా ఉంచడానికి అధ్యక్ష అభ్యర్థి, ఆయన మిత్రులు వ్యవహరించిన తీరు ఒక అవినీతి ప్రయత్నంగా నిలిచింది.

కొత్త సాక్ష్యాలు లేవు

నిజానికి, ఆ ప్రయత్నాలు ప్రత్యేకించి శిక్షాస్మృతిని కూడా ఉల్లంఘించాయా అన్నది కఠిన ప్రశ్న. న్యూయార్క్ రాష్ట్ర చట్టాలను అవి ఉల్లంఘించాయనే ఆరోపణల ప్రాతిపదికన న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ట్రంప్‌పై 34 నేరాలతో కూడిన అభియోగ పత్రం మోపింది. ఈ నేరాభియోగం కలవరం కలిగించింది.

అలాగని ఈ కేసు ప్రాసిక్యూటర్లు ఓడిపోతారని నేను చెప్పడం లేదు. దీంట్లో వారు గెలవొచ్చు, గెలవాలనే భావిస్తున్నాను. ఎందుకంటే, నేరారోపణను నిర్ధారించడంలో వైఫల్యం ట్రంప్‌ను, ఆయన మద్దతుదారులను మరింత రెచ్చగొడుతుంది. తమకు వ్యతిరేకంగా శిక్షాస్మృతి కోరలు పెంచుతున్నారని ట్రంప్ మద్దతుదారులు ఇప్పటికే ప్రకటిస్తున్నారు కూడా!

అయితే అభియోగపత్రంలో దాగిన వాస్తవాలకు సంబంధించి పదే పదే చెబుతున్న విషయాలు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఎలాంటి కొత్త సాక్ష్యాలనూ చూపించడం లేదు. 'పోర్న్ స్టార్' స్టార్మీ డేనియల్స్, 'ప్లేబాయ్' మాజీ మోడల్ కరెన్ మెక్‌డొగల్‌లతో తనకు ఉన్న సంబంధాల గురించిన సమాచారాన్ని కప్పిపుచ్చడానికి ట్రంప్ ఎన్నుకున్న 'క్యాచ్ అండ్ కిల్' పథకాలకు సంబంధించిన పసలేని వివరాలు ఇప్పటికే విస్తృతంగా మీడియాలో ప్రసారమయ్యాయి.

34 అనేది సంఖ్య మాత్రమే!

ట్రంప్ తరఫున డేనియల్స్‌కు నగదు చెల్లించినట్లు ట్రంప్ మధ్యవర్తి మైఖేల్ కొహెన్ అంగీకరించి న్యాయస్థానంలో క్షమాభిక్షను కోరారు. ఆ చెల్లింపులు చట్టబద్ధమైనవే అని తప్పుగా వర్ణించి, 1,30,000 డాలర్ల భారీ డబ్బును ఆమెకు చెల్లించినట్లు కొహెన్ ఒప్పుకొన్నారు. ఇతర ఆరోపణలతోపాటు... అమెరికా ఫెడరల్ ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించాననీ, ప్రత్యేకించి చట్ట విరుద్ధంగా కార్పొరేట్ సహకారాన్ని అందించాననీ అంగీకరించారు. సహకారం విషయంలో ఉన్న పరిమితులను దాటి నగదు రూపంలో వారికి చెల్లించినట్లు కూడా అంగీకరించారు. అయితే ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆనాడు ట్రంప్‌పై ఎలాంటి ఆరోపణలూ చేయలేదు. కొహెన్‌ను ప్రాసిక్యూట్ చేసినప్పుడు ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉండేవారు. కాబట్టి న్యాయవిభాగం ట్రంప్‌ను విచారించలేదు. ట్రంప్ గద్దె దిగిన తర్వాత కూడా ఆ విచారణను చేపట్టలేదు.

న్యూయార్క్ ప్రభుత్వ ప్రాసిక్యూటర్లు ఇలాంటి ప్రవర్తనను నేరచర్యగా మార్చగలరా అనే ప్రశ్నకు ఇది అవకాశమిచ్చింది. 34 నేరాలు అనడం గురించి మీరు దారి తప్పవద్దు. ఈ సంఖ్య కేసు బలం గురించి పేర్కొనలేదు. ప్రాసిక్యూటర్ల కేసు థియరీ బలమైనదా కాదా అనే దానిపై ఆధారపడి ఇవి పెరుగుతాయి లేదా తగ్గిపోతాయి.

విచిత్రమైన స్థితి

ఈ కేసుల థియరీ: బిజినెస్ రికార్డులను తప్పుగా మార్చడాన్ని న్యూయార్క్ చట్టం నేరంగా పేర్కొంటోంది. సాధారణంగా ఇది కేవలం దుష్ప్రవర్తన మాత్రమే. అయితే మోసగించే ఉద్దేశ్యంతో, మరొక నేరాన్ని దాచి ఉంచే ఉద్దేశ్యంతో ఇలా ఉన్న పరిస్థితిని మార్చి చెప్పినట్లయితే, అలాంటి చర్య తప్పకుండా నేరంగా మారుతుంది. ఈ కేసులో వాస్తవంగా జరిగింది ఇదేనని మన్‌హటన్ జిల్లా అటార్నీ అల్విన్ బ్రాగ్ చెబుతున్నారు.

సరే. ట్రంప్ దాచి ఉంచారని చెబుతున్న ఇతర నేరాలు ఏమిటి? నేరాభియోగ పత్రం దీనిపై ఏమీ చెప్పలేదు. కానీ బ్రాగ్ కొన్ని అంశాలను ప్రతిపాదించారు. మార్చిన రికార్డులు న్యూయార్క్ ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయనీ, తప్పుడు ప్రకటనలు చేయడంతో సహా, ఇది చట్టవిరుద్ధ మార్గాల్లో ఒక అభ్యర్థిత్వాన్ని ప్రోత్సహించడానికి చేసిన కుట్రపూరిత నేరమేననీ చెప్పారు. కార్పొరేట్ సహకార పరిమితులపై ఫెడరల్ ఎన్నికల చట్టం పరిమితి విధించిందని కూడా ఆయన గుర్తు చేశారు.

నేను బ్రాగ్ వాదనను సరిగా అర్థం చేసుకుని ఉన్నట్లయితే–

కార్పొరేట్ పుస్తకాలపై తప్పుడు ప్రకటన చేయడం నేరమే తప్ప అది దుష్ప్రవర్తనగా ఉండబోదన్న విషయంలో ఒక విచిత్రమైన వర్తులం ఉంది. ఎందుకంటే తప్పుడు ప్రకటనలు చేయడం వంటి చట్టవిరుద్ధమైన మార్గాల ద్వారా అభ్యర్థిత్వాన్ని ప్రమోట్ చేయడం దుష్ప్రవర్తన కిందికి వస్తుందని ప్రభుత్వ ఎన్నికల చట్టం నిర్దేశించింది.

అంతకుమించి, ఒక విషయం స్పష్టం కావడం లేదు. ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించినట్లు (ట్రంప్ అలా చేశారని



> బిజినెస్ రికార్డులను తప్పుగా మార్చడాన్ని న్యూయార్క్ చట్టం నేరంగా పేర్కొంటోంది. సాధారణంగా ఇది కేవలం దుష్ప్రవర్తన మాత్రమే. అయితే మోసగించే ఉద్దేశ్యంతో, మరొక నేరాన్ని దాచి ఉంచే ఉద్దేశ్యంతో ఇలా ఉన్న పరిస్థితిని మార్చి చెప్పినట్లయితే, అలాంటి చర్య తప్పకుండా నేరంగా మారుతుంది. ఈ కేసులో వాస్తవంగా జరిగింది ఇదేనని మన్‌హటన్ జిల్లా అటార్నీ అల్విన్ బ్రాగ్ చెబుతున్నారు.

రుజువైనప్పటికీ) ట్రంప్‌పై ఆరోపించిన దుష్ప్రవర్తన... నేరమేనని రుజువు చేయడం సాధ్యమవుతుందా అన్నది! ఎటూ, రాష్ట్ర ప్రభుత్వ చట్టాన్ని ఫెడరల్ ఎన్నికల చట్టం తోసివేస్తుందని ట్రంప్ న్యాయవాదులు వాదిస్తారు.

ఏమైనా ఈ కేసుకు సంబంధించి బ్రాగ్ వాదన దృఢంగా రూపొందవచ్చు. రూపొందకపోవచ్చు కూడా! కానీ అమెరికా చరిత్రలో ఒక మాజీ అధ్యక్షుడిపై మోపిన మొట్టమొదటి నేరాభియోగం ఒక భయానక పరిస్థితిని సృష్టించినట్లు కనిపిస్తోంది.

వ్యాసకర్త అసోసియేట్ ఎడిటర్
('ద వాషింగ్టన్ పోస్ట్' సౌజన్యంతో)

ఇది తెలివైన పనా?

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేరం చేశారని కోర్టు అంగీకరించవచ్చు. ఆయన జైలు ఊచలూ లెక్కపెట్టవచ్చు. 2024 ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి రిపబ్లికన్ల తరఫున మరోసారి పోటీ చేసేందుకు ట్రంప్ సిద్ధమవుతున్న వేళ ఈ కేసు తెరమీదకు రావడం గమనార్హం. ఇంతకంటే ఘోరమైన నేరాలు చేసిన అధ్యక్షుడు నిక్సన్ క్షమాభిక్షతో బయటపడ్డాడు. ఏమైనా ఈ కేసు రాజకీయ కక్ష సాధింపు అన్న ట్రంప్ వాదనతో... ఆయనతో విభేదించేవాళ్లు కూడా అంగీకరించకుండా ఉండటం కష్టం. 'యూగవ్' ప్రకారం రిపబ్లికన్లలో 57 శాతం మంది ట్రంప్ రెండోసారి పోటీ చేయడానికి ఓకే అంటున్నారు.

అభిప్రాయం



సైమన్ జెన్కిన్స్

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నేరారోపణలు ఎన్ని ఉన్నప్పటికీ చాలామంది అమెరికన్ ఓటర్లు ఆయనకు మద్దతుదారులుగా కొనసాగుతున్నారు. ఆయనపై కోర్టు విచారణ చేపట్టడం న్యాయపరంగా బాగానే కనిపిస్తుంది కానీ రాజకీయంగా అంత తెలివైన పనేనా? ఈ విచారణ ఆయనకు మద్దతిచ్చేవారి సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉంది.

గత వారం అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కోర్టు మెట్లు ఎక్కారు. కారణం? ఆయన నేరానికి పాల్పడటమే. ఈ విషయం కోర్టు అంగీకరించవచ్చు... ఫలితంగా ఆయన జైలు ఊచలూ లెక్కపెట్టవచ్చు. దీనివల్ల భవిష్యత్తులో ట్రంప్ ఇంకోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టే అవకాశమే ఉండదు. బాగానే ఉంది కానీ, రాజకీయంగా చూస్తే ఇదేమంత తెలివైన విషయంగా కనిపించదు.

యాదృచ్ఛికమేనా?

అమెరికా న్యాయవ్యవస్థ రాజకీయమైందేమీ కాదు కానీ చేసేందుకు అవకాశాలెక్కువ. డోనాల్డ్ ట్రంప్‌పై ఏ అంశంపై శిక్ష పడుతుందన్నది స్పష్టంగా తెలియదు. 'పోర్న్ స్టార్' స్టార్మీ డేనియల్స్‌కు అక్రమంగా డబ్బులిచ్చి ఆ విషయాన్ని దాచడంపై అని చాలామంది అనుకుంటున్నారు. అల్విన్ బ్రాగ్ అనే డెమోక్రటిక్ జిల్లా న్యాయవాది ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చారు. అది కూడా నేరం జరిగిందన్న కాలానికి ఆరేళ్ల తరువాత! పైగా 2024 ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి రిపబ్లికన్ల తరఫున పోటీ చేసేందుకు ట్రంప్ సిద్ధమవుతున్న వేళ కావడం గమనార్హం.

ఈ ఘటనలన్నీ యాదృచ్ఛికంగానే జరిగాయంటే నమ్మడం కష్టమే.

రాజకీయ పరిశీలకుల అంచనా ప్రకారం, ట్రంప్ కథ దాదాపుగా ముగిసిపోయినట్లే. ఆయన ర్యాలీలకు పెద్దగా ఆదరణ లేకుండా పోయింది. ప్రసంగాలు కూడా చప్పగా ఉంటున్నాయి. ఫ్లోరిడాకు చెందిన రాన్ డిశాంటిస్, మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ రిపబ్లికన్ల కొత్త ఆశల్లా కనిపిస్తున్నారు. 2020లో పోటీ నుంచి తప్పుకొని ట్రంప్‌ను వీరు నేరుగా విమర్శించారు కూడా!

ప్రజాదరణ ట్రంప్‌కే ఎక్కువ

ట్రంప్ కేసును న్యాయపరంగా విశ్లేషించినప్పుడు ఆయన జైలుకెళ్లే అవకాశాలు తక్కువే అన్నది స్పష్టమవుతుంది. అకౌంట్లను తారుమారు చేసిన నేరానికి రకరకాల ఉపశమన మార్గాలున్నాయని మాజీ ప్రాసిక్యూటర్, న్యాయశాస్త్ర అధ్యాపకుడు జెఫ్రీ బెల్లిన్ అంటున్నారు. ఈ పరిస్థితుల్లో దేశ మాజీ అధ్యక్షుడిని జైల్లో పెట్టడం ఎంత అసాధ్యమో, రాజకీయంగా ఎంత ప్రమాదకరమో జ్యూరీ సభ్యులకూ, న్యాయమూర్తులకూ తెలుసు. ఇంతకంటే ఘోరమైన నేరాలు చేసిన అధ్యక్షుడు నిక్సన్ క్షమాభిక్షతో బయటపడ్డాడు మరి! ఒకవేళ ట్రంప్ జార్జియా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నాడనో, కాపిటల్‌పై దాడికి మూకను ఉసిగొల్పాడనో విచారణ జరిపితే పర్యవసానాలు వేరుగా ఉండేవేమో! ఏమైనా ఈ కేసు రాజకీయ కక్ష సాధింపు అన్న ట్రంప్ వాదనతో... ఆయనతో విభే దించే రిపబ్లికన్లు కూడా అంగీకరించకుండా ఉండటం కష్టం.

ఇదిలా ఉంటే, ట్రంప్ మద్దతుదారులు ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకోవచ్చునని సంబరంగా ఉన్నారు. ట్రంప్‌పై నమ్మకం ఎప్పుడో సన్నగిల్లినప్పటికీ రిపబ్లికన్ నాయకులు మైక్ పెన్స్, రాన్ డిశాంటిస్ కూడా ఈ కేసు అక్రమమని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటులోని పార్టీ నేతలందరూ ఇదే మాట చెబుతూండటం దీనికి కారణం. కానీ ట్రంప్ విషయంలో ప్రజాభిప్రాయం మాత్రం భిన్నంగా ఉంది. యూగవ్ వెబ్‌సైట్ ప్రకారం రిపబ్లికన్లలో 57 శాతం మంది ట్రంప్ రెండోసారి అధ్యక్ష స్థానానికి పోటీ చేయడానికి ఓకే అంటున్నారు. డిశాంటిస్ విషయంలో ఇది కేవలం 31 శాతం మాత్రమే. హార్వర్డ్ సీఏపీఎస్/హ్యారిస్ పోల్‌లో ట్రంప్ ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ కంటే నాలుగు పాయింట్లు ముందుండటం గమనార్హం. డెమోక్రాట్లు తమ రాజకీయం కోసం న్యాయ వ్యవస్థను ఆయుధంగా వాడుకుంటున్నారన్న అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమైంది.

స్టాలిన్ కాలపు హార్రర్ షో...

మధ్య అమెరికా ప్రాంతంలోని ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం... న్యూయార్క్, వాషింగ్టన్‌కు చెందిన ఉన్నతస్థాయి వ్యక్తులు, లిబరల్స్‌ను బూచిగా చూపడం ట్రంప్ రాజకీయంగా ఎదిగేందుకు కారణమైన అంశాలు. సాధారణ ప్రజలకు రక్షకుడిని తానేనని, వారి కోసం పోరాడేదీ తానేనని చెప్పుకొనే వాడు. అలాగే 2020లో తాను ఎన్నికల్లో ఓడిపోయేందుకు 'వాళ్లు' కారణమని నమ్మించగలిగాడు. 2024లోనూ వాళ్లు తనను ఓడిస్తారని చెబుతున్నాడు. అందుకే ట్రంప్‌కు ఈ కేసు రష్యా నియంత స్టాలిన్ కాలం నాటి దమనకాండ మాదిరిగా కనిపిస్తోంది.

డెమోక్రాట్లు ఇప్పుడు నమ్మాల్సిన విషయం ఒకటే. ఎలాగోలా ట్రంప్‌కు కోర్టు ద్వారా నష్టం జరగాలి అని! ఎందుకంటే ప్రజాక్షేత్రంలో ఇదెలాగూ సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. విచారణను పూర్తిగా వాడుకోవడం ద్వారా రిపబ్లికన్ పార్టీలో రెండో స్థానంలో ఉన్న డిశాంటిస్‌కు ఎంతో కొంత ఆదరణ పెరిగేలా చేయడం... కానీ అది జో బైడెన్‌తో పోటీలో గెలిచేంత కాకుండా చూడటం డెమోక్రాట్లకు అత్యవసరం అవుతోంది. ఇంకోలా చెప్పాలంటే ఎన్నికలకు ఉన్న 18 నెలల కాలాన్ని ట్రంప్ వ్యక్తిత్వంపై దాడికి వాడుకోవాలి. ప్రపంచ స్థాయి వాణిజ్య పోరాటాలు, మరింత జటిలమవుతున్న ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులను పట్టించుకోకుండా ట్రంప్‌పైనే దృష్టి పెట్టాలన్నమాట.

ఇక్కడ ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమతో విభేదించే వారి అడ్డు తొలగించుకోవాలనుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రమాదకరమైన ధోరణి. ప్రజల విషయంలో ఇది మరీ ముఖ్యమవుతుంది. అమెరికన్లలో చాలామంది డోనాల్డ్ ట్రంప్‌ను ఇష్టపడుతున్నారు. నమ్ముతున్నారు కూడా! న్యూయార్క్‌లోని జడ్జి మీద కంటే ఈ విశ్వాసం, ఇష్టం ఎక్కువ. ఈ ధోరణి ప్రమాదకరమైంది కూడా! ఆశ్చర్యకరంగా ఇది అమెరికాతో పాటు పశ్చిమ దేశాల రాజకీయాలన్నింటిలోనూ వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో ఇది నాయకత్వ సంక్షోభానికి దారితీసినా ఆశ్చర్యపోవాల్సింది లేదు.

వ్యాసకర్త కాలమిస్ట్, రచయిత
('ద గార్డియన్' సౌజన్యంతో)

జనాభా తీరు ఎలా మారవచ్చంటే...

అభిప్రాయం



కె.బి. గోపాలం

ప్రస్తుత పరిస్థితులు ఇదే దారిలో కొనసాగితే 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా 8.6 బిలియన్‌లకు, అంటే 860 కోట్లకు చేరుతుందనీ, ఇక 2100 సంవత్సరం కల్లా 7 బిలియన్‌లకు తగ్గుతుందనీ అంచనా. 'ఎర్త్ 4 ఆల్' అనే రోమ్ స్వచ్ఛంద సంస్థ వారు ఇక పేదరికం, అసమానతలను తగ్గించే ప్రయత్నాలు ముందుకు సాగితే జనాభా అత్యధిక స్థాయి 8.5 బిలియన్‌లు మాత్రమే అయ్యే అవకాశం కూడా ఉందంటున్నారు. 2040 నాటికి 850 కోట్లు, శతాబ్ది చివరి నాటికి ఆరు వందల కోట్లకు పరిమితమయ్యే వీలుందంటున్నారు.

జనాభా గురించిన ముందస్తు సూచనలు చాలా సంస్థల నుంచి వచ్చాయి. ''మొత్తానికి అంకెలు మరీ అంత భయంకరంగా ఉండవు. అట్లాగని జనాభా అన్నది సమస్యగా చూడవలసినది కాదనే వీలు కూడా లేదు'' అంటారు నార్వేలోని ఆస్లో యూనివర్సిటీ కాలేజ్ పరిశోధకులు బెనియామినో కలెగారి. 'ఎర్త్ 4 ఆల్' నివేదిక తయారీలో వీరి పాత్ర ప్రధానంగా ఉంది.

ఐక్యరాజ్యసమితి వారి లెక్కలు మరొక దారిలో నడుస్తున్నాయి. 2022 నవంబర్‌లో ఒకనాడు ప్రపంచ జనాభా 800 కోట్లు అయింది అని వారు ప్రకటించారు. ఏడు వందల కోట్ల మంది ఎనిమిది వందల కోట్లు కావడానికి పన్నెండు సంవత్సరాలు మాత్రమే పట్టిందని లెక్క. సుమారు వంద సంవత్సరాల కింద భూగోళం మీద 200 కోట్ల మంది మాత్రమే ఉండేవారు. 'ప్రీతిగ ముప్పది కోట్ల ప్రజలతో విరాజిల్లు' అని 50–60 సంవత్సరాల కింద పాడిన పాటలు పెద్ద వారికి గుర్తుండి ఉంటాయి. ఇవాళ మన దేశంలో 140.76 కోట్ల మందిమి ఉన్నామంటే ఆశ్చర్యం. యూఎన్ వారు కూడా 2100 నాటికి జనాభా 11 బిలియన్‌లు ఉంటుందని అన్నారు. కానీ ఆ అంకెను 10.5కి ఈ మధ్య కుదించినట్టు సమాచారం.

2022 నవంబర్ 15 నాడు ప్రపంచ జనాభా నిజంగా 8 బిలియన్‌లకు చేరిందా? గట్టిగా లెక్క చెప్పడానికి ఆధారాలు లేవుగదా అంటున్నవారూ లేకపోలేదు. యూఎన్ జనాభా శాఖ అధికారి పాట్రిక్ గెర్లాండ్ 'ఇది ఉజ్జాయింపు అంచనా మాత్రమే. ఇంచుమించు ఆ నాటికి



కొంచెం అటు ఇటుగా జనాభా 8 బిలియన్‌లు అయింది' అని సర్ది చెబుతున్నారు. సోమాలియా, ఎమెన్, సిరియా లాంటి దేశాలలో అసామాన్య పరిస్థితులున్నాయి. అక్కడ సరిగా లెక్కలు తేల్చడం కుదరదు మరి. చైనా గురించి చెబుతూ అక్కడ జనాభా ఇప్పటికే అత్యధిక స్థాయికి చేరింది. ఇక మీద అది తగ్గుతుంది తప్ప పెరగదు. అక్కడ పుట్టుకల కంటే చావులు ఎక్కువగా ఉంటున్నాయి. అది జనాభా తరుగుదలకు ఒక రకంగా సూచన అంటారు గెర్లాండ్.

ప్రపంచం మొత్తం మీద జనాభా తగ్గితే పర్యావరణ సమస్యలు తగ్గిపోతాయి. అది మరి తనంత తానుగా జరిగే సంగతి కాదు. జనమంతా అందుకు అనువుగా తమ అలవాట్లను మార్చుకోవాలి. జనాభా తగ్గింది అంటే పని చేసి సంపాదించగల వారి సంఖ్య తగ్గుతుంది. ఇక ఆరోగ్యం, పెన్షన్‌లు సమస్యగా మారతాయి. ప్రపంచమంతటా తల్లిదండ్రులు తక్కువ సంతానంతో సంతృప్తి పడుతున్నారు. అది వాస్తవం. కానీ స్త్రీలకు విద్య, కుటుంబ నియంత్రణ సదుపాయాలు, గర్భ నిరోధక సదుపాయాలు ఇంకా అంతటా అవసరమైనంత అందుబాటులో లేవని గమనించారు. ఆహారం, ఉత్పత్తి, ఆదాయాలు, పన్నులు, ఇంధన వనరులు, సమానత్వం వంటి వాటి పాత్ర జనాభా పెరుగుదల విషయంగా కీలకమైనవి అని కూడా పరిశోధకులు అంటున్నారు. ప్రపంచ వాతావరణంలో వచ్చే మార్పుల ప్రభావం గమనించదగిన మరొక అంశం.

అధికాదాయం గల దేశాలలో జననాల సంఖ్య తరిగింది. బీద దేశాలలో మాత్రం అది పెరుగుతున్నది. అయితే కొంతకాలం తర్వాత అన్ని ప్రాంతాలలో ఈ వేగం ఒకే రకంగా ఉండే వీలుంది అంటారు వాషింగ్టన్ పరిశోధకురాలు షియుబ్బీ జెన్నిఫర్. 1960లో ప్రపంచ జనాభా మూడు బిలియన్‌లు. అప్పట్లో ప్రతి ఆడ మనిషి సగటున ఇద్దరు పిల్లలను కనడం, వారు బతికి బట్ట కట్టడం మామూలుగా జరిగేది. ప్రస్తుతం ఆ పరిస్థితి బాగా మారింది. ధనిక దేశాలవారు తక్కువమంది పిల్లలను కంటారు. నిజమే, కానీ ఆ పిల్లలు వాడే వనరులు చాలా ఎక్కువగా ఉంటాయి అన్నది వాస్తవం. అందుకే అంతటా అందరికీ ఆరోగ్యం, సంతృప్తి అందే దిశగా పథకాలు తెస్తున్నారు.

వ్యాసకర్త అనువాదకుడు, రచయిత

క్రీస్తు పునరుత్థానం

ఏసుక్రీస్తు పునరుజ్జీవుడు కావడాన్నే పునరుత్థానం (ఈస్టర్) అంటారు. ఈస్టర్ అనే పదం 'ఓస్టర్న్' అనే పదం నుండి వచ్చినది. గుడ్డు ఏ విధంగా పగిలి అందులో నుండి కోడి జీవంతో బయటికి వస్తుందో... ప్రభువు నందు విశ్వాసం ఉంచి మృతులైన వారు అదే రీతిన పునరుత్థాను లవుతారని బైబిల్ చెప్తుంది. ప్రపంచ చరిత్రలో చనిపోయిన వారెవరూ ఇప్పటివరకు తిరిగి బ్రతకలేదు. కానీ మరణాన్ని జయించుట చేత ఏసుక్రీస్తు సర్వ శక్తి గల దేవుడయ్యాడు. ఏసుక్రీస్తు జననం, మరణం బైబిల్ అంతటికీ ఆధారమై యున్నది.



యూదా మత పెద్దల అహంకారానికి బలి అయిన ఏసుక్రీస్తు శిలువపై శ్రమల వల్ల పరమాత్మునికి ప్రాణం (ఆత్మను) అప్పగించాడు. ముందుగానే ఆయన చనిపోయిన మూడవ రోజు లేస్తానని చెప్పినందున... పెందలకడనే సమాధి వద్దకు మగ్దలేని మరియ, వేరొక మరియ ఆదివారం ఏసుక్రీస్తు సమాధి వద్దకు వెళ్లారు. కానీ ప్రభువు వారికి కనిపించలేదు. ఆ సమయంలో పరలోకము నుండి దిగివచ్చిన దేవదూత ఆ రాయిని పొర్లించి దానిమీద కూర్చొని ఆ స్త్రీలను భయపడవద్దనీ, వారు వెదకుచున్న ప్రభువు సమాధిలో లేరనీ, ఆయన తిరిగి బ్రతికి ముందుగా గలిలయ అనే ప్రాంతానికి వెళ్తున్నాడనీ చెప్పాడు. అప్పుడు ఆ స్త్రీలు ఒక పక్కన భయం, మరొక పక్క ఆనందంతో వెంటనే ప్రభువు శిష్యులకు ఈ సమాచారం తెలపాలని భావించారు. వారు ఆ తలంపుతో ఉండగా... ఆకస్మాత్తుగా ప్రభువు ప్రత్యక్షమయ్యాడు. వారితో 'శుభము కలుగును గాక' అన్నాడు. సంభ్రమాశ్చర్యాలతో వారు ప్రభువు పాదాలు మొక్కారు. అప్పుడు ప్రభువు వారితో 'భయపడకుడి! మీరు వెళ్లి నా సహోదరులను గలిలయకు వెళ్లవలెనని, వారక్కడ నన్ను చూచెదరని తెలపవలెను' అని చెప్పాడు. మత్తయి (28:1–10).

నలువది యారు సంవత్సరముల కాలంలో కట్టిన దేవాలయాన్ని పడగొట్టి తిరిగి మూడు రోజులలో నిర్మిస్తానని వారితో ఆయన మొదట్లో చెప్పిన మాట పునరుత్థానుడైన తరువాత గుర్తుకొచ్చింది. అసలు దేవాలయం అంటే దేహమని అర్థం (యోహాను 2:20).

– బి.బి. చంద్రపాల్ కోట
(నేడు ఈస్టర్ పండుగ)

క్లుప్తంగా...

పంటలకు 'అకాల' నష్టం



ఎడపల్లిలో నీటిలో తడిసిన ధాన్యం

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: నిజామాబాద్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున పలుచోట్ల కురిసిన అకాల వర్షం.. చేతికొచ్చిన పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. సుమారు 300 ఎకరాల్లో వరి పంట దెబ్బ తిన్నట్లు వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో అమ్మకానికి తీసుకొచ్చిన పసుపు కుప్పలు, పసుపు బస్తాలు తడిసిపోయాయి. మరోవైపు పలు మండలాల్లో ఆరబెట్టిన ధాన్యం, మక్కలు తడిసిపోయాయి. బోధన్, కోటగిరి, రుద్రూర్ మండలాల్లో వరి పంట చేలల్లోనే నేలకొరిగింది. ఎడపల్లి మండల కేంద్రంలో, ఆలూరు మండలం డీకంపల్లిలో కల్లాల్లో ధాన్యం తడిసింది.

కలెక్టర్‌ను తనిఖీ చేసిన కానిస్టేబుల్!



కలెక్టర్ గౌతమ్‌ను తనిఖీ చేస్తున్న కానిస్టేబుల్

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా ఖమ్మం జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. అధికారులు, ఇన్విజిలేటర్లతో సహా ఎవరినీ సెల్‌ఫోన్లతో పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించడం లేదు. శనివారం ఖమ్మంలోని నారాయణ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసేందుకు కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను సైతం ఓ కానిస్టేబుల్ క్షుణ్ణంగా పరిశీలించాకే లోపలికి అనుమతించారు.

కేసీఆర్‌ను దించే పార్టీలో చేరుతా



శ్రీనివాసరెడ్డి

మధిర/ఎర్రుపాలెం: వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను గద్దె దించే సత్తా ఉన్న పార్టీలోనే చేరతానని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు జాతీయ పార్టీల అగ్రనేతలు తనతో టచ్‌లో ఉన్నందున.. నెలాఖరుకల్లా నిర్ణయాన్ని ప్రకటిస్తానని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మధిర, ఎర్రుపాలెం, బోనకల్‌లో క్యాంపు కార్యాలయాలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక పోటీ చేస్తానని పొంగులేటి ప్రకటించారు.

గౌడ సమస్యలపై ప్రధానికి లేఖ



బాలరాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు మంజూరు చేయాలని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది గౌడ సామాజిక వర్గీయులున్నట్టు పేర్కొన్నారు. వీరిలో 2.18 లక్షల మంది కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.

జ్యోతిబా పూలే ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సాక్షి, హైదరాబాద్ : ఈ నెల 11న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, ఎల్ రమణ, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

సాక్షి, హైదరాబాద్: అక్షర తృతీయ పండుగ సందర్భంగా జీఆర్‌టీ జ్యువెలర్స్ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. జీఆర్‌టీ జ్యువెలర్స్ గోల్డెన్ ఆఫర్ల పేరిట బంగారు ఆభరణాల తరుగు (వీఏ) పై 20% తగ్గింపు, బంగారు నాణేలకు తరుగు లేకుండా అందజేస్తోంది. ఇక వజ్రాలు, అన్‌కట్ వజ్రాల విలువపై 10% తగ్గింపుతో పాటుగా వెండి వస్తువుల తయారీ చార్జీలపై 25% తగ్గింపునిస్తోంది. అదేవిధంగా వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10% తగ్గింపును అందజేస్తోంది. బంగారం ధర హెచ్చుతగ్గుల నుంచి తప్పించుకునేందుకు ఆభరణాలను ముందస్తుగా వినియోగదారులు బుక్ చేసుకునే సౌకర్యాన్ని జీఆర్‌టీ కల్పించింది. వినియోగదారులు అక్షర తృతీయను ఘనంగా జరుపుకోవాలని జీఆర్‌టీ ఎండీ ఆనంద్ అనంత పద్మనాభన్, జీఆర్‌టీ జ్యువెలర్స్ ఎండీ రాధాకృష్ణన్‌లు పేర్కొన్నారు.



మహాధర్నాలో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



కొత్తగూడెం మహాధర్నాలో మంత్రి పువ్వాడ..

గనుల వేలం ఆపకుంటే యుద్ధమే

- కేంద్రం సింగరేణి ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలి
- ముక్తకంఠంతో నినదించిన కార్మికులు, బీఆర్ఎస్ శ్రేణులు
- తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణివ్యాప్తంగా మహాధర్నాలు
- బీజేపీ హఠావో.. సింగరేణి బచావో అంటూ నల్లబ్యాడ్జీలతో నిరసన
- పాల్గొన్న మంత్రులు పువ్వాడ, ఎర్రబెల్లి, సత్యవతి, ఇంద్రకరణ్, కొప్పుల, ఇతర ప్రజాప్రతినిధులు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం/సాక్షి, పెద్దపల్లి/సాక్షి ప్రతినిధి, మంచిర్యాల/భూపాలపల్లి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో శనివారం బొగ్గు గనుల ప్రాంతాల్లో మహాధర్నాలు నిర్వహించారు. భూపాలపల్లి, కొత్తగూడెం, మంచిర్యాల, గోదావరిఖని, రామగుండం, మందమర్రి, నస్పూర్, ఇల్లందులో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిరసన తెలిపారు. బొగ్గు గనుల వేలాన్ని కేంద్రం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీజేపీ హటావో.. సింగరేణి బచావో పేరిట నిర్వహించిన ఈ ధర్నాల్లో మంత్రులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రంపై ప్రధాని సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని నేతలు దుయ్యబట్టారు.

కొత్తగూడెంలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించిన మహాధర్నాలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే కేంద్రంపై జంగ్ సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. సింగరేణిని కాపాడుకునేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వాన మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామన్నారు. సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణపల్లి, పెనగడప బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని ఉపసంహరించుకోవడమే కాకుండా ఇప్పటికే వేలం వేసిన బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలన్నారు. ఈ ధర్నాలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి. చిత్రంలో జోగు రామన్న తదితరులు

భూపాలపల్లిలో...

సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తూ కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్, నన్నపునేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆరూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో...

అదానీకి కట్టబెట్టేందుకే లాభాల్లో ఉన్న సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలం వేసేందుకు చూస్తున్నారని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణం సీసీసీ కార్నర్ వద్ద జరిగిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో పది శాతంగా ఉన్న సింగరేణి లాభాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మరింత పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు ఎన్.దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న, రాథోడ్ బాపురావు, ఆత్రం సక్కు, జెడ్పీ చైర్‌పర్సన్‌లు రాథోడ్ జనార్దన్, నల్లాల భాగ్యలక్ష్మి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు పురాణం సతీష్, నారదాసు లక్ష్మణ్‌రావు, సీపీఐ రాష్ట్ర నాయకులు కలవేణ శంకర్, టీబీజీకేఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో...

సింగరేణిని ప్రైవేటీకరించబోమంటూ గతేడాది రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా చెప్పిన ప్రధాని మోదీ ఆ మాట తప్పారని మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ 'ప్రధాని మోదీ.. నీకు అదానీ కావాలో.. సింగరేణి కార్మికులు కావాలో తేల్చుకో..' అంటూ డిమాండ్ చేశారు. సింగరేణిని ప్రైవేటీకరిస్తే అందులో పనిచేసే 45 లక్షల మంది కార్మికులు ఏం కావాలని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు టన్నుకు రూ. 4,500కు లభిస్తుంటే ప్రధాని తన దోస్త్ అయిన అదానీకి ఇండోనేసియాలో ఉన్న బొగ్గు కంపెనీ నుంచి టన్నుకు రూ. 24,500 చొప్పున ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


కరెంట్‌కు 'సెంట్రల్' ఆంక్షలు!

- రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బకాయిలు కలిగి ఉండొద్దు
- గ్రీన్ ఎనర్జీపై పన్నులు, సెస్‌లు విధించరాదు
- అంతర్‌రాష్ట్ర క్రయవిక్రయాలకు అడ్డంకిగా మారరాదు
- నష్టాలు మిగలకుండా ఎప్పటికప్పుడు చార్జీలు పెంచాలి
- లేకుంటే సెంట్రల్ పూల్ నుంచి కేంద్రం కరెంట్ ఇవ్వదు
- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ అధీనంలోని 'సెంట్రల్ పూల్'నుంచి కరెంట్‌ను రాష్ట్రాలకు కేటాయించే విషయంలో కేంద్ర విద్యుత్ శాఖ కొత్త ఆంక్షలు తెచ్చింది. విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు సబ్సిడీ బకాయిలను చెల్లించకపోయినా, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై పన్నులు విధించినా, అంతర్రాష్ట్ర విద్యుత్ క్రయవిక్రయాలకు అడ్డంకిగా మారినా ఆయా రాష్ట్రాలకు 'సెంట్రల్ పూల్'నుంచి కరెంట్ కేటాయించబోమని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ గత నెల 31న ఉత్తర్వులు జారీ చేసింది. రెగ్యులేటరీ ఆస్తులు కలిగిన రాష్ట్రాలకు సైతం సెంట్రల్ పూల్ నుంచి కరెంట్ కేటాయించబోమని తేల్చి చెప్పింది. ఓ ఆర్థిక సంవత్సరంలో వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం వ్యయాన్ని వారి నుంచి బిల్లుల రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుగా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్లు టారీఫ్‌ను నిర్ణయించాల్సి ఉంటుంది. దీనికి విరుద్ధంగా ఈఆర్సీలు తక్కువ టారీఫ్‌ను నిర్ణయిస్తే డిస్కంలకు మిగిలే నష్టాలను విద్యుత్ రంగ పరిభాషలో రెగ్యులేటరీ అసెట్స్‌గా పేర్కొంటారు. ఏటేటా రెగ్యులేటరీ అసెట్స్ రూపంలో డిస్కంల నష్టాలు రూ.వేల కోట్లకు పేరుకుపోతుండటంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకొచ్చింది. డిస్కంలకు నష్టాలు మిగలకుండా పెరిగే వ్యయానికి తగ్గట్టు ఏటేటా విద్యుత్ చార్జీలను పెంచాలని ఈ నిబంధన ద్వారా కేంద్రం స్పష్టం చేస్తోంది. జల, సౌర విద్యుత్ వంటి గ్రీన్‌ఎనర్జీ, అంతర్‌రాష్ట్ర క్రయవిక్రయాలపై పన్నులు, సెస్‌లను విధించే రాష్ట్రాలకు సెంట్రల్ పూల్ నుంచి కరెంట్‌ను కేంద్రం కేటాయించదు.

ఇకపై షరతులు పాటిస్తేనే కరెంట్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్టీపీసీ, ఇతర కంపెనీలు ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం మేర దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ద్వారా రాష్ట్రాలకు కేంద్రం విక్రయిస్తోంది. మిగిలిన 20 శాతాన్ని ఎవరికీ కేటాయించని విద్యుత్ పేరుతో 'సెంట్రల్ పూల్'కింద తమ వద్దే ఉంచుకుంటుంది. ఉదాహరణకి రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన విద్యుత్‌లో రాష్ట్రానికి 1,280 మెగావాట్ల(80 శాతం) విద్యుత్‌ను మాత్రమే రాష్ట్రానికి కేంద్రం కేటాయించింది. మిగిలిన 320 మెగావాట్ల(20 శాతం) విద్యుత్‌ను సెంట్రల్ పూల్ కింద తన వద్దే ఉంచుకుంది. రాష్ట్రాల నుంచి విజ్ఞప్తుల ఆధారంగా ఈ విద్యుత్‌ను తాత్కాలిక కేటాయింపులు చేస్తుంది. ఇకపై ఏదైనా రాష్ట్రం సెంట్రల్ పూల్ నుంచి విద్యుత్ కావాలని విజ్ఞప్తి చేస్తే ఆ రాష్ట్రం సంబంధిత అంశాలను పాటిస్తుందా? లేదా ? అని కేంద్రం పరిశీలిస్తుంది. ఒక వేళ పాటించడం లేదని గుర్తిస్తే సెంట్రల్ పూల్ నుంచి ఆయా రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులు జరపదు.



ఇక పైకప్పులన్నీ కూల్‌కూల్‌గానే

- ఈ ఏడాది 2.675 చ.కి.మీలలో కూల్‌రూఫ్ పాలసీ
- పాలసీ అమలు విధివిధానాలను వెల్లడించిన సీడీఎంఏ
- ఏయే మునిసిపాలిటీల్లో ఎంత వైశాల్యమో లెక్కతేల్చిన సీడీఎంఏ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఈ నెల ఒకటోతేదీ నుంచి అమలులోకి వచ్చిన కూల్‌రూఫ్ పాలసీని రాబోయే ఐదేళ్లలో 300 చదరపు కిలోమీటర్ల మేర అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ పైకప్పుల కంటే కూల్ రూఫ్ సూర్యుడి నుంచి తక్కువ వేడిని తీసుకుంటుంది. ఇది సూర్యరశ్మి తీవ్రతను తగ్గించడం ద్వారా, థర్మల్ రేడియేషన్‌ను విడుదల చేసి, వేడిని తగ్గిస్తుంది. సాధారణ పైకప్పులు 20 శాతం సూర్యరశ్మిని మాత్రమే తిరిగి ప్రతిబింబిస్తే, కూల్ రూఫ్‌లు దాదాపు 80 శాతం సూర్యరశ్మిని రిఫ్లెక్ట్ చేస్తాయి. తద్వారా కూల్‌రూఫ్‌లతో భవనాలు గణనీయంగా చల్లబడతాయి. ఈ కూల్‌రూఫ్ విధానాన్ని 2023-24లో జీహెచ్‌ఎంసీలో 5 చ.కి.మీ మేర... మిగతా 141 పట్టణ స్థానిక సంస్థల్లో 2.675 చ.కిమీల మేర అమలు చేయాలని నిర్ణయించారు. జీహెచ్‌ఎంసీ మినహా మిగతా పట్టణాల్లో ఈ సంవత్సరం కూల్‌రూఫ్ పాలసీ అమలుకు సంబంధించిన విధి విధానాలను, విస్తీర్ణం వివరాలతో సీడీఎంఏ ఎన్. సత్యనారాయణ శనివారం ఒక సర్క్యులర్ విడుదల చేశారు. 141 పట్టణ స్థానిక సంస్థల్లో 3,468 వార్డుల్లో తొలి ఏడాది ఇంటి పైకప్పులను చల్లబరిచే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2.675 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని 287.9 లక్షల చదరపు అడుగుల మేర ఇంటి పైకప్పులను కూల్‌రూఫ్ పాలసీ కిందికి తీసుకురానున్నారు.



ఏ ఇళ్లకు కూల్‌రూఫ్ విధానం తప్పనిసరంటే...

600 చదరపు గజాలు, అంతకు పైబడిన స్థలాల్లో నిర్మించే గృహ నిర్మాణాల అనుమతులకు ఇక నుంచి కూల్‌రూఫ్ పాలసీ తప్పనిసరి. ఈ విస్తీర్ణంలో కూల్‌రూఫ్ విధానంలో నిర్మించిన వాటికి మాత్రమే పురపాలక శాఖ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వనుంది. ఇక అన్ని ప్రభుత్వ భవనాలు కూల్ రూఫ్ విధానంలోనే నిర్మాణం జరగాలి. సైట్ ఏరియా, బిల్టప్ ఏరియాతో సంబంధం లేకుండా అన్ని రకాల నివాసేతర, వాణిజ్య భవనాలకు కూల్‌రూఫ్ పాలసీ తప్పనిసరి. అలాగే ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలన్నీ ఇదే విధానంలో నిర్మించాల్సి ఉంటుంది. ఇక 600 చదరపు గజాలకన్నా తక్కువ విస్తీర్ణంలో నిర్మించే నివాస గృహాలకు కూల్‌రూఫ్ పాలసీ ఆప్షన్‌గా ఉంటుంది. అంటే కూల్ రూఫ్ విధానంలో నిర్మించకపోయినా, అనుమతులకు ఇబ్బందులేం ఉండవు. ఇంటిపైన సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకున్న వారు సైతం శీతలీకరణ కోసం కూల్‌రూఫ్ విధానంలోకి మారే ఆప్షన్ ఉంటుంది.

పాత ఇళ్లకు కూల్‌రూఫ్ ఎలా..?

వచ్చే మూడేళ్లలో నివాసేతర గృహాలకు రెట్రా ఫిట్టింగ్ చేసుకోవడం కూడా ఆప్షన్‌గా సీడీఎంఏ పేర్కొంది. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్న నివాసాలను కూడా కూల్‌రూఫ్ విధానంలోకి తీసుకువచ్చేలా విధివిధానాలను రూపొందించారు. ఇందుకోసం ఆయా మునిసిపాలిటీల్లోని వార్డుల్లో నిర్దేశించిన విస్తీర్ణానికి అనుగుణంగా ఆయా ఇళ్లకు కూల్‌రూఫ్‌ను తప్పనిసరి చేసేలా అధికార యంత్రాంగం కృషి చేయనుంది. ఆయా ఇళ్ల పైకప్పులకు సోలార్ రిఫ్లెక్టివ్ పెయింట్ చేస్తారు. తెల్లటి టైల్స్‌తో లేదా తెల్లటి పొరతో పైకప్పులను కప్పి పట్టణాల్లో వేడి ప్రభావాన్ని తగ్గించాలనేది నిర్ణయం.

తమిళనాడు తరహాలో మినహాయించాలి

- బొగ్గు బ్లాకుల వేలంపై కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: తమిళనాడు డెల్టా ప్రాంతంలోని మూడు లిగ్నైట్ బ్లాకులను వేలం నుంచి మినహాయించిన రీతిలోనే సింగరేణి బొగ్గు బ్లాక్‌లను కూడా వేలం నుంచి మినహాయించాలని ఐటీ పరిశ్రమల మంత్రి కేటీ రామారావు శనివారం ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు. తమిళనాడు ప్రాంతీయ పార్టీల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని లిగ్నైట్ గనులను వేలం నుంచి మినహాయించినట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చేసిన ప్రకటనను కేటీఆర్ ప్రస్తావించారు. బొగ్గు గనులను ప్రైవేటీకరించకుండా సింగరేణికే కేటాయించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేస్తూ.. తమిళనాడు గనులను వేలం జాబితా నుంచి కేంద్రం తప్పిస్తున్నట్లు వచ్చిన ఓ వార్తను తన పోస్టుకు జత చేశారు. ఒకే దేశంలో ఉన్న రాష్ట్రాలకు వేర్వేరు నిబంధనలు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు కంపెనీలు ఏవైనా సరే వేలంలో టెండర్లు దాఖలు చేసి బొగ్గు గనులు సొంతం చేసుకోవాల్సిందేనని కేంద్రం మరోసారి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే, స్వచ్ఛందంగా సింగరేణికే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది.

12న సీఎం ఇఫ్తార్ విందు

సాక్షి, హైదరాబాద్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ఇఫ్తార్ విందును నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని తన కార్యదర్శి భూపాల్ రెడ్డిని సీఎం ఆదేశించారు.

ఆస్పత్రులకు పట్టిన జబ్బులను వదిలిస్తున్నారు

- మంత్రి హరీశ్‌రావుకు స్పీకర్ పోచారం కితాబు



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో హరీశ్‌రావు, తలసాని, ఎర్రోళ్ల శ్రీనివాస్

అమీర్‌పేట: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా హరీశ్‌రావు బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ ఆసుపత్రులకు పట్టిన జబ్బులను వదిలిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నారని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అమీర్‌పేటలోని తెలంగాణ యోగాధ్యాన పరిషత్ ప్రకృతి చికిత్సాలయంలో రూ.10 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేసిన వివిధ యూనిట్లను శనివారం మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ శస్త్ర చికిత్స, మందుగోలీతో పని లేకుండా మనిషిని ఆరోగ్యవంతంగా ఉంచేది ప్రకృతి వైద్యం ఒక్కటేనని అన్నారు. ఆసుపత్రిలో సరైన సౌకర్యాల్లేకపోవడంతో గతంలో బెంగుళూరులోని జిందాల్ ఆసుపత్రికి వెళ్లేవాడినని చెప్పారు. ప్రకృతి వైద్య విద్యార్థులు పీజీ చదివేందుకు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే పీజీ కోర్సును ప్రవేశపెట్టేవిధంగా మంత్రి హరీశ్‌రావు చొరవ చూపాలని కోరారు.

3 జిల్లాల్లో 150 పడకల ఆసుపత్రులు: వికారాబాద్, సిద్దిపేట, భూపాలపల్లి జిల్లా కేంద్రా లలో 50 పడకల చొప్పున కొత్తగా ఆయూష్ ఆసుపత్రుల నిర్మాణం జరుగుతోందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు ప్రకృతి ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి చికిత్సాలయంలో వైద్య సిబ్బందిని పెంచడంతోపాటు వికారాబాద్‌లోని అనంతగిరిలో జిందాల్ తరహా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దగ్గరుండి పనులను పర్యవేక్షించారన్నారు.

యుద్ధ గుర్రాలుగా మారాలి

- ఊరేగింపు గుర్రాలతో ఉపయోగం లేదు
- బీజేపీ మోర్చాల సమావేశంలో పార్టీ ఇన్‌చార్జ్ తరుణ్ ఛుగ్ వ్యాఖ్యలు
- 10 వేల మందితో వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ వెల్లడి



తరుణ్ ఛుగ్

సాక్షి, హైదరాబాద్: ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని పార్టీ శ్రేణులను బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్ ఛుగ్ ఆదేశించారు. ఎన్నికల ఏడాదిలో పార్టీ శ్రేణులంతా యుద్ధంలో పాల్గొనే గుర్రాల్లా మారాలని పిలుపునిచ్చిన ఆయన ఇప్పుడు పెండ్లి ఊరేగింపు గుర్రాలతో పెద్దగా ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన వివిధ మోర్చాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ''ఎన్నికల ఏడాదిలో ఇకపై కఠినంగా ఉంటాం. ఎవరినీ ఉపేక్షించబోం. మీరు కూడా కార్యక్రమాల అమలు విషయంలో అట్లనే ఉండాలి. అధికారమే లక్ష్యంగా పనిచేయాలి. ''అని స్పష్టం చేశారు. సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ , జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, బంగారు శ్రుతి, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జి.మనోహర్ రెడ్డి, యెండల లక్ష్మీ నారాయణ, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ సహా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, యువ, కిసాన్, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

నవంబర్ నుంచి మే వరకు రివర్స్ ప్లాన్‌లో

తరుణ్ ఛుగ్ మాట్లాడుతూ.. రాబోయే నవంబర్ నుంచి మే వరకు రివర్స్ ప్లాన్‌లో కార్యక్రమాలను రూపొందించుకునేలా రోడ్ మ్యాప్ రెడీ చేయాలని కోరారు. అందులో భాగంగా 9,10,11 తేదీల్లో వివిధ మోర్చాలు సమావేశం కావాలన్నారు. మండల స్థాయిలో క్రియాశీలంగా పనిచేస్తున్న వాళ్లెవరు? అంటీముట్టనట్లుగా ఉన్నవాళ్లెవరనే వివరాలు సేకరించి తమకు అందజేయాలని సూచించారు. ఇకపై మోర్చాలు చేసే ప్రతి కార్యక్రమాన్ని సరళ్ యాప్‌లో లోడ్ చేయాలని సూచించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌లో అహంకారం పెరిగిందని, 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ప్రమాదంలో పడ్డా కనీసం నోరు విప్పడం లేదన్నారు. నిరుద్యోగుల పక్షాన మే నాటికి అన్ని ఉమ్మడి జిల్లాల్లో భారీ ఎత్తున నిరుద్యోగ మార్చ్ లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.. అతి త్వరలో 10 వేల మందితో వరంగల్ జిల్లాలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యామని వెల్లడించారు.

'నిరుద్యోగ మార్చ్' నిర్వహణకు కమిటీ

వరంగల్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్ నిర్వహణ కోసం బండి సంజయ్ కమిటీని ప్రకటించారు. సభ్యులుగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, డాక్టర్ దరువు ఎల్లన్న, డాక్టర్ పుల్లారావు యాదవ్ ఉన్నారు.

'బలగం'ను నేషనల్ అవార్డుకు సిఫారసు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ కోమటిరెడ్డి విజ్ఞప్తి
- మొగిలయ్య, కొమురమ్మ దంపతులకు రూ.2 లక్షల సాయం



మొగిలయ్య దంపతులకు చెక్‌లు అందజేస్తున్న కోమటిరెడ్డి. చిత్రంలో దిల్ రాజు, వేణు తదితరులు

నల్లగొండ: బలగం సినిమాను నేషనల్ అవార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం నల్లగొండ పట్టణంలో బలగం సినిమా బృందాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ భాషా చిత్రాల కేటగిరీలో ఈ కథను, కథాంశాన్ని ఉత్తమ అవార్డుల కోసం పంపాలన్నారు. 'నేను బలగం సినిమాను ఆరుసార్లు చూశాను. ప్రతి ఒక్కరూ చూడండి. తల్లిదండ్రులు చనిపోతే తెలంగాణలో సంప్రదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలు చేయాలి. 11వ రోజు కాకి ముట్టాలి. ఆ సందర్భంగా పాడిన పాట అందరినీ కంటతడి పెట్టించింది. ఈ సినిమాను చూసి ఎంతో మంది విడిపోయిన కుటుంబాలు కలిసిపోతున్నాయి'అని అన్నారు. బలగం సినిమా క్లైమాక్స్‌లో పాట పాడిన మొగిలయ్యకు ఎంపీ కోమటిరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మొగిలయ్యకు అయ్యే వైద్య ఖర్చులు తాను భరిస్తానని చెప్పారు.

జ్వరంతో ఆస్పత్రికి బాలిక.. | గర్భమని తేల్చిన వైద్యులు

- పోలీసుల అదుపులో ఒకరు..

దేవరకద్ర/దేవరకద్ర రూరల్: తరచూ జ్వరంతో బాధపడుతున్న మైనర్ కుమార్తెను జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఆమె మూడు నెలల గర్భిణి అని వైద్యులు తేల్చారు. వెంటనే సమాచారాన్ని వైద్య సిబ్బంది పోలీసులకు చేరవేయగా..ఆమెపై పలువురు అత్యాచారానికి పాల్పడినట్టు వెల్లడైంది. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని ఓ గ్రామంలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన దంపతులు వ్యవసాయం, మేకల పెంపకంతో జీవనం సాగిస్తున్నారు. తమ కూతురిని సైతం తరచూ మేకల పెంపకానికి, పొలానికి పంపేవారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ నడివయసు వ్యక్తి మాయమాటలతో బాలికను లొంగదీసుకుని కొంతకాలంగా అత్యాచారానికి పాల్పడుతున్నాడు. మూడు రోజుల క్రితం బాలికకు జ్వరం రావడంతో జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు బాలిక మూడు నెలల గర్భిణి అని తేల్చారు. శనివారం సాయంత్రం బాలికను పోలీసులు విచారించగా.. సదరు వ్యక్తి పేరు బయటపెట్టింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. మరో ముగ్గురు కూడా అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పడంతో కేసు మలుపు తిరిగింది. దీంతో పోలీసులు బాలికపై అత్యాచారం చేసిన ఇతర నిందితుల వివరాలు సేకరిస్తున్నారు.

క్లుప్తంగా...

వీసా దరఖాస్తు ఫీజులు పెంచిన అమెరికా

న్యూఢిల్లీ: అమెరికాకు వచ్చే వారి టూరిస్ట్, స్టూడెంట్ వీసా దరఖాస్తుల ఫీజును పెంచుతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. విజిటర్ వీసాలు, నాన్ పిటిషన్ బేస్డ్ నాన్ ఇమిగ్రాంట్ వీసాల ఫీజును ప్రస్తుతమున్న 160 డాలర్ల నుంచి 185 డాలర్లకు పెంచుతున్నట్లు పేర్కొంది. అదేవిధంగా, తాత్కాలిక వృత్తిదారులు(టెంపరరీ వర్కర్స్)కిచ్చే కొన్ని రకాల నాన్ ఇమిగ్రాంట్ వీసాల ఫీజు ప్రస్తుతం ఉన్న 190 డాలర్ల నుంచి 205 డాలర్లకు పెరుగుతుందని తెలిపింది. ప్రత్యేక వృత్తినిపుణు(స్పెషలిజం ఆక్యుపేషన్)లకు ఫీజును 315 డాలర్లకు పెంచుతున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం మే 30వ తేదీ నుంచి అమల్లోకి రానుందని ప్రకటించింది. కాన్సులర్ సేవల ఫీజుల్లో ఎటువంటి మార్పులు లేవని స్పష్టం చేసింది.

గాల్లో విమానంలో అనూహ్య ఘటన

బెంగళూరు: మద్యం మత్తులో విమానం అత్యవసర ద్వారం తెరిచేందుకు యత్నించిన ఓ ప్రయాణికుడిని సీఐఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ నుంచి బెంగళూరు వస్తున్న ఇండిగో విమానంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. యూపీలోని కాన్పూర్‌కు చెందిన ప్రతీక్(30) ఇండిగోకు చెందిన 6ఈ308 ఢిల్లీ–బెంగళూరు విమానం 18ఎఫ్ సీట్లో కూర్చున్నాడు. విమానం బయలుదేరిన కొద్దిసేపటికి మత్తులో ఉన్న ప్రతీక్ తోటి ప్రయాణికుల పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగక అత్యవసర ద్వారం తెరిచేందుకు రాగా సిబ్బంది అతడిని వారించారు. వినిపించుకోకపోవడంతో అతడ్ని బలవంతంగా కూర్చోబెట్టారు. విమానం బెంగళూరుకు చేరుకున్నాక పైలట్ అతడిని సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అప్పగించారని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతీక్‌పై ఐపీసీ సెక్షన్లు 290, 336లతోపాటు ఎయిర్‌క్రాఫ్ట్ చట్టంలోని 11(ఏ) కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

మరో 6,155 కేసులు

న్యూఢిల్లీ: దేశంలో 24 గంటల వ్యవధిలో మరో 6,155 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా, యాక్టివ్ కేసులు 31,194కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. తాజా కేసులతో కలిపి మొత్తం కేసులు 4,47,51,259కు చేరాయి. అదే సమయంలో మరో 11 మంది బాధితులు చనిపోవడంతో మొత్తం మరణాలు 5,30,954కు పెరిగినట్లు వెల్లడించింది. మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0.07% కాగా, రికవరీ రేటు 98.74%గా ఉంది. రోజువారీ పాజిటివిటీ రేటు 5.63గా నమోదైనట్లు ఆరోగ్య శాఖ వివరించింది.

పాత మైసూరు.. కొత్త పోరు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఇప్పటివరకు సంపూర్ణ మెజార్టీ సాధించలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత పెట్టుకొన్న పొత్తులు, స్వతంత్రులపై వల, ఇతర పార్టీల నుంచి ఫిరాయింపుల్ని ప్రోత్సహించడం వంటి వాటితో ప్రభుత్వాలు నడిపింది. దీనికి ప్రధాన కారణం వొక్కలిగ ప్రాబల్య ప్రాంతమైన పాత మైసూరులో పాగా వెయ్యలేకపోవడమే.ఈ సారి ఎన్నికల్లోనైనా పాత మైసూరులో పట్టు బిగించి సంపూర్ణ మెజార్టీ సాధించాలన్న లక్ష్యంతో బీజేపీ విపక్షాలతో అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధపడడంతో ఈ ప్రాంతం కొత్త పోరాటాలకు వేదికగా మారింది.

- కన్నడ ఆత్మగౌరవ నినాదంతో పట్టునిలుపుకునే వ్యూహంలో జేడీ(ఎస్)
- వొక్కలిగ నేతల్ని ఆకర్షించి బలం పెంచుకుంటున్న బీజేపీ
- శివకుమార్, సిద్దరామయ్యలపైనే కాంగ్రెస్ ఆశలు
- కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పాత మైసూర్‌పైనే అందరి దృష్టి


పాత మైసూర్

రామనగరం, మాండ్య, మైసూరు, చామరాజనగర్, కొడగు, కోలార్, తుమకూరు, బెంగళూరు రూరల్, హసన్, కోలార్, చిక్కబళ్లాపూర్
ప్రాబల్య కులం: వొక్కలిగ (రాష్ట్ర జనాభాలో 15%)
అసెంబ్లీ సీట్లు – 66

కాంగ్రెస్‌కు కలిసొస్తుందా..?

ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండే పాత మైసూరు ప్రాంతం జేడీ (ఎస్) వచ్చాక క్రమంగా పట్టు కోల్పోతూ వస్తోంది. ఈ ప్రాంత రాజకీయాలను శాసిస్తున్న వొక్కలిగ సామాజిక వర్గీయులు మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడను తమకు తండ్రిలా భావిస్తారు. గత ఎన్నికల్లో కూడా ఓల్డ్ మైసూర్ ప్రాంతంలో 66 స్థానాలకు గాను 30 సీట్లు చేజిక్కించుకొని జేడీ(ఎస్) ముందు వరసలో ఉంది. తక్కువ సీట్లు వచ్చినప్పటికీ కింగ్ మేకర్‌గా ఒక పార్టీ చక్రం తిప్పి అధికార అందలాన్ని అందుకుంటుందని పాత మైసూర్‌లో వొక్కలిగలు తమ పొలిటికల్ పవర్ చూపించారు. 224 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో పాత మైసూరు, బెంగళూరు అర్బన్ కలిపి 89 స్థానాలు ఉన్నాయి. 1983 సంవత్సరం వరకు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభ వెలిగిపోయింది. జనతా పార్టీ మూలస్థంభాల్లో ఒకరైన మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ వొక్కలిగ సామాజిక వర్గానికి చెందినవారు. తొలిసారిగా రాష్ట్రంలో కాంగ్రెస్‌యేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత సాధించారు. 1999లో దేవెగౌడ జనతా పార్టీ నుంచి బయటకి వచ్చి జేడీ(సెక్యులర్–ఎస్) స్థాపించిన తర్వాత పోటీ పడలేక క్రమక్రమంగా కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతూ వస్తోంది. వొక్కలిగ సామాజిక వర్గీయులు రాజకీయ ప్రయోగాల్ని కూడా ఇష్టపడరు. 2005 సంవత్సరంలో అప్పట్లో జేడీ(ఎస్) నాయకుడిగా ఉన్న కురుబ వర్గానికి చెందిన నాయకుడు సిద్దరామయ్య మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు, దళితులతో ''అహిందా'' అనే కొత్త సామాజిక సమీకరణకు తెరతీశారు. వొక్కలిగ ఓట్లను దూరం చేసుకోవడం ఇష్టం లేని జేడీ(ఎస్) ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తే కాంగ్రెస్‌లో చేరారు. 2018లో సిద్దరామయ్య తన సొంత నియోజకవర్గమైన చాముండేశ్వరిలో వొక్కలిగ ఓట్లు పడకపోవడంతో ఓటమి పాలయ్యారు. 66 స్థానాలున్న పాత మైసూరు ప్రాంతంలో 2013 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 26 సీట్లు వస్తే 2018 నాటికి ఆరు స్థానాలు కోల్పోయి 20 స్థానాలకు పరిమితమైంది. దీంతో వ్యూహాలు మార్చుకొని వొక్కలిగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు డి.కె. శివకుమార్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించింది. జేడీ(ఎస్) నుంచి ఎస్. శ్రీనివాస్, శ్రీనివాస గౌడ, శివలింగ గౌడ గత నెలలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో ప్రధాన నాయకులు శివకుమార్, సిద్దరామయ్యలు ఈ ప్రాంతానికి చెందినవారే కావడం పార్టీకి కలిసొచ్చేఅంశం.

2018 ఎన్నికలు		2013 ఎన్నికలు	
జేడీ(ఎస్)	30	జేడీ (ఎస్)	26
కాంగ్రెస్	20	కాంగ్రెస్	26
బీజేపీ	15	బీజేపీ	8
బీఎస్పీ	1	ఇతరులు	6



మైసూరు ప్రాంతంలో పట్టు సాధించాలంటే వొక్కలిగల మనసు గెలుచుకోవడం మినహా మార్గం లేదు. రాష్ట్రంలో లింగాయత్‌ల తర్వాత అత్యధికంగా 15%జనాభా ఉన్న వొక్కలిగ ఓట్లు ఇప్పటివరకు జేడీ(ఎస్), కాంగ్రెస్ పంచుకుంటూ ఉన్నాయి.1906 సంవత్సరంలో

వొక్కలిగ సంఘ్

మొట్టమొదటి సారిగా వొక్కలిగ సంఘ్‌ను ఏర్పాటు చేశారు. మాండ్యలో ఉన్న ఒకే ఒక్క వొక్కలిగ మఠం (ఆదిచుంచనగిరి మఠ్) సామాజిక వర్గాన్ని ఒకటి చేసింది. బాగా చదువుకోవడం మొదలు పెట్టిన వారు క్రమక్రమంగా కర్ణాటకలో రాజకీయంగా బలమైన శక్తిగా ఎదిగారు. అసెంబ్లీలో నాలుగో వంతు మంది ప్రజాప్రతినిధులు వొక్కలిగ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఉప ఎన్నికల గెలుపుతో పెరుగుతున్న బీజేపీ పట్టు

పాత మైసూరు ప్రాంతానికి చెందిన బలమైన నాయకుల్ని ఆపరేషన్ కమల్ పేరుతో తమ వైపు లాక్కొని బీజేపీ పట్టు పెంచుకుంటోంది. డి. సుధాకర్, కె.సి.నారాయణ గౌడ, హెచ్‌టీ సోమశేఖర్, బైరతి బసవరాజ్, వి. గోపాలయ్య వంటి వారు బసవరాజ్ బొమ్మై కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. యడ్డియూరప్ప నేతృత్వంలో పార్టీ ఫిరాయించిన 15 మంది నాయకుల్లో 12 మంది బీజేపీ టికెట్‌పై ఉప ఎన్నికల్లో నెగ్గారు. ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఆత్మవిశ్వాసంతో ఎలాగైనా వొక్కలిగ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి బీజేపీ వ్యూహరచన మొదలు పెట్టింది. అందులో భాగంగానే ముస్లింలకున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేసి వొక్కలిగ, లింగాయత్‌లకు రెండేసి శాతం చొప్పున కట్టబెట్టింది. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు ఈ ప్రాంతంలోనే అధికంగా ర్యాలీలు నిర్వహిస్తూ కాంగ్రెస్, జేడీ(ఎస్) కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. వొక్కలిగ ఆత్మనినాదం పేరుతో ఆ సామాజిక వర్గం నాయకుడు కెంపె గౌడ కంచు విగ్రహాన్ని బెంగళూరు విమానాశ్రయం సమీపంలో మోదీ ఆవిష్కరించారు. ముస్లిం పాలకుడు టిప్పు సుల్తాన్‌ను చంపిన వొక్కలిగ సైనికులైన ఉరిగౌడ, నంజెగౌడలను హీరోలుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో వొక్కలిగల మద్దతు లభించే అవకాశాలున్నాయి.

పట్టు నిలుపుకునే వ్యూహంలో జేడీ (ఎస్)

రెండు దశాబ్దాలుగా పాత మైసూరులో పట్టు కొనసాగిస్తూ వస్తున్న జేడీ(ఎస్) దానిని నిలుపుకోవడానికి వ్యూహాలు రచిస్తోంది. వొక్కలిగలు తమకు పెద్ద దిక్కుగా భావించే దేవగౌడ వృద్ధాప్యంతో, అనారోగ్య సమస్యలతో ప్రచారానికి రాలేకపోతున్నారు. దేవెగౌడ కుమారుడు కుమారస్వామి అంతా తానై పార్టీ భారాన్ని మోస్తున్నప్పటికీ కుటుంబ పార్టీ ముద్ర, వలసలు ఊపిరాడనివ్వకుండా చేస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తుమకూరు స్థానం నుంచి స్వయంగా ఓటమిపాలైన దేవెగౌడ ఇంటికే పరిమితమయ్యారు. కులపరమైన సెంటిమెంట్‌లను రెచ్చగొట్టి ఎన్నికల్లో తమకి అనుకూలంగా మార్చుకోవడంలో తలపండిన దేవెగౌడ పార్టీ ఎన్నికల ప్రచారం పంచరత్న సభకి వీల్‌చైర్‌లో రావడంతో జనం పోటెత్తారు. వొక్కలిగలలో వివిధ ఉపకులాల్లో కూడా దేవెగౌడకు ఆదరణ ఎక్కువగా ఉంది. కన్నడ ఆత్మగౌరవ నినాదంతో జాతీయ పార్టీలను అక్కున చేర్చుకోవద్దంటూ ప్రచారం చేస్తున్న జేడీ(ఎస్) ఈ సారి ఎన్నికల్లో కూడా పాత మైసూరులో 25 నుంచి 35 స్థానాలు గెలుచుకొని సత్తా చాటుతుందని ఎన్నికల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఫైటర్ జెట్‌లో రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

తేజ్‌పూర్(అస్సాం): భారత రాష్ట్రపతి, రక్షణ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము మొట్టమొదటిసారిగా శనివారం యుద్ధ విమానంలో ప్రయాణించారు. అస్సాంలోని తేజ్‌పూర్ భారత వైమానిక దళ స్థావరం నుంచి సుఖోయ్–30ఎంకేఐ రకం విమానంలో ఆమె ప్రయాణం అరగంటసేపు సాగింది. 106వ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ తివారీ ఆ విమానాన్ని నడిపారు. ఫ్లయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి విమానం ఎక్కబోయే ముందుగా హంగార్ వద్ద వేచి ఉన్న జర్నలిస్టుల వైపు చేతులు ఊపారు. కాక్‌పిట్‌లో కూర్చున్న రాష్ట్రపతికి మహిళా అధికారి ఒకరు హెల్మెట్ తొడిగి, అవసరమైన సాంకేతికపరమైన ఇతర జాగ్రత్తలు పూర్తి చేశారు. విమానం సముద్రమట్టానికి 2 కిలోమీటర్ల ఎత్తులో గంటకు 800 కిలోమీటర్ల వేగంతో బ్రహ్మపుత్ర లోయమీదుగా ప్రయాణించింది. ప్రయాణం చాలా మంచిగా సాగిందని అనంతరం ఆమె మీడియాతో అన్నారు. విమానం వద్ద పైలట్, ఇతర అధికారులతో ఫొటోలు దిగారు. రాష్ట్రపతి ప్రస్తుతం అస్సాంలో పర్యటిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్ తమదేనంటూ చైనా వివాదం సృష్టిస్తున్న సమయంలో సరిహద్దు రాష్ట్రం అస్సాంలో ఆమె పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ముర్ము ఈ ఏడాది మార్చిలో దేశయంగా తయారైన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారని రాష్ట్రపతి భవన్ గుర్తు చేసింది.

సేవ చేయండి.. పేరొస్తుందని చూడకండి

సంఘ్ కార్యకర్తలతో భగవత్

జైపూర్: సమాజంలో పేరు రావాలనే ఉద్దేశంతోకాకుండా ఎలాంటివి ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేయండని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సూచించారు. రాజస్తాన్‌లోని జామ్డోలీలో జరుగుతున్న సేవా సంఘ్‌లో 'రాష్ట్రీయ సేవా భారతి' ప్రతినిధులు, సంఘ్ కార్యకర్తలను ఉద్దేశిస్తూ భగవత్ ఉపన్యసించారు. ' వ్యవస్థీకృతమైన శక్తులు ఎల్లప్పుడూ ఘన విజయాలను సొంతం చేసుకుంటాయి. విశ్వమానవాళి శ్రేయస్సు కోసం నిశ్శబ్దంగా సేవచేసే కార్యకర్తలం మనం. నిస్వార్థ సేవ అలవాటు చేసుకోండి. మనల్ని ఇంకెవరో పొగడాల్సిన అవసరం లేదు. పేరు ప్రఖ్యాతలపైకి దృష్టిని పోనివ్వకండి. సామాజిక సేవ చేస్తే పేరు అదే వస్తుంది. అంతమాత్రానికే దానిపై ధ్యాస పెట్టొద్దు. అహం మీకు అవరోధంగా మారొద్దు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసేటపుడు హుందాగా ఉండాలి. మనమేం గొప్ప పని చేయడంలేదు. సమాజం కోసం మన బాధ్యత మనం నిర్వర్తిస్తున్నాం' అని అన్నారు.

బీజేపీలోకి సి.రాజగోపాలచారి ముని మనవడు



న్యూఢిల్లీ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ చిట్టచివరి గవర్నర్ జనరల్ అయిన సి.రాజగోపాలాచారి ముని మనవడు సీఆర్ కేశవన్ శనివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దక్షిణభారతంలో మరింతగా పుంజుకునేందుకు కృషిచేస్తున్న పార్టీలోకి నేతలు చేరుతుండటం బీజేపీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. కేంద్ర మంత్రి వీకే సింగ్, బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి అనిల్ బలూనీల నేతృత్వంలో ఆయన బీజేపీలో చేరారు. ' ప్రజామోదంతో పాలిస్తూ అవినీతిరహిత, సమ్మిళిత ప్రభుత్వాన్ని ముందుండి నడిపిస్తున్న ప్రధాని మోదీపై గౌరవంతో పార్టీలో చేరాను' అని బీజేపీలోకి వచ్చిన సందర్భంగా కేశవన్ వ్యాఖ్యానించాను. తమిళనాడుకు చెందిన కేశవన్ తొలినాళ్లలో కాంగ్రెస్‌లో కొనసాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ను వీకేసింగ్ పరోక్షంగా విమర్శించారు. ' సి.రాజగోపాలాచారి దేశం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కానీ స్వాతంత్ర్యం వచ్చాక ఆయన చేసిన త్యాగాలు మరుగునపడేలా, చరిత్ర గర్భంలో కలిసిపోయేలా కొందరు కుట్ర పన్నారు. దేశం కోసం తాము మాత్రమే కష్టపడ్డామని కేవలం 'ఒక్క కుటుంబం' మాత్రం ప్రకటించుకుంది' అంటూ గాంధీల కుటుంబాన్ని పరోక్షంగా విమర్శించారు. తమిళనాడులో కేశవన్ బీజేపీ వాణిని గట్టిగా వినిపిస్తారన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీలో చేరుతున్న నేతల సంఖ్య పెరుగుతోందని చెప్పారు.

చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో మరో కొత్త టర్మినల్

- రూ.1,260 కోట్ల టర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- చెన్నై– కోయంబత్తూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం షురూ



నూతన టెర్మినల్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో తమిళనాడు గవర్నర్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్ తదితరులు

చెన్నై: చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.1,260 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ భవంతి(ఫేజ్–1)ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా అద్భుత రీతిలో ఈ టర్మినల్‌కు తుదిరూపునిచ్చారు. ' సంవత్సరానికి 2.3 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యమున్న ఎయిర్‌పోర్ట్ నూతన టర్మినల్ ఏర్పాటుతో ఇక మీదట ప్రతి సంవత్సరం మూడు కోట్ల మంది ప్రయాణికుల రాకపోకల సామర్థ్యాన్ని సంతరించుకుంటుంది' అని ప్రభుత్వం పేర్కొంది. తమిళనాడు సంప్రదాయాల్లో ఒకటైన కొల్లం(రంగోళీ), విశేష ప్రాచుర్యం పొందిన పురాతన ఆలయాలు, భరతనాట్యం, రాష్ట్రంలోని ప్రకృతి సోయగాలు, వారసత్వంగా వస్తున్న స్థానిక చీరలు ఇలా తమిళనాడుకే ప్రత్యేకమైన విశిష్టతల మేళవింపుగా భిన్న డిజైన్లతో నూతన టర్మినల్‌ను సర్వాంగ సుందరంగా నిర్మించారు. నూతన టర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీతోపాటు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు. దీంతోపాటు ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో చెన్నై–కోయంబత్తూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. 'అద్భుత నగరాలకు అనుసంధానించిన వందేభారత్‌కు కృతజ్ఞతలు' అని ఈ సందర్భంగా మోదీ ట్వీట్‌చేశారు. కొత్త రైలురాకతో రెండు నగరాల మధ్య ప్రయాణకాలం గంటకుపైగా తగ్గనుంది. రాష్ట్ర రాజధాని, పారిశ్రామిక పట్టణం మధ్య ప్రయాణించే అత్యంత వేగవంతమైన రైలు ఇదే కావడం విశేషం. సేలం, ఈరోడ్, తిరుపూర్‌లలోనూ ఈ రైలు ఆగుతుంది. బుధవారం మినహా అన్ని వారాల్లో ఈ రైలు రాకపోకలు కొనసాగుతాయి.

వివేకానంద హౌజ్‌ను సందర్శించిన మోదీ

చెన్నై పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ నగరంలోని వివేకానంద హౌజ్‌ను దర్శించారు. 1897లో స్వామి వివేకానంద ఈ భవంతిలోనే తొమ్మిదిరోజులు బస చేశారు. రామకృష్ణ మఠ్ 125వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో మోదీ మాట్లాడారు. ' రామకృష్ణమఠ్ అంటే నాకెంతో గౌరవం. నా జీవితంలో ఈ మఠం అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించింది. పాశ్చాత్య దేశాలకు పయనంకాకముందు వివేకానందుడు బసచేసిన ఈ భవంతిని దర్శించడం నాకు దక్కిన ఒక మంచి అవకాశం. ఇక్కడ ధ్యానం చేయడం ప్రత్యేకమైన అనుభవం. ఇది నాకెంతో ప్రేరణను, కొండంత బలాన్ని ఇస్తోంది. ఆధునిక సాంకేతికత సాయంతో పురాతనమైన నాటి గొప్ప ఆలోచనలు నేడు ముందు తరాలకు అందుతుండటం చాలా సంతోషదాయకం' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి మోదీ ఘన నివాళులర్పించారు.

దళిత మహిళపై రేప్.. సజీవదహనం

జైపూర్: రాజస్తాన్‌లో ఘోరం జరిగింది. ఓ దుర్మార్గుడు దళిత మహిళపై అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమెకు నిప్పంటించాడు. తీవ్ర గాయాలపాలైన బాధితురాలు ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. బార్మెర్ జిల్లాకు చెందిన దళిత మహిళ(30) ఈ నెల 6న రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన షకూర్‌ఖాన్ అనే వ్యక్తి బలవంతంగా లోపలికి ప్రవేశించాడు. ఆమెపై లైంగికదాడికి పాల్పడిన అనంతరం యాసిడ్ వంటి ద్రావకాన్ని ఒంటిపై పోసి, నిప్పంటించి పరారయ్యాడు. 50 శాతం గాయాలపాలైన బాధితురాలు జోథ్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి చనిపోయారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు నిందితుడు ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

చెత్త బట్టల్లో శూర్పణఖల్లా ఉంటారు


మహిళల వస్త్రధారణపై నోరు పారేసుకున్న బీజేపీ నేత కైలాష్ విజయ్‌వర్గియా



ఇండోర్: అమ్మాయిల వస్త్రధారణపై బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గియా నోరు పారేసుకున్నారు. చెత్తగా బట్టలు వేసుకునే వారంతా శూర్పణఖల్లా ఉంటారని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, విపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. దేశంలోని ప్రతీ మహిళని కైలాస్ అవమానించాడని విరుచుకుపడుతున్నాయి. 'నేను రాత్రి పూట ఇంటికి వెళుతున్నప్పుడు చూస్తాను. యువతులు పరమ చెత్త బట్టల్లో కనిపిస్తున్నారు. అప్పుడే కారు దిగి అయిదారు సార్లు వారిని ఎడాపెడా కొట్టి హుందాగా ఉండండని చెప్పాలనిపిస్తుంది. మన దేశంలో మహిళల్ని దేవతలుగా కొలుస్తాం. వారు ఇప్పుడు శూర్పణఖల్లా కనిపిస్తున్నారు. దేవుడు మీకు అందమైన శరీరాన్ని ఇచ్చాడు. దానికి తగ్గట్టుగా వస్త్రధారణ ఉండాలి. కనీసం మీ పిల్లలకైనా మన సంస్కృతి, సంప్రదాయాలు నేర్పండి' అని కైలాష్ అన్న వీడియో సామాజిక మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'మహిళలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఏం తినాలి, ఎవరిని కలవాలి వంటివన్నీ చెప్పడానికి మనం తాలిబన్ల పాలనలో ఉన్నామా?' అని అఖిల భారత మహిళా కాంగ్రెస్ చీఫ్ నెట్టా డిసౌజా ప్రశ్నించారు.

తైవాన్‌పై మళ్లీ చైనా ఆగ్రహజ్వాల

యుద్ధనౌకలు, విమానాలను మోహరించిన డ్రాగన్



తైవాన్ జలాలపై చైనా యుద్ధవిమానాలు

బీజింగ్: తైవాన్ అధ్యక్షురాలు త్సాయి ఇంగ్ వెన్ అమెరికాలో పర్యటించడాన్ని సహించని చైనా ఆగ్రహంతో రగిలిపోతోంది. ఎనిమిది యుద్ధనౌకలు, 71 యుద్ధవిమానాలను మోహరించి తైవాన్ సముద్రజల్లాల్లో ఉద్రిక్తత ను మరింత పెంచింది. తమ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించడంతో అక్కసుతో చైనా ఇలాంటి బెదిరింపు చర్యలకు దిగుతోందని తైవాన్ ప్రభుత్వం వ్యాఖ్యానించింది. 45 యుద్ధవిమానాలు 'మిడిల్‌లైన్'ను దాటి మరీ తమ ప్రాదేశిక జలాలపై చక్కర్లు కొడుతున్నాయని తైవాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'యుద్ధ సన్నద్ధత గస్తీ' మాటున మూడ్రోజులపాటు నౌకాదళ సంపత్తిని చైనా రంగంలోకి దించింది. అమెరికా పర్యటనలో భాగంగా తైవాన్ అధ్యక్షురాలు త్సాయి గురువారం కాలిఫోర్నియాలో అమెరికా పార్లమెంట్ ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీతో భేటీ అయ్యారు. దీంతో కోపం తెచ్చుకున్న చైనా పలు అమెరికన్ సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది.

ఉత్తరకొరియా మళ్లీ అణ్వస్త్ర డ్రోన్ పరీక్ష

సియోల్: అణుధార్మిక సునామీని సృష్టించగల అండర్‌వాటర్ డ్రోన్‌ను మరోసారి విజయవంతంగా పరీక్షించినట్లు ఉత్తరకొరియా తెలిపింది. ఈ కొత్త రకం డ్రోన్ హెయిల్–2ను శుక్రవారం తీర నగరం టంచోన్ వద్ద సముద్ర జలాల్లో ప్రయోగించినట్లు వెల్లడించింది. నీటి అడుగున ఇది 71 గంటలకు పైగా ప్రయాణించి నిర్దేశిత లక్ష్యాన్ని ఛేదించిందని తెలిపింది. వెయ్యి కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను హెయిల్–2 తుత్తునియలు చేయగలదని అధికార వార్తా సంస్థ కేసీఎన్ఏ పేర్కొంది.

కర్ణాటకలో ఎన్నికల వేళ తనిఖీలు.. రూ.4.75 కోట్ల నగదు పట్టివేత


బొమ్మనహళ్లి: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో విస్తృతంగా సాగుతున్న తనిఖీల్లో ఒకేసారి భారీఎత్తున నగదు పట్టుబడింది. బెంగళూరు నగర జిల్లా పరిధిలోని ఆనేకల్ నియోజకవర్గం వీరసంద్ర చెక్‌పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం ఎన్నికల స్క్వాడ్ తనిఖీలలో రూ.4 కోట్ల 75 లక్షల నగదు లభించింది. ప్రైవేటు కంపెనీలకు చెందిన మూడు వాహనాలను తనిఖీ చేయగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. నగదును తరలిస్తున్నవారి వద్ద ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఐటీ అధికారులకు సమాచారమిచ్చామన్నారు. దావణగెరె తాలూకా హెబ్బాల చెక్‌పోస్టు వద్ద ఎన్నికల సిబ్బంది తనిఖీల్లో బీఎండబ్ల్యూ కారులో తరలిస్తున్న రూ.39 లక్షల విలువైన 66 కేజీల వెండి పాత్రలు లభించాయి. చెన్నై నుంచి ముంబైకి వీటిని తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ కారు దివంగత ప్రముఖ నటి శ్రీదేవి భర్త, బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్‌కి చెందినదిగా భావిస్తున్నారు. కారును, వస్తువులను సీజ్ చేసి విచారణ చేపట్టారు.



స్వాధీనం చేసుకున్న నగదు

జేపీసీ కంటే కోర్టు కమిటీ అత్యుత్తమం

హిండెన్‌బర్గ్– అదానీ ఉదంతంపై శరద్ పవార్ వ్యాఖ్య



ముంబై: కుబేరుడు గౌతమ్ అదానీ షేర్ల కొనుగోలు వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) వేయాలంటూ కొద్దిరోజులుగా విపక్ష పార్టీలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్న వేళ ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ భిన్నమైన వాదన చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ముంబైలో మీడియాతో మాట్లాడారు. 'విపక్షాల జేపీసీ డిమాండ్‌తో నేను పూర్తిగా విభేదించడం లేదు. కానీ జేపీసీ కంటే సర్వోన్నత న్యాయస్థానం కమిటీ ఈ వివాదాన్ని మరింత అర్థవంతంగా, ప్రభావవంతంగా పరిష్కరించగలదని భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. 'గతంలో కొన్ని జేపీసీలకు అధ్యక్షత వహించిన అనుభవం నాకుంది. అదానీ–హిండెన్‌బర్గ్ ఉదంతంలో ఒకవేళ జేపీసీ వేస్తే అందులో 21 మంది సభ్యులుంటారు. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా 15 సభ్యత్వాలు అధికార పార్టీకే దక్కుతాయి. ఇక మిగిలిన ఆరుగురే విపక్షాలకు చెందిన వారు ఉంటారు. ఇది ప్యానెల్ పనితీరుపై అనుమానాలు రేకెత్తించే అవకాశం ఉంది. జేపీసీ ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకించట్లేను. దాని కంటే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తుల ప్యానెల్ ప్రభావవంతంగా పనిచేయగలదు. నిర్ణీత కాలావధిలో నివేదించగలదు' అని పవార్ అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఒక జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదానీ సంస్థకు పవార్ మద్దతిస్తూ హిండెన్‌బర్గ్‌ను విమర్శించడం గమనార్హం. 'అదానీ గ్రూప్‌పై అమెరికా కేంద్రంగా పనిచేసే చరిత్రలేని ఏదో సంస్థ మాట్లాడితే దానికి ఎంత విలువ ఇవ్వాలో మనం నిర్ణయించుకోవాలి. ఇలాంటి ప్రకటనలు, నివేదికలు గతంలోనూ పలు సందర్భాల్లో వచ్చాయి. ఇలాంటి వాటి కారణంగా తాజాగా పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. దీనికి అనవసర ప్రాధాన్యం ఇచ్చాం. నిరుద్యోగం, పెరిగిన ధరలు, రైతు సమస్యలు ఇలా దేశంలో ఎన్నో సమస్యలున్నాయి. వాటిని వదిలేసి ఇలా అప్రధాన అంశాలను పట్టించుకుంటే ఇవి దేశ ఆర్థికవ్యవస్థపైనా ప్రభావం చూపుతున్నాయి. వీటిని చూస్తుంటే కావాలనే ఏదో లక్ష్యంగా చేసుకుని ఈ తరహా అంశాలను లేవనెత్తుతున్నారు అనిపిస్తోంది ' అని పవార్ వ్యాఖ్యానించారు. జేపీసీ పట్ల పవార్ విముఖత వ్యక్తంచేయడంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ స్పందించారు. ' ఈ అంశంలో 19 భావసారూప్య పార్టీలు ఒకే డిమాండ్‌తో ముందుకెళ్తున్నాయి. అయితే ఎన్సీపీకి సొంత అభిప్రాయాలు ఉండొచ్చు' అని అన్నారు. పవార్ అభిప్రాయం మహారాష్ట్రలో, దేశంలో విపక్షాల ఐక్యతకు బీటలు పడేలా చేయలేదని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ స్పష్టంచేశారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 9 । ఏప్రిల్ । 2023



రామలింగేశ్వరుడి సేవలో గవర్నర్
కీసర: కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి వారికి శనివారం గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



హైదరాబాద్‌తో ప్రత్యేక అనుబంధం
నగరంలోని ఎల్‌బీ స్టేడియం వేదికగా బాలీవుడ్, టాలీవుడ్ సినీ గీతాలతో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ అర్మాన్ మాలిక్ అలరించారు.

-8లో

నేడు టైమ్ స్కాలర్‌షిప్ పరీక్ష
సాక్షి, సిటీబ్యూరో: ట్రంఫాంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ (టీఐఎమ్ఈ) ఆధ్వర్యంలో క్యాట్ (సీఏటీ) పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్కాలర్‌షిప్ కోసం టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఆదివారం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఒక గంట కాల వ్యవధి కలిగిన ఈ ఆన్‌లైన్ పరీక్ష ఉదయం 10 గంటలకు, సా.6గంటలకు 2 భాగాలుగా జరుగుందని వివరించారు. పేర్ల నమోదు కోసం సంప్రదించాల్సిన వెబ్‌సైట్ www.time4education.com



పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభలో కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు



పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా మంత్రాలు పఠిస్తున్న వేద పాఠశాల విద్యార్థులు



న్యూస్‌రీల్

18న వరల్డ్ హెరిటేజ్ డే సంబరాలు

- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బంజారాహిల్స్: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు, స్మారక చిహ్నాల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, వాటి పరిరక్షణ, రక్షణను ప్రోత్సహించడంలో భాగంగా ఏటా ఏప్రిల్ 18న వరల్డ్ హెరిటేజ్ డే నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా పర్యాటక శాఖా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో శిల్పం, వర్ణం, కృష్ణం సెలబ్రేటింగ్ ది హెరిటేజ్ ఆఫ్ రామప్ప పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రేక్షకులను అలరించేందుకు మ్యూజిక్ డైరెక్టర్ థమన్, శివమణి, కార్తీక్, నవీన్‌తో పాటు ఇతర కళాకారులు కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వాసవి గ్రూప్ చైర్మన్, ఎండీ యర్రం విజయ్‌కుమార్, డైరెక్టర్ అభిషేక్ చందా, సౌమ్యా చందా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ స్పృహ కోసం సన్ పెడల్ రైడ్



సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐఐటీ పూర్వ విద్యార్థి ముంబైకి చెందిన గిన్నిస్ రికార్డ్ విజేత సుశీల్‌రెడ్డి అన్నారు. ప్రముఖ విద్యారంగ సేవా సంస్థ కాలేజ్ దేఖో నిర్వహిస్తున్న సన్ పెడల్ రైడ్ (కశ్మీర్ నుంచి కన్యాకుమారి) సుదీర్ఘయాత్రలో భాగంగా సౌరశక్తితో నడిచే వాహనంపై ప్రయాణిస్తూ ఆయన నగరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజ్ దేఖో సీఈఓ రుచిర్ అరోరా మాట్లాడుతూ సుశీల్ యాత్ర గత నెల 13న ప్రారంభమైందని, నగర పర్యటన తర్వాత నాసిక్‌కు చేరుకుంటుందన్నారు.

హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ బ్రోచర్ ఆవిష్కరణ



మాదాపూర్: మాదాపూర్‌లోని నోవోటెల్‌లో శనివారం హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ బ్రోచర్‌ను నిహారిక కొణిదెల పలువురు మోడల్స్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 14, 15, 16వ తేదీలలో నిర్వహించనున్న హైలైఫ్ జ్యువెల్ ఎగ్జిబిషన్‌లో వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక డిజైన్‌లు టాప్ జ్యులరీ డిజైనర్స్ తయారు చేసిన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు.

ఆలౌట్ లిక్విడ్ తాగి బాలుడి మృతి



అబ్బు జాకీర్ (ఫైల్)

మియాపూర్: దోమల నివారణకు వినియోగించే ఆలౌట్ లిక్విడ్‌ను తాగిన ఏడాదిన్నర బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కోయిర్ గ్రామానికి చెందిన ఎండీ జుబేర్, పర్వీనా బేగం దంపతులు శేరిలింగంపల్లిలోని తారానగర్‌లో నివాసముంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు. జుబేర్ డ్రైవర్ పని చేస్తున్నారు. శుక్రవారం ఉదయం జుబేర్ విధులకు వెళ్లగా.. పర్వీనాబేగం ఇంటి పనుల్లో నిమగ్నమైంది. ఏడాదిన్నర బాలుడు అబ్బు జాకీర్ ఇంట్లో ఆడుకుంటూ దోమల నివారణకు వాడే ఆలౌట్ లిక్విడ్‌ను తాగాడు. కొద్దిసేపు తర్వాత బాలుడు ఏడుస్తుండటంతో పర్వీనాబేగం వెళ్లి పరిశీలించగా జాకీర్ నోట్లోంచి లిక్విడ్ వాసన వచ్చింది. చికిత్స నిమిత్తం నిలోఫర్‌కు తరలించారు. అక్కడ శుక్రవారం అర్ధరాత్రి జాకీర్ మృతిచెందాడు. బాలుడి తండ్రి జుబేర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

గ్రేటర్ బీజేపీలో మోదీ జోష్



నగరానికి వచ్చిన ప్రధాని మోదీ

- సీఎం కేసీఆర్ కుటుంబమే లక్ష్యంగా..
- బీఆర్‌ఎస్‌పై పరోక్ష విమర్శనాస్త్రాలు
- కమలం శ్రేణుల్లో నూతనోత్సాహం

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ బీజేపీలో ప్రధాని నరేంద్ర మోదీ జోష్ నింపారు. ప్రత్యక్షంగా ఎవరి పేర్లు ప్రస్తావించకుండా పరోక్షంగా అధికార బీఆర్‌ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. సీఎం కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్‌గా ఆయన చేసిన ప్రసంగం గ్రేటర్ పార్టీ శ్రేణులకు ఓ టానిక్‌లా ఉపయోగపడింది. అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై.. పరేడ్ గ్రౌండ్‌ను మోదీ నామస్మరణతో హోరెత్తించారు.

గందరగోళం.. వాగ్వాదం..

సభకు హాజరయ్యేందుకు బీజేపీ నేతలు పాసులతో రాగా.. అప్పటికే వీఐపీ బ్యారక్ పార్టీ ప్రముఖులతో పూర్తిగా నిండిపోయాయి. ఒకే సమయంలో పెద్ద సంఖ్యలో తరలి రావడం, పాసులతో వచ్చిన వారిని కూడా పోలీసులు పూర్తిగా చెక్ చేసి లోనికి అనుమతించడంతో గేటు వద్ద స్వల్ప తొక్కిసలాట చోటు చేసుకుంది. లోనికి బలవంతంగా తోసుకుని వచ్చేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. పలువురు కార్యకర్తలు ముఖాలకు మోదీ మాస్కులు ధరించగా, మరికొంత మంది మోదీ దేవుడు అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం గమనార్హం.



వందే భారత్‌లో విద్యార్థినుల ఆనంద హేల



పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ సభలో శంఖం ఊదుతున్న బీజేపీ కార్యకర్త

5.30 గంటలు ట్రాఫిక్ నరకం



సికింద్రాబాద్ పరిసరాల్లో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాహనదారులకు చుక్కలు కనిపించాయి. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నగరంలో పర్యటించారు. బేగంపేట, సికింద్రాబాద్ మార్గాల్లో నగర పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆయా ప్రాంతాల చుట్టూ 2 కి.మీ. పరిధిలో రహదారులు, ఫ్లై ఓవర్లను నిర్బంధించి, ట్రాఫిక్‌ను మళ్లించారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు కిలోమీటర్ల మేర రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వందే భారత్ రైలు ప్రారంభం సందర్భంగా సికింద్రాబాద్ స్టేషన్‌లో సందడి



మోదీకి శ్రీవారి ప్రతిమను అందజేస్తున్న కిషన్‌రెడ్డి

మరో 41 కిలో మీటర్లు..

నగరంలో పెరిగిన ఎంఎంటీఎస్ కనెక్టివిటీ

- కొత్తగా 13 ఎంఎంటీఎస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని
- సికింద్రాబాద్- మేడ్చల్, ఫలక్‌నుమా -ఉందానగర్‌ల మధ్య విస్తరణ

సాక్షి, సిటీబ్యూరో: ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్లు ఎట్టకేలకు పట్టాలెక్కాయి. ప్రధాని నరేంద్రమోదీ శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ నుంచి 13 ఎంఎంటీఎస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. రెండో దశలో భాగంగా కొత్తగా విస్తరించిన మేడ్చల్-బొల్లారం- సికింద్రాబాద్, ఫలక్‌నుమా- ఉందానగర్ రూట్‌లలో ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఇప్పటి వరకు సుమారు 44 కిలోమీటర్ల వరకు నగరంలో ఎంఎంటీఎస్ కనెక్టివిటీ ఉండగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన మార్గాలతో మరో 41 కిలోమీటర్ల వరకు ఎంఎంటీఎస్ సేవలు విస్తరించాయి. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వరకు 28 కి.మీ మార్గంలో ఎంఎంటీఎస్‌లు పరుగులు తీస్తాయి. ఫలక్‌నుమా నుంచి ఉందానగర్ వరకు 13 కి.మీ వరకు ఎంఎంటీఎస్ రైళ్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా గతంలోనే నిర్మించిన లింగంపల్లి- రామచంద్రాపురం వరకు మరో 6 కి.మీ రూట్‌లో గతేడాది నుంచే రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా సికింద్రాబాద్- ఘట్‌కేసర్, మౌలాలీ-సనత్‌నగర్ మార్గాలు వినియోగంలోకి రావాల్సి ఉంది. ఉందానగర్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు కొత్తగా 6 కి.మీ నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ వాయిదా పడింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి యాదాద్రి వరకు కూడా ఎంఎంటీఎస్ రెండో దశను విస్తరించాలనే ప్రతిపాదన పెండింగ్‌లోనే ఉంది.

36 నెలల్లో సికింద్రాబాద్ పునరభివృద్ధి..
విమానాశ్రయం తరహాలో అధునాతన హంగులతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరభివృద్ధి ప్రాజెక్టును మూడు దశల్లో 36 నెలల్లో పూర్తి చేయాలని దక్షిణమధ్యరైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. సుమారు రూ.720 కోట్ల వ్యయంతో దీనిని చేపట్టిన సంగతి తెలిసిందే. రాబోయే 40 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం 1.8 లక్షల మంది రాకపోకలు సాగిస్తుండగా పునరభివృద్ధితో 3.5 లక్షల మంది రాకపోకలు సాగించనున్నారు. దక్షిణమధ్య రైల్వేలోనే అతి ప్రధానమైన స్టేషన్ అయిన సికింద్రాబాద్ పునరభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ పరేడ్ గ్రౌండ్స్ వేదిక నుంచి శంకుస్థాపన చేశారు.

అన్ని వర్గాలకు ప్రయోజనం..


కొత్తగా ప్రారంభించిన ఎంఎంటీఎస్ రైళ్లతో మేడ్చల్, బొల్లారం, మల్కాజిగిరి, సఫిల్‌గూడ, నేరేడ్‌మెట్, తదితర ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాలకు చెందిన ప్రయాణికులకు ఎంతో ఊరట లభించనుంది. ప్రస్తుతం ఐటీ కారిడార్‌లలో పని చేసే వేలాది మంది ఉద్యోగులు సొంత వాహనాలపైన, ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తుండగా, కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఎంటీఎస్‌తో మేడ్చల్ నుంచి సికింద్రాబాద్ వరకు కేవలం అరగంట వ్యవధిలో చేరుకుంటారు. అలాగే శంషాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కూరగాయలు, పాలు, తదితర వస్తువులను విక్రయించే చిరు వ్యాపారులు ఉందానగర్ నుంచి ఫలక్‌నుమా మీదుగా సికింద్రాబాద్ వరకు రాకపోకలు సాగించేందుకు అవకాశం ఏర్పడింది.



భలే బ్యాగుంది

అందుబాటులోకి ఎనీటైమ్ బ్యాగ్ మెషిన్

- ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా
- ఫ్రూట్ మార్కెట్లు, కూరగాయల మార్కెట్లలో..
- జీహెచ్‌ఎంసీని అభినందించిన మంత్రి కేటీఆర్





సాక్షి, సిటీబ్యూరో: ప్లాస్టిక్.. ప్లాస్టిక్.. ప్లాస్టిక్. ఎక్కడ చూసినా ప్లాస్టిక్. నివారిస్తామని ఎన్నేళ్లుగా చెబుతున్నా పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. కనీసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను కూడా నిషేధించలేదని దుస్థితి నుంచి జీహెచ్‌ఎంసీ ప్లాస్టిక్ కట్టడికి ఒక సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా క్లాత్‌బ్యాగుల ఏటీఎం మిషన్‌ను ప్రజల సదుపాయార్థం వినియోగంలోకి తెచ్చింది. ఏ మాల్‌కు వెళ్లినా, ఆఖరుకు వైన్స్ షాప్‌లో సైతం క్యారీబ్యాగ్స్ ఉచితంగా ఇవ్వడం లేదు. ప్లాస్టిక్ నిషేధం పేరిట అసలు బ్యాగ్స్ ఇవ్వడం మానేశారు. కావాలనుకున్నవారికి ఇష్టానుసారం రేట్లతో మందమైన ప్లాస్టిక్ బ్యాగులు కానీ పేపర్‌బ్యాగులు కానీ అంటగడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి వినియోగదారులకు ఉపయోగకరంగా ఉండే క్లాత్ బ్యాగులు అందుబాటులో ఉండే ఏటీఎంలను జీహెచ్‌ఎంసీ అందుబాటులోకి తెస్తోంది. తొలిప్రయత్నంగా కూకట్‌పల్లి జోన్‌లోని ఐడీపీఎల్ ఫ్రూట్‌మార్కెట్‌లో శనివారం అందుబాటులోకి తెచ్చారు. ఏటీఎం మిషన్‌లో రూ. 10 రూపాయలు వేస్తే క్లాత్‌బ్యాగ్ ఆటోమేటిక్‌గా బయటకు వస్తుంది. నగరంలో ఇంకా ఇలాంటి మిషన్లు అన్నిప్రాంతాల్లో అందుబాటులోకి రావాల్సి ఉంది. తద్వారా ప్లాస్టిక్ ముప్పు తగ్గడమే కాదు.. ప్రజలకు పునర్వినియోగానికి పనికొచ్చే బ్యాగు లభిస్తుంది. ఇది పర్యావరణానికే కాదు.. వీటిని తయారు చేస్తున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ మహిళల ఆదాయాన్ని పెంచుతుంది. స్వయం ఉపాధి మెరుగై వారు సాధికారత సాధించేందుకూ ఉపకరించే సా'ధనం'గా మారనుంది. జీహెచ్‌ఎంసీ ఇలాంటి మెషిన్లు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరమెంతైనాఉంది. ప్లాస్టిక్ నిరోధానికి ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ కార్యక్రమమంటూ ఒక్కటి కూడా చేపట్టని జీహెచ్‌ఎంసీ.. ఈ ఏటీఎం ఏర్పాటుతో ఒక మంచిపని చేసిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్రంలో ఇలాంటి సదుపాయం ఇదే ప్రథమం
దేశంలో ఏటా దాదాపు 50 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు వెలువడుతున్నాయి. అవి అంతర్థానమయ్యేందుకు దాదాపు వెయ్యేళ్లు పడుతుంది. ప్లాస్టిక్ సమస్యల పరిష్కారానికి, ప్రజల ప్రవర్తనలో మార్పురావడానికి కూరగాయలు, పండ్ల మార్కెట్ల వద్ద ఇలాంటి మెషిన్లు ఏర్పాటు చేసేందుకు మూవేట్ అనే సంస్థ సీఎస్సార్ కింద యునైటెడ్‌వే ఆఫ్ హైదరాబాద్‌తో కలిసి దీన్ని ఏర్పాటు చేసింది.

సోలార్ ఎనర్జీతో..
ఈ మెషిన్‌కు విద్యుత్ అవసరం లేదు. సోలార్ ఎనర్జీతో పనిచేస్తుంది. సెల్ఫ్‌హెల్ప్‌గ్రూప్ మహిళలకు క్లాత్‌ను అందజేస్తారు. వారు దాన్ని బ్యాగులుగా కుట్టి మెషిన్‌లో ఉంచుతారు. ఈ మెషిన్‌లో 500 బ్యాగులు పడతాయి. ఒక సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌కు నెలకు దీనివల్ల దాదాపు రూ. 75వేల ఆదాయం లభిస్తుంది. వినియోగదారులకు రీయూజ్‌కూ ఉపయోగపడుతుంది. సర్క్యులర్ ఎకానమీకి ఉపకరిస్తుంది. ఇందులో పదిరూపాయల నోటు కానీ, కాయిన్ కానీ వేయవచ్చు. యూపీఐ పేమెంట్లకు సైతం సదుపాయం ఉంటుంది.

అద్భుతమైన ప్రయత్నం..
ఇది అద్భుతమైన ప్రయత్నమని మంత్రి కేటీఆర్ ప్రశంసించారు.ట్విట్టర్ వేదికగా వీటి ఏర్పాటుకు మూడు నెలలుగా కృషి చేసిన జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్(పారిశుద్ధ్యం), కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను అభినందించారు.

అందుబాటులోకి క్లాత్ బ్యాగ్ వెండింగ్ మెషిన్



కూకట్‌పల్లి: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించే ఉద్దేశంతో మువేట్ సంస్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సంయుక్తాధ్వర్యంలో క్లాత్ బ్యాగ్ వెండింగ్ మెషిన్‌ను బాలానగర్‌లోని పండ్ల మార్కెట్‌లో శనివారం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ వెండింగ్ మిషన్ ఖరీదు 2.5 లక్షలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఒక్కో బ్యాగు 5 కిలోల వరకు బరువు ఆపుతుందన్నారు.

ప్రస్తుతానికి రెండు మెషిన్లు..



జేఎన్‌టీయూ రైతుబజార్ దగ్గర కూడా మరొకటి ఏర్పాటుచేస్తున్నాం.రైతుబజార్‌లోనే ఏర్పాటు చేసేందుకు మార్కెట్ కమిటీ నుంచి అనుమతి రాలేదు. దాంతో మార్కెట్ బయట ఏర్పాటు చేస్తున్నాం. మెషిన్లు ఏర్పాటు చేస్తున్న సంస్థకు, సెల్ఫ్‌హెల్ప్‌గ్రూప్‌లకు మధ్య ఒప్పందం కుదిర్చాం. బ్యాగులు కుట్టిన గ్రూపులు వాటిని మెషిన్లలో ఉంచుతాయి.వారికి రావాల్సిన మొత్తం వారి బ్యాంక్ ఖాతాల్లోకి వెళ్తుంది.

– వి.మమత, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్

అంచనాలకు మించి..

రిజిస్ట్రేషన్ శాఖకు దండిగా కాసులు

- గ్రేటర్ నుంచి రూ.7,691 కోట్ల రాబడి
- 4.72 లక్షల దస్తావేజుల నమోదు
- శివార్లలోనే అత్యధిక స్థిరాస్తి లావాదేవీలు

గ్రేటర్‌లో రిజిస్ట్రేషన్ శాఖకు రాబడి ఇలా

జిల్లా	దస్తావేజులు	ఆదాయం (రూ.కోట్లలో)
రంగారెడ్డి	2.47 లక్షలు	రూ.3,861
మేడ్చల్ మల్కాజిగిరి	1.62 లక్షలు	రూ.2,400
హైదరాబాద్	63 వేలు	రూ.1,430



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలో రిజిస్ట్రేషన్ శాఖకు కాసుల పంట పండింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.7,691 కోట్ల ఆదాయం సమకూరింది. మొత్తం మీద 4.72 లక్షల స్థిరాస్తి దస్తావేజులు నమోదయ్యాయి. లావాదేవీలు అంచనాలకు మించి జరుగుతుండటంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం ఎగబాకుతోంది. మొదటి ఆరు నెలల పాటు స్థిరాస్తి రంగం మందకొడిగా సాగినా ఆ తర్వాత పుంజుకుంది. రాష్ట్రం మొత్తంమీద రూ.14,286 కోట్ల ఆదాయం సమకూరితే అందులో సగానికి పైగా గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి రావడం విశేషం. రంగారెడ్డి అగ్రస్థానంలో జిల్లా ఉండగా రెండో స్థానంలో మల్కాజిగిరి-మేడ్చల్, మూడో స్థానంలో హైదరాబాద్ నిలిచాయి. శివారు ప్రాంతాల్లోనే స్థిరాస్తి లావాదేవీలు అత్యధికంగా జరిగినట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

శివారుపైనే ఆసక్తి

నగర శివారుపైనే కొనుగోలుదారులు ఆసక్తి కనబర్చుతుండటంతో గృహ, వాణిజ్య నిర్మాణాలు పోటీ పడుతున్నాయి. శివారు చుట్టూ 20 నుంచి 30 కిలో మీటర్ల వరకు ప్లాట్స్, ఫ్లాట్స్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. ఇండిపెండెంట్ గృహాలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలపై కొనుగోలుదారులు ఆసక్తి కనబర్చుతున్నారు. నాగోలు, బండ్లగూడ, హస్తినాపురం, బీఎన్ రెడ్డినగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అల్వాల్, ఎల్బీ నగర్, తదితర ప్రాంతాల్లో ఇండిపెండెంట్ గృహాలకు, శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ, రామచంద్రాపురంలో అపార్ట్‌మెంట్లకు డిమాండ్ పెరిగింది. మెట్రో రవాణా అందుబాటులోకి రావడంతో కొనుగోలుదారుల దృష్టి ఉప్పల్ మార్గం వైపు పడింది. వరంగల్ రహదారి మార్గంలో ఘట్‌కేసర్ వరకు వ్యక్తిగత ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు కొనుగోళ్లు పెరిగాయి. పశ్చిమంలోని ఐటీ కేంద్రానికి సైతం గంటలోపే చేరుకునే సౌలభ్యం ఉండడంతో ఉద్యోగులు ఇటు వైపు ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఆఫీస్ స్థలాలకు డిమాండ్

ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలకు అనువైన ప్రదేశంగా హైదరాబాద్‌కు గుర్తింపు రావడంతో 'ఆఫీస్' స్థలాలకు డిమాండ్ భారీగా పెరిగింది. నగర శివారులోని ఆదిభట్లలో టాటా ఏరోస్పేస్, టీసీఎస్ ఐటీ పరిశ్రమ నిర్మాణం, ముచ్చర్లలో ఫార్మాసిటీల నిర్మాణం స్థిరాస్తి రంగానికి మరింత ఊపునిచ్చాయి. మరోవైపు నగరం చుట్టూ కొత్తకొత్త టౌన్‌షిప్‌లు ఏర్పాటుతో పెద్ద ఎత్తున వాణిజ్య నిర్మాణాలకు కూడా డిమాండ్ ఏర్పడింది. దీంతో స్థిరాస్తి వ్యాపారులు భూ యజమానులతో ఒప్పందం చేసుకుని స్థలాలను అభివద్ధి చేస్తున్నారు. భూ యజమానుల వాటాకు కొంత వాణిజ్య స్థలాన్ని ఇవ్వడంతో పరిస్థితులు మరింత సానుకూలంగా మారాయి.

జ్యోతిబా పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్

గన్‌ఫౌండ్రీ: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 11న నిర్వహించనున్న జ్యోతిబా పూలే 197వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. తనను నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ బి. కృష్ణమోహన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in	బ్రాంచ్ చిరునామా: డి.నం.3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అనుబంధం - IV A (రూల్స్ 8 (6) మరియు 9(1) కు నిబంధనలు చూడండి)

ఇ. వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్స్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం ప్రకటన.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన / చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-II, హైదరాబాద్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినదని, మెసర్స్ B.S. లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహించబడుచున్నది, 103, డి-బ్లాక్, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నం.6, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ మరియు గ్యారంటార్లు: 1) శ్రీ రాజేష్ అగర్వాల్, 2) శ్రీ దిలీప్ సత్యనారాయణ అగర్వాల్, 3) మెసర్స్ అగర్వాల్ డెవలపర్స్, 4) మెసర్స్ అగర్వాల్ రియల్టీ డెవలపర్స్, 5) ఐ-వాంటేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి నుండి 15.06.2017 నాటికి రూ.1512,96,23,832.16 (ఒక వేయి ఐదు వందల పన్నెండు కోట్ల తొంభై ఆరు లక్షల ఇరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల పదహారు పైసలు మాత్రమే) + వడ్డీ + ఆ తరువాత జరిపిన రికవరీలు తగ్గించి చార్జీలు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 27-04-2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తి వివరణ

1. ఆస్తి ఐడి: SBIN200007732770:- డాక్యుమెంట్ నం.2924/2014 తేది: 02.05.2014 ప్రకారం నమోదైన మెసర్స్ అగర్వాల్ రియల్టీ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ గ్రేటర్ ముంబయి పరిధిలో డిస్ట్రిక్ట్ ముంబయి సబర్బన్, బాంద్రా రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్‌లోని అంధేరి తాలూకా, కోలెకల్యాణ్ గ్రామంలోని CTS నం.4207 (భాగం) వద్దగల పినాకిల్ కార్పొరేట్ పార్క్, బిల్డింగ్ నం.19 ('ఎ' వింగ్)లోని 3వ అంతస్తులో 3702 చ.అడుగుల కార్పెట్ ఏరియా (344.05 చ. మీటర్లకు సమానం) విస్తీర్ణం గల యూనిట్ నం.302 కలిగిన ఆఫీస్ ప్రిమిసెస్‌తో పాటు సదరు బిల్డింగ్ బేస్‌మెంట్ ఫ్లోర్‌లో స్టాక్ కార్ పార్కింగ్ సిస్టమ్‌లో 3 కార్ల పార్కింగ్ స్పేసెస్ యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: సదరు ఫ్రీ సేల్ ఏరియాలోని భాగం, దక్షిణం: 24 మీటర్ల వెడల్పు రోడ్డు, తూర్పు: మసీదు, పశ్చిమం: సదరు సవరించబడిన ఫ్రీ ఏరియా ఇంతకుముందు RA 5 (భాగం) 6, 7 మరియు 8 (భాగం)గా ఉండేది.

రిజర్వు ధర, బయానా మరియు ఇ-వేలం తేది మరియు సమయం వివరాలు:

క్ర. సం.	వేలం వేయబడే ఆస్తి	వేలం తేది & సమయం	రిజర్వు ధర, ఇంతకంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు (రూ.లలో)	బయానా (రూ.లలో)	బిడ్ ఇంక్రిమెంట్ (రూ.లలో)
1	SBIN200007732770	27.04.2023 ఉ.11:00 గం. నుండి సా.04:00 గం.	8,60,00,000/-	8,6,00,000/-	10,00,000/-

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 26-04-2023 సా.5 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏ రోజునైనా 26-04-2023 వరకు ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం. మధ్య

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పనిరోజులు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అథరైజ్డ్ ఆఫీసర్, మొబైల్ నం.8919574216లో లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ వారిని సెల్ నం.9948739933, 9959416251 లేదా 9989822345లలో సంప్రదించవచ్చును.

గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) "http://www.sbi. co.in" (b) "https://ibapi.in" లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 04-04-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

హైదరాబాద్‌తో ప్రత్యేక అనుబంధం

- స్వరాగాలతో అలరించిన అర్మాన్ మాలిక్
- ఎల్‌బీ స్టేడియం వేదికగా ఉర్రూతలూగించిన అర్మాన్ మాలిక్ కాన్సర్ట్...
- అమ్మ కూడా తెలుగమ్మాయే..
- స్ట్రీట్ కాజ్ కోసం పాడటం గర్వంగా ఉంది...



సందడి చేస్తున్న అర్మాన్ మాలిక్

సాక్షి,సిటీబ్యూరో: నగరంలోని ఎల్‌బీ స్టేడియం వేదికగా బాలివుడ్, టాలివుడ్ సాంగ్స్‌తో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ అర్మాన్ మాలిక్ అలరించారు. స్ట్రీట్ కాజ్ హైదరాబాద్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో శనివారం ఎల్‌బీ స్టేడియం వేదికగా నిర్వహించిన ఆర్‌ఎఫ్‌సీ 9.0 అతిపెద్ద లైవ్ ఇన్ కాన్సర్ట్ వీక్షకులను ఉర్రూతలూగించింది. ఈ కాన్సర్ట్‌కు రెండు గంటల ముందే వీక్షకులతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అర్మాన్ తన ప్రసిద్ధ పాటలైన బుట్ట బొమ్మా, మై హూన్ హీరో తేరా, హలో, సూరజ్ దూబా హై, ఏమైందో, పడి పడి లేచే, రెండు కళ్లు, నిన్నిలా నిన్నిలా, విన్నవే విన్నవే, లబోన్ పే నామ్, జాన్ హై మేరీ వంటి రొమాంటిక్ స్వరాలతో సంగీతప్రియులను ఓలలాడించారు. అర్మాన్ పాటకు కర్రకారు స్వరం కలుపుతూ, డాన్సులతో ఎంజాయ్ చేశారు. అర్మాన్ మాలిక్, బ్యాండ్ కాప్రిసియో నేతృత్వంలో పాడిన పాటలు యువతను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా అర్మాన్ మాలిక్ మాట్లాడుతూ., హైదరాబాద్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన తల్లి తెలుగు మహిళేనని తెలిపారు. తన అమ్మమ్మకు హైదరాబాద్‌లో మంచి మ్యూజిక్ కాన్సర్ట్ చేస్తానని మాటిచ్చానని, స్ట్రీట్ కాజ్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా ఇలాంటి సంగీత కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సిటీలో ఓపెన్ స్టేడియంలో ఇంత పెద్ద వేదికపైన ప్రదర్శన ఇవ్వడం ఇదే మొదటిసారని అన్నారు. తన కళ ఒక సామాజిక కార్యక్రమానికి ఉపయోగపడటం గర్వంగా ఉందని, కళ మార్పునకు వారధిగా మారడం ఆనందాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో స్ట్రీట్ కాజ్ ఇండియా సీఈఓ జి.రమ్య, సీఎఫ్ఓ ప్రవల్లిక, ప్రెసిడెంట్ శృతి తదితరులు పాల్గొన్నారు.



షోకు హాజరైన యువత

సమంత సందడి

అర్మాన్ మ్యూజిక్ కాన్సర్ట్ లో సమంత సందడి చేసింది. శాకుంతలం సినిమా బృందం దర్శకులు గుణశేఖర్, నిర్మాత దిల్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని నెలలుగా ఇంటికే పరిమితమైన తనకు ఇంత మంచి వేదిక అద్భుత ఆహ్వానం పలికినట్లుగా ఉందని సమంత పేర్కొంది. తన ధైర్యం ప్రోత్సాహం అభిమానులేనని, సోషల్ మీడియా వేదికగా వారు ఇస్తున్న మానసిక స్థైర్యం ఎనలేనిదన్నారు. శాకుంతలం ఈ నెల 14న విడుదల కానున్నట్లు దిల్ రాజు తెలిపారు.



మాట్లాడుతున్న సమంత



షోను రికార్డ్ చేస్తున్న యువతులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE WANTED

- స్కూల్ బస్సులు కావలెను, కాలేజీ బస్సులు కానీ, స్కూల్ బస్సులు కానీ అమ్మదలచిన వారు సంప్ర: 8919654901, 9398631628 [H-793548]

Education

TRAINING

- Spike Test Technologies Performance Testing & Engineering Training Course Load Runner, Jmeter, Monitoring Tool Advanced Concepts with Placement Assistance any Graduate@ Balkampet Road, S.R. Nagar, Call : 8919250922, 6281221683 [H-793637]

Real Estate

- 100 ప్లాట్లకు 100 గిఫ్ట్స్. Breeza కారు, 10 హీరో బైక్స్, 10 LED TV లు, 10 AC లు, 20 కూలర్లు, 20 మిక్సీలు etc. ప్లాటుకు కేవలం 2 లక్షలు మాత్రమే. సెల్: 9700518878, 9154047151 [WA-6944]
- Invest Rs. 36L/72L 144L in Commercial Property & get monthly Rs. 27K/72K/1.8L upto 23+yrs with 5% hike in every 5 yrs. Cell: 7013732055 [H-797613]

BUILDING & CONSTRUCTION

- ఇల్లు కట్టి ఇవ్వబడును అతి తక్కువ SFT రేట్లలో (1500+1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219 [H-797518]
- BUILDING & CONSTRUCTION, 1500/- For Sft కస్టమర్‌కి చాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్రదించండి: 7032495920. [H-797511]
- Construct ur Dream House with Good Quality Material at Reasonable Price as per Vastu in and around Hyd. Call for Best Price : 9666009005 [H-793402]

COMMERCIAL

- Financial District. Fully Furnished Office Space 25K SFT Each 2 Floors, Rented to Software Company. A Grade Building. Agents Welcome. Call: 9966557533 [H-797566]
- Commericial Building for Sale G+2, Pent House 97Sq. yds East Face 2 Side Road, Gandhi Nagar, Contact: 7995105953 [H-796887]

FLAT FOR SALE

- 3BHK New Deluxe Flats, Each Floor 1 Flat, 1800 Sft. N/F, Opp. Vijetha Theater, Mothinagar. Ph : 9160366699, 9397683438, 8125875699 [H-793663]
- 1719Sft. 3BHK Near Deer Park, Hayath Nagar Contact Details : 9348586855, 9441268686 [H-793661]
- Sale Luxury Apartments 2.5 BHK (1450 sft), 3BHK (1575sft), Srinivas Colony, Ready to move in. Ph. 8247714102. [H-781561]
- 1900sft 3BHK, E/F, W/F, Luxury, Flats For Sale, Ready to Occupy, Near A.S.Rao Nagar, ECIL, Contact: 9866053685, 9949437555, 9392400065. [HA-92879]
- Near Kolluru (@kardanur), Price 3199/sqft (Limited Flats), free amenities & parking land owner share (Save 10Lakhs), HMDA & RERA Approved, 7700044464. [H-792856]
- Uppal, Pocharam nr, Infosys, New Flat for sale with wood work & all eclectrical work completed W/F 1400sft,4th flr car pkng,lift, Ready to occupy no broker direct 8919574216 [H-796833]
- 3BHK Flat, 15yrs Old, Sri Lakshmi Residency, Tarnaka, E/F, 1320 Sft, UDS-35 Sq.yds. Near St. Anns School, Ph : 7386734669, 8978974761 [H-793660]
- Nagole, Bandlaguda, Anandh Nagar, ready to occupy 3 BHK East & West facing flats (1650 sqft)with all facilities.9059490490 / 9908090718. [HA-10759]
- 2BHk Flats 841 Sft. 27 Lakhs, 955 Sft. 30 Lakhs, 1100 Sft. 35 Lakhs, 100% Bank Loan Near ORR @ Indresham Call: 8341276103 [H-793647]
- Warasiguda, Medibavi 1BHK Flat, 530 Sft@20L, 15years Old, 3rd Floor Nr Ramalayam Temple Ph: 6301104847 [HA-92735]
- Single Bedroom Flat 25 Lakhs to 55 lakhs, Banjarahills, Kompally, Ph: 9440059303, 9391366899 E: cosmiconereality@gmail.com [HA-10393]
- Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2&3 BHK, 1000sft-1550Sft, GYM, Function Hall, Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-781555]

HOUSE FOR SALE

- INDP 29 లక్షలకే HMDA, 100ft. ఫార్మాసిటీ, రోడ్డు, పోచారం, మంగళపల్లి, ORR, ఫాక్స్‌కాన్, స్పాట్ రిజిస్ట్రేషన్ 10gm Gold ఫోన్ : 9381438591. [HA-10709]
- Residencial Independent Houes G+1, 200 Sq.yds west facing 30ft. Road for Sale at Puppalaguda Manikonda near Golden Temple (Price Inr 2.5 Cr, Slightly Negotiable) Contact: Owner: 9553106154 [H-793662]
- Independent Houes G+1, E/F, 150 Sq.yds, 14 yrs Old with Bank Loan, Rents 24000 per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499. [H-793664]

GAJWEL - JAGADEVPUR
Land for sale 2 Acres 46 Lakhs/Acre Near Now Proposed RRR Vattipally (Village) Jagadevpur (Mandal)
Call: 9505056295

- Dilsukhnagar, Sri Krishna Nagar Near. Saibaba Temple 81 sq.yds N/E G+3 Independent House For Sale. Contact: 9849791463 / 6281752507 [H-781463]
- Alwal, Bhudevi Nagar, Proposed 2BHK Indpt. Houses 111, Sq.yds West/F 850 Sft. Ground Floor @ 85, Lacks, Ph :9133462626, 9533336669 [HA 92895]
- Gandhinagar Triplex House 223 S/Yds Fully Furnished Excellent Interiors, Home theatre, Internal Lift. 7032239023 [HA-92889]
- Yapral, Jawaharnagar, HUDA, 213 Sq.yds, New 3 Floor, E/F, 5000 Sft, near MainRoad Rs.3999/-sft, Floor Wise Sale Available. Ph:9704511481 [HA 92888]
- 2BHK Flats & INDP Houses With Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.Bheem Reddy, Ph : 8885060741, 9700974808. [HA-10712]
- Chaitanyapuri, Phanigiri Colony, 186 Sq. Yd, G+2 Cellar N/E Corner New Constr. Total Carpet Area 6000 Sft. Ph : 9963416325, 9396234744 [H-793659]
- 3+ BHK 2000 sq.ft Road 3B Krishna Nagar Colony, HB Colony-Moula Ali Road. Ph: 7382609122 [H-793657]

LAND FOR SALE

- మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792854]

PLOT FOR SALE

- షాద్‌నగర్ @ రాజాపూర్ దగ్గర, 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMI తో అన్ని డెవలప్‌మెంట్స్ 147గజాల MUDA=(HMDA) లేఅవుట్‌లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. ఫోన్:8949695027. [HA-25]
- కేవలం, గజం రూ. 7500/- మాత్రమే, బెంగళూరు హైవేకి దగ్గరలో DTCP@ షాద్‌నగర్, రాజాపూర్ గజం, 15,000/-, HMDA మహేశ్వరం లిమిటెడ్ ప్లాట్స్ మాత్రమే (స్పాట్ రిజిస్ట్రేషన్) 9032922944. [H-797654]
- Near ORR (రామోజీ ఫిల్మ్‌సిటీ) గౌరెల్లి To భద్రాచలం NH 930P ఆనుకొని HMDA అప్రూవ్ వెంచర్ తారామతిపేటలో అతి తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. Ph: 9703220333 [H-796883]
- JB Infra : విజయవాడ Hహైవే ఫేసింగ్ వెంచర్ ప్లాట్స్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-698]
- 250 Acrs New Project on Srisailam Highway, 200ft. Pharma City Road & Amazon, Data Center. DTCP / RERA Approved Villa Plots. Bank Loans. Ph:9607608999 [HA-10768]
- Kondapur Plot For Sale Near SMR Vinay iconya. LRS Clear 416, 555, 832 Sq.yards 90K Per Sq.yard Call Ph: 9959810444/ 9866631690 [H-781563]
- 2262 Sqyds Plot Sale in Moinabad Nr Sania Mirza Tennis Academy Inside Sri Padmanabha Gated community Dimensions 110 x 186 on 2 side road. E/W facing. 40 ft Rd. 9963163336 [HA-92864]
- Manneguda- HMDA Villa Plots in Gated Community & Inside ORR Close to Software Hub, Near B.N. Reddy Nagar, Bank Loans avbl. Ph: 8985555077 [H-781351]
- N/E Corner Plot for Sale 220 Sq.yds. Near Asian Theater, Uppal. 200 Mtrs. to Warangal H/W, P.Yard: 81,500/- Slightly Nego. Ph: 7013494203 Suresh, 9676224179 Surender [HA-10701]
- Plot For Sale Neredmet Madhuranagar 300 yds. South Face 40x67 Rate 40,000 per S.yard. Notary Plot Call: 9247760198. [H-793641]
- East Facing Open Plot For Sale 267sq.yds, Srisai Nagar Colony, Rd No.5, Near Brundavan Colony, Meeseva Back side, Saroor Nagar. Ph : 9885038679 [HA-92822]

TO-LET

- 2600 Sft. Commercial Space for Rent. KPHB Colony, Road No. 1, Shresta's Building, 2nd Floor, Contact : 9951411116. [HA-29271]

Services

FOR SALE

- A Plot Admeasuring 500 Square Yards with Shed & Open area Plot Size (14x30 in (Meters) Situated at IDA Moulali Ph: 9441887082. [H-797651]
- Boutique for Sale @ Bachupally, Mallampet main Road, with counter. cutting Table & 4 machines in 1500sft shop Ph: 8978058449. [H-792966]

BEAUTY CARE

- Wanted Beauticians, Helper, Ladies Beauty Parlour, Sai Temple Road, Punjagutta, Hyd. Ph : 9966922113, 04023392840 [H-793475]

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792847]
- CIBIL తో సంబంధం, లేకుండా GHMC పరిధిలోని ఇండ్లు, ప్లాట్స్ పై ప్రైవేట్ బ్యాంక్ లోన్స్, పర్సనల్ & బిజినెస్ లోన్స్, ఇప్పించబడును. సంప్ర: 7075700632 [H-793399]
- డిగ్రీలు, అనుభవంతో పనిలేదు స్త్రీ / పు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్ గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20 వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్:9989747897 [H-797614]

BUSINESS OFFER

- Sams Matrimony Pvt. Ltd. We do All Castes & Religions. We are Looking for Business Partners / Channel Partners All Over T.S & A.P. Only for Ladies. Ph: 7702201206, 040-49507030. [HA-10713]
- Need Good Investor/ Partner for School Wanted Prinicipal & Teachers / Office Assistant Cont: 6303118650, 8466840804 [H-781462]

MACHINERY FOR SALE

- USED రెడీమేడ్ చపాతి & పూరి తయారుచేయు మెషినరీ (UNIT) అమ్మకమునకు కలదు, హైదరాబాద్. ఫోన్ : 7396798623. [H-793410]

INSURANCE

- కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10367]

PERSONAL CARE

CHANGE OF NAME

- I, Abdul Shafiq Abdul Hafiz S/o. Abdul Hafiz, R/o. H.No. 8-3-435, Yellareddyguda, Ameerpet, Hyderabad - 500073, Telangana, have Changed my Name as Abdul Shafeeq. [H-793474]
- I VELAGALA CHANDRA SEKHARA REDDI R/o : 8-199/1, Ravulapalem East Godavari - 533238, AP. Changed my name as VELAGALA CHANDRA SEKHARA REDDY. [H-792855]
- I Yedlapati Shirisha W/o Chittineni Venkata Pardha Saradhi R/o Flat no-1706, 3B, SMR Vinay fountain head, Opp Calvary temple, Ranagareddy, Telangana -500049. Have changed my name to Chittineni Shirisha. [UA-30702]

LOST

- I Mamudala Kalpana W/o Late Mamudala Prasadrao F: 302, Siri Heights, Peerzadiguda, Medipally, Medchal Malkajgiri. I Lost Sale deed Document 3624/2018. While Shifting House From Bahilimpur Near Gouraram To Peerzadiguda. If Found 9000535684. [HA-10716]

OLD AGE HOME

- రత్న చంద్రన్ సర్వీసెస్ అన్ని రకముల పేషెంట్స్‌కి వృద్ధులకు, మంచాన పడిన వారికి పని మనుషులను మీ ఇంటికి పంపబడును. సంప్ర: 9769244048, 6301877612 [HA-92738]
- రిటైర్‌మెంట్ హోమ్స్: 2 బెడ్ రూమ్స్ (INDP) 15 లక్షలలో అన్ని సదుపాయాలతో యాదాద్రి దగ్గరలో కలవు, సంప్రదించండి. ఫోన్ : 7981174512, 7075556528 [HA-2147]
- రాఘవి హోంకేర్ అన్ని రకాల పేషెంట్లకు, వృద్ధులకు, మంచాన పడ్డ వారికి పని మనుషులు 24x7 మీ ఇంటి వద్దకే పంపబడును. సంప్ర: 8977842502 [H-797562]
- మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-793546]

TOURS & TRAVELS

- 7/5/23 రామేశ్వరం, శ్రీరంగం, కన్యాకుమారి, 22యా॥, 10రో॥, 20/5/23 చార్‌ధాం యాత్ర, 8/6/23 కాశీలో 9ది॥, 13రో॥, 9/6/23 శ్రీలంక యాత్ర, 15/11/23 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, 35 యా॥ 17రో॥ సంప్ర: భాస్కరరావు, ఫోన్ : 9848486847 [H-793549]
- "Sri Maanya Holidays" యూరప్, 13రో॥ ప్యాకేజ్, కేవలం 2,88,999/-8 సింగపూర్, మలేషియా8 థాయిలాండ్, 10రో॥, 1,45,999/-మాత్రమే, వ+టీ+సా+ర+భో*,ఇండిప్స్ అప్లై, ఫోన్: 9705555836/37 www.srimaanyaholidays.com [H-781357]
- లికిత్ టూర్స్ & ట్రావెల్స్ A/C స్లీపర్ బస్‌తో ఇంటి భోజనంతో కాశీ పుష్కరాలు, 10 జ్యోతిర్‌లింగాలు, అమర్‌నాథ్, కర్ణాటక, రామేశ్వరం యాత్రలు కలవు. శ్రీనివాసులు గుప్త. ఫోన్ : 9248035559, 8008395559 [H-793665]
- 1 గ్రామ్ గోల్డ్ ఫ్రీ, మా టూర్స్ చార్ ధామ్‌యాత్ర 15రో, 12 యా, 10-05. నేపాల్ యాత్ర 8రో 12యా. 26-05, అమర్‌నాథ్ యాత్ర 10రో 12యా. 9-07, టిఫిన్, భోజనం వసతి తో. ఫోన్: 6304230161, 9493652100 [H-796767]
- 5/6 బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 8/6 కాశీ, నేపాల్, ముక్తినాథ్ 5/7 అమర్ నాథ్, వైష్ణవీ 10 టికెట్లపై గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 8121682275, 9849747093 [H-793544]
- S.V.Tours & Travels చార్‌దామ్, వైష్ణోదేవి, అమర్‌నాథ్, తమిళనాడు, 5 రోజులు/ కర్ణాటక, అస్సాం, కాల్: రానాజీ: Ph: 6301578513, 7997819622 [H-793630]
- ఏప్రిల్‌లో 4 జ్యోతిర్లింగాలు, మహారాష్ట్ర, కొల్హాపూర్, షిర్డీ, 7రో, మే-20 చార్‌ధామ్. జూన్-4 శ్రీలంక 8రో, జూన్-14 ఉజ్జయిని, సోమనాథ్ 11రో, జూన్-29 కాశీలో 9ది. జంగం శ్రావణ్ స్వామి, ఫోన్:9704841370 [HA-10390]

Wanted

- చెర్లపల్లిలోని వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు 30సం॥ లోపు యువకులు హెల్పర్, సూ॥వైజర్ కావలెను. డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత, రోజు 500/- లేదా కమీషన్ కలదు. ఫోన్ : 9110563631, 9493402211 [H-796836]
- ఉప్పల్ ఆర్టీసీలో స్టోర్ అటెండర్లు గా 8గం॥లు డ్యూటీ చేయుటకు 7వ తరగతి చదివిన వారు కావలెను. జీతం, నెలకు 4 సెలవులు, 11800/-, సంప్ర: 9246355129, 9701238229. [H-792857]
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ఫ్లెక్సీ ఆపరేటర్స్ & DTP, ఆపరేటర్స్ & హెల్పర్స్, Only జెంట్స్ కావలెను. Age: 18-35 సం॥లోపు, సికింద్రాబాద్. ఫోన్: 9705575608, 8886024602 [H-793411]
- గోమాత భక్తులలో కావలసిన వారికి 5000ల నుండి 10,00,000ల రూ. అంచలంచలుగా అప్పు ఏర్పాటు చేసి జీతం లేదా కమీషన్ పొందు వివరాలకు సంప్ర: 9502907465 [H-793746]
- 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబి కేర్, వృద్ధుల సేవ చేయుటకు అర్జెంటుగా 18-50సం॥ లోపు అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీ /పు కా. జీతం: 15-18వేలు, రూం+భోజనం ఫ్రీ. 9398165519 [H-797570]
- Innova Car నడుపుటకు సికింద్రాబాద్ నందు అనుభవంగల డ్రైవర్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 8074949851, 9246184466 [HA-92897]
- ట్రావెల్స్ లో వర్క్ చేయుటకు 20-25 సం॥ లోపు బాయ్స్ కావలెను & వంట చేయుటకు వంట వారు 50 సం॥ పైన వారు కావలెను సంప్ర: 9440734701, 7702108471 [H-797567]
- హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని & వృద్ధులను, పిల్లలను చూసుకొనుటకు ఉ॥ 9 నుండి సా॥ 6 గం. స్త్రీలు మాత్రమే అర్జెంటుగా కావలెను. జీతం: 15వేలు. సంప్ర: 9985159897 [H-797568]
- అన్నపూర్ణహోమ్ కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు స్త్రీ/ పురుషులు కావలెను, జీతం: 16,000/- 30,000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. Ph: 9390427694 [H-778980]
- అనుభవం గల సూపర్‌వైజర్, గ్రాఫిక్ డిజైనర్, లోడింగ్ బాయ్స్, హెవీ డ్రైవర్, హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు రూము కలదు ఎగ్జోటిక్ డెకరేషన్-23215566, 9100022333. [H-793599]
- ఫార్మా ఆఫీస్ లో బిల్లింగ్ ఆపరేటర్, డ్రైవర్, హెల్పర్స్ కావలెను. Walk Ins @ 195, వాయుపురి (ECIL దగ్గర) ఫోన్ : 9701420745 [HA-92815]
- శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు మంచి వాక్చాతుర్యము & కంప్యూటర్ Knowledge కలిగిన 40years లోపు (Females) కావలెను. Qly: డిగ్రీ. మంచి జీతం+Inc, తార్నాక 9866044439, 9866044439 [H-796827]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10366]
- పేషెంట్స్ కేర్, బేబీకేర్, వృద్ధుల కొరకు ఆయాలు కావలెను. జీతం: Rs. 15,000/-, భోజన సౌకర్యం, వసతి కలదు. ఫోన్: 9769244048/ 6301877612 [HA-92739]
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అత్తాపూర్ పిల్లర్ నం. 150 దగ్గర, ప్రముఖ హాస్పిటల్‌లో (M/F) 12 గం. డ్యూటీ కోసం గార్డ్స్ కావలెను. జీతం: 13-15 వేలు, సంప్ర: 8978907070. [H-797516]
- బీరంగూడ గర్ల్స్ హాస్టల్ నందు పనిచేయుటకు వార్డెన్ (24 గంటలు), క్లర్క్ (టైమింగ్స్ 9am to 6pm) కావలెను. స్త్రీలకు మాత్రమే. Qua.: డిగ్రీ లేదా ఇంటర్. ఫోన్: 8555921624 [H-793744]
- సెక్యూరిటీ గార్డులు కావలెను. 8గం॥ల డ్యూటీ జీతం: 20,000 to 25,000, రూం + భోజనం ఫ్రీ వయస్సు: 40 సం॥లలోపు Ph: 9912343565/ 9000861616 [HA-10706]
- ప్రముఖ కార్పొరేట్ కంపెనీ Uppal లో Marketing కొరకు GM/ MM/ BDE/ BDO/ Telecallers M/F కావలెను. గృహిణులు మరియు రిటైర్డ్ Personsకి ప్రత్యేకత కలదు. Ph: 9100009678 [H-781459]
- వెంటనే కావలెను MUDA & DTCP లేఅవుట్ ప్లాట్స్ ఇన్‌స్టాల్‌మెంట్స్ లో సేల్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ M/F కావలెను. మంచి జీతం+ కమీషన్స్ ఫారిన్ ట్రిప్స్ కలవు. ఫోన్ : 9700493809 [H-793743]
- హైదరాబాదులో ఇంట్లోనే ఉంటూ ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు ఆడవారు కావలెను. వయస్సు 40 సం.ల లోపు, వసతి, భోజనం కలదు. ఫోన్ : 9063005675. [HA-13933]
- మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5483]
- శ్రీలక్ష్మి హోమ్‌కేర్: Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబికేర్ ఇంటి/ వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 16k-18k రూం+మీల్స్‌ఫ్రీ ✆9347148051 [G-540]
- అర్జెంట్‌గా కావలెను. హైదరాబాద్‌లో గల కాఫీ షాప్, టీ షాప్‌లో పని చేయడానికి హెల్పర్స్ కావలెను. జీతం: 10-15 వేలు. Qly. 8-10వ తరగతి లోపు. సంప్ర. 93810 85272 [M-1190665]
- శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పని చేయుటకు చైనీస్ మాస్టర్ మరియు అసిస్టెంట్ వెంటనే కావలెను. వివరాలకు సంప్ర. 99499 11636. [M-1190714]
- ఇంటర్‌మీడియెట్ కాలేజ్‌లో పనిచేయుచున్న లెక్చరర్లు, స్టాఫ్, స్కూల్ టీచర్లు, సంప్రదించగలరు. సెల్. ✆ 78426 66755 [B-25]
- HYDలో అర్జంటుగా సెక్యూరిటీ గార్డ్స్, RTC కార్గో బస్‌లకు బాయ్స్, అటెండర్స్ కావలెను. (కన్సల్టెన్సీ కాదు) మంచి జీతం: వసతి కలదు. సంప్ర: 040 -66366664, 9392663777, 9246663777 [HA-1330]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785713]
- బ్రాహ్మణ మగ వంట మనిషి కావలెను. కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారి శాల) నందు అమ్మవారికి నివేదన చేయు ప్రసాదములు తయారు చేయుటకు. ఉచిత వసతి. సంప్ర॥9849075799, 7013665729. [C-1161615]
- CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డ్యూటీ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797517]
- గుంటూరు దగ్గర గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 9666114383/7207007725 [G-779538]
- ప్రముఖ సెల్‌ఫోన్ టవర్ మెయింటెనెన్స్ కంపెనీలో పనిచేయుట కొరకు ITI Electricians, / Deisel,/ Electronic,/ Machanical, Qualified Persons కావలెను. Contact Mobile No. 8008289703, 7995066305. [HA-92869]
- Fresh / Experienced Receptionist, Telephone Sales/ Marketing, Accounts Assistants No. 12, Salary: 15,000/- to 35,000/-, Immediate Appointment, Walkin with full Resume, B2, Vikrampuri, 1st Floor, Main Road, Kharkana, Sec-bad. Ph: 9849028672 [H-778965]
- Wanted Admin Principals, Female Tele Callers, Vice Principals, Marketing Team Leaders, Female Hostel Wardens. Salary: 9000/- to 35000/-. Any Degree, Age: 23 to 45, Job Location: Dilsukhnagar, Hyderabad Contact: 9248733362, 9246747481 [G-4159]
- Urgent Need Female Tele callers for tax related services and Personal Loans frshr or exp can apply @SR NAGAR 8008807890 [H-793749]
- Required Doctors, Nurses, Lab Technicians, Physiotherapist, Pharmasist For Multispeciality Clinics in manikonda. Ph: 7780772409, 9912063172 [HA-09248]
- Only Water proofing Experienced supervisors required. Salary : 20000 per month + incentive. Contact : 8790508663 [HA-00225]
- Accountant Female: B.Com 3-4Yrs of Exp. in Accounts, Invoice, GST etc., Send Resume to rajakumar@infocubex.com [H-778983]
- Wanted Female Office Assistants with Computer Knowledge Inter or Degree @ Balapur X Road, Hyd. Call: 7097106127, 8977414806 [H-793649]
- Female Receptionist needed for Interior Planet, KPHB. 8106493812 [HA-00208]
- Urgent Requirements CBSE, NEET, JEE Faculty Sal : 11-13 Lakhs exp & frs intrested candidates forward to ur resume my WhatsApp 6281159171 [H-781355]
- Required DRA Trained Collection Executives for Bank recovery in Hyd & Tele Caller in S.R.Nagar. Attractive Salary . Ph:9182813178. [H-781560]
- Wanted Telecallers & RS (F) for Banking Process of Business & Mortgage Loans At T: Salary + Inc Language - Telugu, Hindi, English. Ph: 9949144400 [HA-870]
- TVS Showroom Wanted Telecaller (F), Sales Exe (M), Direct Marketing Ex (M), Computer Operator (M/F) @ Somajiguda. Ph:8019815474, 9849081130 [H-797608]
- Wanted AC, Fridge, WM, TV, CCTV, Moter Mechanic and Electrician and Helpers, Contact: 7989668128, 9030190919 [HA-10397]

FACULTY TEACHERS

- Wanted Teachers For Pre-primary & High school. Maths, social, Physics & Eng Subjects. SVR High School, Road no 12,B.Hills. Ph: 7032972345, 6305095499 [H-797569]
- Raj Elit Academy, Tutions 1 St. to Inter Teachers Vacancy for all Subjects I-X, Inter, IIT & Marketive Executives Required L.B. Nagar, Ph: 9912955610 [H-793658]
- Wanted Primary And Pre Primary teachers for all subjects and telecallers (contact) 9542424296/97 Buds n Blooms School Rajeev Nagar Mothi Nagar. [H-781356]
- Walk-in Interview Wanted Pro's for Hostel (Kondapur, Ghatkesar M) High School Teachers for All Subjects, Computer Teachers, PETS, Wardens, Helpers, Drivers, (Nacharam, Dammaiguda, Keesara, Kondapur, Edulabad, Yacharam, Thoomkunta, Bhongiri) Venue: Pudami School, kondapur, Ghatkesar Mandal, Interview on 9-4-23 & 14-4-23 Timings: 10 am -4pm. Pudami Group of School Call: 9948331508, 9949831288. [H-793650]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

		జోన్ సెంటర్స్	
దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా

నేత్రదానంతో మరొకరికి చూపు


నర్సింహులు (ఫైల్)

బంజారాహిల్స్: తన మరణం తర్వాత నేత్రాలు వృథా కాకూడదని మరొకరి జీవితంలో వెలుగులు నింపాలనే మహోన్నతాశయంతో పూజారి నర్సింహులు(70) అనే వృద్ధుడు ముందస్తుగా చేసుకున్న దరఖాస్తు మేరకు మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రాలను అగర్వాల్ ఐ బ్యాంక్‌కు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన అమ్మ నేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘానికి ఆయన చేసుకున్న దరఖాస్తు మేరకు ప్రతినిధులు ఈ మేరకు కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రాలను సంస్థకు అందజేశారు.

పుస్తకాల ఆవిష్కరణ



పంజగుట్ట: తన రచనలు, కవితలతో సంపూర్ణ పరిపక్వత చూపించిన ప్రతిభాశాలి ప్రసాదమూర్తి అని పలువురు ప్రముఖ కవులు, రచయితలు అన్నారు. శనివారం రాత్రి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కవి సంధ్య సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కవి, రచయిత ప్రసాదమూర్తి రచించిన మూడు దీర్ఘ కవితల పుస్తకాలు 'యుద్ధమే శాంతి', 'పాదం కింద కాలం', 'ప్రమూ గీతం' తోపాటు హిందీ అనువాద కవితా సంపుటిల పరిచయ సభ నిర్వహించారు. పుస్తక పరిచయ సభలో ప్రముఖ కవి కె.శివారెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కవి, విమర్శకులు వాడ్రేవు చిన వీరభద్రం, సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్, కవి, విమర్శకులు, సీనియర్ పాత్రికేయులు ఎన్.వేణుగోపాల్, రచయిత్రి స్వేచ్ఛ, మౌలానా ఆజాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి.వి.రత్నాకర్‌లు పుస్తకాలను ఆవిష్కరించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


బీఆర్ఎస్‌లో చేరిన పాస్టర్లు, క్రైస్తవులు

ఫిలింనగర్: ఖైరతాబాద్ నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిలింనగర్ బాబు నాయుడు నగర్ బస్తీకి చెందిన బీఆర్ఎస్ నేత బి.పీటర్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నుంచి పెద్ద సంఖ్యలో యువకులు, క్రైస్తవులు బీఆర్ఎస్‌లో చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వీరందరికీ పార్టీ కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ... క్రైస్తవులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా క్రిస్మస్ పర్వదినానికి పేదలు కూడా ఆనందంగా పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్నామన్నారు. క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా దానం నాగేందర్ హామీ ఇచ్చారు. శామ్యూల్, దాస్, రాములు, సతీష్, రవిపాల్, అశోక్, ఆంటోని పాల్గొన్నారు.

14న భారీ బైక్ ర్యాలీ: ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని ఈ నెల 14న నియోజకవర్గం నుంచి దాదాపు రెండు వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 14న సీఎం కేసీఆర్ ఆవిష్కరిస్తారన్నారు. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు దేదీప్య విజయ్, రాజ్‌కుమార్ పటేల్, సి.ఎన్.రెడ్డి, నేతలు సంజీవ, ప్రదీప్, సంతోష్, కృష్ణమోహన్, మన్సూర్, విజయ్‌సింహారెడ్డి, షరీఫ్, నాగరాజు, నర్సింగ్‌దాస్ పాల్గొన్నారు.

కాగడాల ప్రదర్శన



బంజారాహిల్స్: వైఎస్సార్ టీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అధినేత్రి వై.ఎస్.షర్మిల రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనే డిమాండ్‌తో నిరంతరం పోరాటాలు చేస్తున్నారని ఆ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యర్రవరపు రమణ అన్నారు. ఫిలింనగర్‌లోని మహనీయుల చౌరస్తాలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ స్టూడెంట్ యాక్షన్ ఫర్ వేకెన్సీ అండ్ ఎంప్లాయ్‌మెంట్ టీ సేవ్ ద్వారా అన్ని పార్టీలు ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారన్నారు. నేతలు మాణిక్యం, జనార్దన్‌రెడ్డి, అంజనేయులు, అలెగ్జాండర్, శ్రీనివాస్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పట్టెడన్నం కోసం.. ప్రాణాలే పణంగా!

- ప్రమాదకరంగా బసవతారకం ఆస్పత్రి చౌరస్తా.. పరిసరాలు
- అన్నం కోసం రోడ్లపై పరుగులు తీస్తున్న అభాగ్యులు
- అతివేగంగా వస్తూ వారిని ఢీకొడుతున్న వాహనాలు
- మృత్యువాతపడుతున్న పేదలు.. సర్వత్రా ఆందోళన
- ప్రమాదాల్లో 17 మంది దుర్మరణం
- జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల మధ్య కొరవడిన సమన్వయం


ప్రమాదకరంగా వాహనాల మధ్య రోడ్డు దాటుతున్న రోగుల బంధువులు


బసవతారకం ఆస్పత్రి వద్ద ఆహారం కోసం పరుగులు తీస్తున్న అభాగ్యులు

> బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని బసవతారకం కేన్సర్ ఆస్పత్రి చౌరస్తాతోపాటు ఆ ప్రాంత రహదారులు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు ఇక్కడ నిత్యకృత్యం కాగా మృతుల కుటుంబాలు సైతం ఆగమవుతున్నాయి.

బంజారాహిల్స్: నగరంలోని పలు స్వచ్ఛంద సంస్థలు నిత్యం బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్దకు ఆహార పదార్థాలను తీసుకొస్తుంటాయి. ఆకలి తీర్చుకునేందుకు ఆతృతతో రోడ్డు దాటేందుకు యత్నిస్తున్న రోగుల బంధువులు, యాచకులను అవతలి వైపు నుంచి వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ క్రమంలో పలువురు మృత్యువాతా పడుతున్నారు. ఇలా గత ఏడాది ఇక్కడ రోడ్డు ప్రమాదాల బారిన పడి 17 మంది అమాయకులు మరణించడం అందరి హృదయాలను కలచివేసే అంశం. మరో వంద మంది వరకు పలు ప్రమాదాల్లో గాయపడి మంచానపడ్డారు.

- బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సగటున రోజుకొకటి చొప్పున రోడ్డు ప్రమాదాల కేసులు నమోదవుతున్నాయి. గ్రామాల నుంచి వస్తున్న రోగుల సహాయకులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.

సూచికలేవి?

- బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద రోజూ 20 నుంచి 30 మంది వరకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నదానం చేస్తుంటారు. ప్రముఖుల పుట్టిన రోజులు, వర్ధంతుల సందర్భంలో కూడా ఇక్కడ అన్నదాన కార్యక్రమాలు జరుగుతుంటాయి.
- ఓ సంస్థ అయితే ఇక్కడ రోజూ అన్నదానం చేస్తుంది.
- ఆయా సందర్భాల్లో సుమారు 300 మంది వరకు యాచకులు, 200 మంది వరకు రోగుల సహాయకులు ఆహార పదార్థాలను స్వీకరిస్తుంటారు. అన్నదానం చేసేందుకు వచ్చిన వాహనాల వద్దకు ఆకలితో ఉన్న అభాగ్యులు రోడ్డుపై వస్తున్న వాహనాలను పట్టించుకోకుండా పరుగులు తీస్తుంటారు. దీంతో వారు ప్రమాదాల బారిన.. ఒక్కోసారి మృత్యువాతా పడుతున్నారు.
- తెలంగాణ భవన్ వైపు నుంచి వచ్చే వాహనదారులు ఈ మలుపు వద్ద రోడ్డు దాటే వారిని ఢీకొడుతున్నారు.
- నందినగర్ వైపు నుంచి కేబీఆర్ పార్కు వైపు బస్ స్టాప్‌లకు వరద నీరు వెళ్లేందుకు సెంట్రల్ మీడియన్‌ను తవ్వారు. ఈ గోతిలో నుంచే చాలా మంది అటూ ఇటు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.
- దీనికి తోడు స్టడీ సర్కిల్ ఎదుట యూ టర్న్ ఉందనే విషయం సిగ్నళ్ల ద్వారా తెలపాల్సి ఉంది. ఎలాంటి సిగ్నల్ ఏర్పాటు చేయలేదు.
- ఇక్కడ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు దాటే వారిని అప్రమత్తం చేసేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అయితే అలాంటివి ఏమీ ఉండవు.

సమన్వయమేది?

- ప్రమాదకరంగా ఉన్న బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద ఇష్టమొచ్చినట్లుగా రోడ్డు దాటడం, సెంట్రల్ మీడియన్‌లో ప్రమాదకరంగా రాకపోకలు సాగేలా సందులు ఏర్పాటు చేయడం, సెంట్రల్ మీడియన్‌లోని పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి.
- జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడింది. ఈ రెండు విభాగాలు సమన్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
- బంజారాహిల్స్ పోలీసులు ఎన్నోసార్లు జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినా ఫలితం లేకుండా పోయింది. ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ఇక్కడ తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ఆహారం పంపిణీ చేస్తున్న ప్రాంతంలో పరిస్థితి ఇలా...

బీసీల వ్యతిరేకి బీజేపీకి గుణపాఠం తథ్యం

బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు కుమారస్వామి

లిబర్టీ: పార్లమెంటు వేసవి సమావేశాల్లో బీసీలు ఎదుర్కొంటున్న ఒక్క సమస్యనూ కేంద్ర ప్రభుత్వం పరిష్కరించిన దాఖలాలు లేవని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముమ్మాటికీ బీసీ వ్యతిరేక ప్రభుత్వమని నిరూపితం అయిందని.. రానున్న ఎన్నికల్లో బీజేపీకి బీసీలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల బిల్లు అంశంపై కేంద్ర ప్రభుత్వం వైఖరి ప్రకటించలేదని, అలాగే బీసీ జన గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం విధానం ఏమిటో స్పష్టం చేయలేదని దుయ్యబట్టారు. బీసీల పట్ల చిన్న చూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు 70 కోట్ల మంది బీసీలు సంఘటితంగా పోరాటం చేస్తారని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ భేష్



బంజారాహిల్స్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందరికీ ఆరోగ్యం అందించాలనే ఆలోచనతో టెంపెస్ట్ అడ్వర్టయిజింగ్ సంస్థ సాయి నగర్‌లో మహవీర్ ఆస్పత్రి అండ్ రీసెర్చ్ సెంటర్‌తో కలిసి ఉచిత ఈఎన్‌టీ, హెల్త్ చెకప్ నిర్వహించింది. పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లతో సహా మొత్తం 150 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దీంతోపాటు ఈఎన్‌టీ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రజలు తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయమని... పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో డాక్టర్ షేక్ షబ్బర్, డాక్టర్ సల్మాసుల్తానా, మనీషా తదితరులు పాల్గొన్నారు.

సందడిగా 'రన్ ఫర్ జీసస్'


మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్: ఏసు క్రీస్తు సూచించిన మార్గం మానవాళి అనుసరించదగ్గదని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సహకారంతో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. వెంకటగిరి నుంచి ప్రధాన రహదారి మీదుగా వెంగళరావునగర్, ఎర్రగడ్డ, రహమత్‌నగర్, బోరబండ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించింది. యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ర్యాలీ చేరుకుంది. ర్యాలీలో వందలాది మంది క్రైస్తవులు పాల్గొని ఏసుకే జయం అంటూ నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ దేదీప్య విజయ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలంతా సోదరుల్లా కలిసి మెలిసి అన్ని పర్వదినాలను జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏసురాజు, కోశాధికారి జోసఫ్ నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు రాకేష్ క్రిస్టోఫర్, యూత్ అధ్యక్షుడు విలియమ్స్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, బాలకృష్ణ, వేణు, పవన్ ముదిరాజ్, సత్యనారాయణ, కృష్ణ, కట్ట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమాజిగూడ డివిజన్ అమీర్‌పేటలో శనివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్‌లో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
– బంజారాహిల్స్

నూతన పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి

తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం


అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శించిన గజ్జెల కాంతం తదితరులు

ఖైరతాబాద్: ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం, 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 14న (అంబేడ్కర్ జయంతి) జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో శనివారం తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జల కాంతం ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గజ్జల కాంతం మాట్లాడుతూ... నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కుల మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి పతనం తప్పదని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, బీసీ సంఘాల జాక్ చైర్మన్ ఒరుగంటి వెంకటేష్ గౌడ్, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, సంచార జాతుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోలా శ్రీనివాస్ పూసల, నేతలు సంజీవ్ నాయక్, రవీంద్ నాయక్, నరేందర్, దుండాల రామకృష్ణ, వడ్డెరి సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, ప్రొఫెసర్ పి.వై. రమేష్, ప్రైవేటు ఉద్యోగుల సంఘం నాయకురాళ్లు తాండ్ర మేఘన, అనిత, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

సుత డిజైనరీ బొటిక్ ప్రారంభం


ప్రారంభోత్సవంలో డిజైనర్లు సుజాత, తనియా

బంజారాహిల్స్: మహిళలకు నచ్చే భారతీయ సంప్రదాయ దుస్తులను అందించేందుకు జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లో సుత పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన డిజైనరీ బొటిక్ శనివారం ప్రారంభమైంది. బొటిక్ నిర్వాహకులు సుజాత, తనియా బిశ్వాస్ ఈ బొటిక్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అత్యంత చారిత్రక ప్రాముఖ్యత కలిగిన హైదరాబాద్ నగరంలో కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా ట్రెడిషనల్, ఫ్యాషన్ కలబోతతో వస్త్రాలను అందించేందుకు ఈ స్టోర్‌ను ఏర్పాటు చేశామన్నారు.

విభజన హామీల అమలులో నిర్లక్ష్యం

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



హిమాయత్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ శ్రేణులు

హిమాయత్‌నగర్: ఎనిమిదేళ్లలో ఏఒక్క విభజన హామీనీ అమలు చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టడం సిగ్గుచేటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బీజేపీ తెలంగాణ ప్రజలను ద్రోహం చేస్తోందని, ద్రోహం చేసే పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద శనివారం ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇ.టి.నరసింహ, వి.ఎస్.బోస్, సీపీఐ సీనియర్ నాయకులు పి.ప్రేమ్‌పావని, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రమోహన్‌గౌడ్, పడాల నళిని, నిర్లేకంటి శ్రీకాంత్, నేతలు ఆర్.మల్లేష్, షంషుద్దీన్, ఆరుట్ల రాజ్‌కుమార్, ఆర్.బాలకృష్ణ, చైతన్య యాదవ్, ఒమర్ ఖాన్, లతీఫ్, ఆరిఫ్ ఖాన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

రహమత్‌నగర్: రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త ఇతర వ్యర్థాలను వేయకుండా జీహెచ్ఎంసీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ. 1000 జరిమానా విధిస్తామంటూ ఎస్పీఆర్ హిల్స్, బంగారు మైసమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో అధికారులు బ్యానర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్ల వద్దకు వచ్చే ఆటో కార్మికులకు మాత్రమే ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నారు.

చిన్నారులకు పండ్ల పంపిణీ



రహమత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు లవకుమార్ పుట్టిన రోజు వేడుకలు శనివారం రహమత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా జరిగాయి. ఎస్పీఆర్‌హిల్స్‌లో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దళిత యువరత్న రమేష్, నాయకులు సహదేవుడు, బాలయ్య, సతీష్, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

ఇబ్బంది పెట్టే అధికారులపై అట్రాసిటీ కేసులు

సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్



మాట్లాడుతున్న వెంకటేశన్

హిమాయత్‌నగర్: కార్మికులను ఉద్దేశ పూర్వకంగా ఇబ్బందులు పెట్టే అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని జీహెచ్ఎంసీ ఉన్నత అధికారులకు సూచించినట్లు నేషనల్ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్ తెలిపారు. జీహెచ్ఎంసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. అనంతరం అడిషినల్ కమిషనర్ మమతతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మికులకు అందుతున్న ఈఎస్ఐ, ఈపీఎఫ్, ఇన్స్యూరెన్స్ అంశాలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయని వాటిని గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్మికుల సమస్యల పై సుమోటోగా స్వీకరిస్తామని చెప్పారు. కేంద్రంలో ఉన్నట్లు రాష్ట్రంలో కూడా సఫాయి కర్మచారి కమిషన్ ఏర్పాటు చేయాలని గవర్నర్, ముఖ్యమంత్రులకు ఆయన విజ్ఞప్తి చేస్తానని పేర్కొన్నారు.

శశికాంత్‌కు దళితరత్న అవార్డు



శశికాంత్‌ను సత్కరిస్తున్న మేడిపాపయ్య, చెన్నయ్య

వెంకటేశ్వరకాలనీ: మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి శశికాంత్‌కు దళిత రత్న అవార్డు వరించింది. రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. అంబేడ్కర్ ఉత్సవ కమిటీ వర్కింగ్ చైర్మన్ మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న అనంతరం శశికాంత్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే తాను బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్నానని ఎంతో మంది దళితులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. పంజగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం పునః ప్రతిష్ఠ కోసం అనేక విజ్ఞప్తులు, నిరసనల రూపంలో అనేక పోరాటాలు చేశానన్నారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన పేర్కొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



హిమాయత్‌నగర్: నారాయణగూడలోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీదుర్గాదేవి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన వేడుకల్లో ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆమెను ఘనంగా సత్కరించారు.

బీఆర్ఎస్ యువనేత అరవింద్ ముందస్తు అరెస్ట్

ప్రధాని నరేంద్రమోడీ పర్యటన అనంతరం విడుదల


జూబ్లీహిల్స్ పీఎస్‌లో బీఆర్ఎస్ యువనేత అరవింద్

బంజారాహిల్స్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటన సందర్భంగా జూబ్లీహిల్స్ పోలీసులు శనివారం తెల్లవారుఝామున బీఆర్ఎస్ నేత అరవింద్ అలిశెట్టిని ముందుస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ప్రధాని పర్యటన పూర్తయిన అనంతరం మధ్యాహ్నం ఆయనను విడుదల చేశారు. గత ప్రధాని పర్యటనలో ఆయన రాకను నిరసిస్తూ అరవింద్ బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కుతో పాటు జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు తదితర ప్రాంతాల్లో నల్ల బెలూన్లు ఎగురవేశారు. ఈ వ్యవహారం అప్పట్లోనే జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అయింది. దీంతో ఈసారి కూడా అరవింద్ ప్రధాని రాకను నిరసిస్తూ నల్లబెలూన్లు ఎగురవేస్తారునే సమాచారం ఉండటంతో ఆయనను ముందస్తుగా అరెస్ట్ చేశారు. కాకతీయ హిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అరవింద్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 60 ఏళ్ల పోరాటం, వందలాది బలిదానాల అనంతరం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంపై ప్రధాని వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తే అరెస్ట్ చేస్తారా అని నిలదీశారు. బీజేపీయేతర ప్రభుత్వాలు కొనసాగుతున్న రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఆయా రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన నిధులను అడ్డుకుంటున్నారని దీంతో రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడటంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్థితికి నెట్టేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే గతంలో ప్రధాని పర్యటించిన సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. పౌరుడిగా శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు తనకు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

క్లుప్తంగా...

అమిత్ షాతో నల్లారి భేటీ



సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీలో చేరిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన ఈ భేటీలో సంస్థాగత వ్యవహారాల పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కర్ణాటక సీఎం బసవరాజు బొమ్మై, మాజీ సీఎం యడ్యూరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పార్టీ పరిస్థితులతో పాటు కర్ణాటక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఏపీ నేతల ప్రచారంపైనా చర్చించినట్టు చెబుతున్నారు. ఇక కిరణ్ చేరిక కార్యక్రమానికి దూరంగా ఉన్న రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు శనివారం ఢిల్లీలో భేటీ అయ్యారు.

పేపర్ లీక్ వెనుక పెద్ద కుట్ర : బల్మూరి

సాక్షి, హైదరాబాద్: టెన్త్ పేపర్ లీక్ అక్రమాలను బయట పెడతామనే తమను జైల్లో పెట్టారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆరోపించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితో కలిసి శనివారం గాంధీ భవన్‌లో వెంకట్ మీడియాతో మాట్లాడారు. హిందీ పేపర్ లీక్‌లో హరీష్ అనే విద్యార్థికి ఎలాంటి సంబంధంలేదని వరంగల్ కమిషనర్ చెప్పినా బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌కు ఉపశమనం కలిగిస్తూ కోర్టు స్టే ఇచ్చిందని, పరీక్షలు రాసే అవకాశం రావడం ఆనందంగా ఉందని వెల్లడించారు.

చిరుధాన్యాల ఎగుమతులు పెరగాలి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అన్నారు. 2023ను ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్‌గా ప్రకటించిన నేపథ్యంలో చిరుధాన్యాల ఎగుమతికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఎపెడా ప్రాంతీయ కార్యాలయంలో తెలంగాణలోని చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ప్రాసెస్డ్ ఫుడ్, పండ్లు తదితర రంగాలకు చెందిన ఎగుమతిదారులతో శనివారం ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

స్వచ్ఛ అఖండ గోదావరి

రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు నదీ జలాలు స్వచ్ఛం

- కాలుష్య నదీ ప్రాంతాల నుంచి గతేడాది గోదావరిని తొలగించిన సీపీసీబీ
- గతంలో గోదావరిలోకి యథేచ్ఛగా వ్యర్థ జలాలు.. 2018లో నదిని కాలుష్య కాసారంగా ప్రకటించిన సీపీసీబీ
- వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అఖండ గోదావరి పరిరక్షణకు చర్యలు
- ఎస్టీపీల నిర్మాణం.. మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి
- దాంతో స్వచ్ఛంగా మారిన జలాలు



సాక్షి, అమరావతి: ఒకప్పుడు కాలుష్య కాసారమైన అఖండ గోదావరి నది ఇప్పుడు స్వచ్ఛమైన జలాలతో కళకళలాడుతోంది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత గోదావరి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చర్యలతో ఇప్పుడు గోదావరి నీటిని నేరుగా తాగవచ్చని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) తెలిపింది. రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు అఖండ గోదావరి జలాలు స్వచ్ఛమైనవని సీపీసీబీ కూడా తేల్చింది. సీపీసీబీ గతేడాది నవంబర్‌లో గోదావరి జలాలపై అధ్యయనం చేసింది. జలాలు కాలుష్య రహితంగా మారినట్లు వెల్లడించింది. కాలుష్య కాసారాల జాబితా నుంచి అఖండ గోదావరిని తొలగించింది. మహారాష్ట్రలో నాసిక్ జిల్లాలోని పశ్చిమ కనుమల్లో సముద్రానికి 1,067 మీటర్ల ఎత్తున మొదలైన గోదావరి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా 1,465 కి.మీ.ల దూరం ప్రవహించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇందులో తెలంగాణలో భద్రాచలం మండలం రాయనపేట నుంచి ఆంధ్రప్రదేశ్‌లో రాజమహేంద్రవరం వరకూ ఉన్న గోదావరి నిత్యం ప్రవాహంతో నిండుగా కన్పించ డం వల్ల అఖండ గోదావరి అని పిలుస్తారు. రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు నదీ పరిసర ప్రాంతాల్లోని గ్రామాలు, రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ మురుగు నీటిని, వ్యర్థా లను యథేచ్ఛగా నదిలోకి వదిలేసేవి. పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండానే నదిలో కలిపే వారు. దాంతో గోదావరి జలాలు కలుషితమయ్యా యి. సీపీసీబీ 2018లో నిర్వహించిన అధ్యయనంలో అఖండ గోదావరి జలాల్లో పీహెచ్ 6.5 నుంచి 8.5, డీవో (డిజాల్వ్‌డ్ ఆక్సిజన్) లీటర్‌కు 5 మిల్లీగ్రాములు, కోలీఫామ్ వంద మిల్లీలీటర్లకు 1742, నీటిలో కరిగిన ఘన పదార్థాలు మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. దాంతో అఖండ గోదావరిని కాలుష్య కాసారాల జాబితాలో ఐదో విభాగంలో చేర్చింది. ఆ విభాగం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

నేడు స్వచ్ఛతకు చిరునామా

వైఎస్ జగన్ సీఎం అయ్యాక గోదావరి పరిరక్షణకు ప్రణాళిక రచించారు. నదీ తీర ప్రాంతంలోని గ్రామాలు, రాజమహేంద్రవరంలో మురుగు నీటిని, పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేశాకే నదిలో కలపాలని ఆదేశించారు. దాంతో నదీ తీర ప్రాంతాల్లో వ్యర్థ జలాలను శుద్ధి చేశాకే కలిపేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాజమహేంద్రవరంలో రోజుకు 80.6 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసేలా రెండు చోట్ల భారీ ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు)లను నిర్మించారు. వాటి ద్వారా రాజమహేంద్రవరం నగరం మురుగునీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదులుతున్నారు. పరిశ్రమల వ్యర్థాలను కూడా ఎస్టీపీలలో శుద్ధి చేశాకే వదులుతున్నారు. దాంతో అఖండ గోదావరి జలాలు స్వచ్ఛంగా మారాయి. అఖండ గోదావరి పరిరక్షణకు సీఎం జగన్ తీసుకున్న చర్యలను పర్యావరణవేత్తలు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.

జీవితమంటే తెలిసింది అక్కడే

- కాలేజీ రోజులను గుర్తు చేసుకున్న డీజీపీ అంజనీ కుమార్
- కిరోరిమల్ కాలేజ్ ఆలుమ్ని సమావేశం సందర్భంగా ఆడియో మెసేజ్ పంపిన పోలీస్‌బాస్

సాక్షి, హైదరాబాద్: ఉన్నతంగా ఎదిగేందుకు, జీవితంలో అనేక అంశాలను నేర్చుకునేందుకు కిరోరిమల్ కాలేజ్ వేదిక అయిందని డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. తాను చదివిన ఢిల్లీ యూనివర్సిటీలోని కిరోరిమల్ కాలేజ్ ఆలుమ్ని సందర్భంగా శనివారం ఆయన ఆడియో సందేశాన్ని పంపారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.దినేష్ కట్టర్ ఆహ్వానం పంపినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన కారణంగా తాను కార్యక్రమానికి హాజరుకాలేక పోయినట్టు వాయిస్ మెసేజ్‌లో పేర్కొన్నారు. ''1985లో నేను పాట్నా నుంచి ఢిల్లీకి వెళ్లాను. కిరోరిమల్ కాలేజీలో చేరినప్పుడు నాకు అంతగా ఏమీ తెలియదు. కాలేజీలో గడిపిన రోజులు, చదివిన చదువు, అధ్యాపకులు, సీనియర్లు చెప్పిన విషయాలే నాకు స్ఫూర్తి. అక్కడే జీవితం అంటే తెలిసింది. లక్ష్యమంటూ ఏర్పడింది. హాస్టల్ రూం నంబర్ 45 నాకు ఎప్పటికీ గుర్తుంటుంది. నేను ఐపీఎస్‌కు సెలక్ట్ అయ్యాయనన్న వార్త అక్కడ ఉండగానే విన్నాను'' అంటూ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో ఇప్పటికీ పనిచేస్తున్నట్టు మెసేజ్‌లో వివరించారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యులంతా కేసీఆర్ అనుచరులే..

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



నేరెళ్లలో బాధిత దళితులతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

సిరిసిల్ల: టీఎస్‌పీఎస్సీ సభ్యులంతా సీఎం కేసీఆర్ అనుచరులేనని, పేపర్ల లీకేజీ కేసులో ప్రభుత్వం వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తోందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. శనివారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంబేడ్కర్, కాన్షీరాం విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభల్లో మాట్లాడుతూ, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, సుమిత్ర, కారెం రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ.. అందరూ కేసీఆర్ అనుచరులేనన్నారు. వీరి కాల్‌డాటాను తీయాలని, అలాగే టాప్ 500 ర్యాంకర్ల వివరాలను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, డీజీపీ, కమిషన్ చైర్మన్‌లు ఎందుకు విలేకరుల సమావేశం పెట్టడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుత కమిషన్‌ను రద్దు చేయాలని, కొత్త కమిషన్ ఏర్పాటు చేసి పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు.



తిరుమల శ్రీవారిని శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రాజేశ్వరరావు, జస్టిస్ శ్రీదేవి, తెలంగాణ ఎన్నికల కమిషనర్ పార్థసారథి దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వీరికి వేద ఆశీర్వచనం అందించారు. -తిరుమల

శ్రీవారి దర్శనం కోసం 40 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం ఔటర్ రింగ్ రోడ్డు, శిలా తోరణం వరకు క్యూలు కిక్కిరిసిపోయాయి. వరుస సెలవులకు వారాంతపు రద్దీ తోడవడంతో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, తిరుమలలోని అన్నప్రసాద కౌంటర్లు, నారాయణగిరి ఉద్యానవనాలలో భక్తుల రద్దీనెలకొంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 50 వేల మంది యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నా రు. భక్తుల అధిక రద్దీ కారణంగా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు, ఎస్ఎస్‌డీ టోకెన్లు, దివ్య దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. కాగా, తిరుమల శ్రీవారిని శుక్రవారం 71,782 మంది దర్శించుకున్నారు. హుండీలో రూ.3.28 కోట్లు వేశారు. శ్రీవారి దర్శనానికి 40 గంటల సమయం పడుతోంది.

వాతావరణ సమాచారం ఇక నిరంతరం

- విశాఖ, మచిలీపట్నం డాప్లర్ రాడార్ కేంద్రాల ఆధునీకరణ
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యంత్ర పరికరాల అమరిక
- దీంతో ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని తెలుసుకునే వీలు



విశాఖలోని డాప్లర్ రాడార్ కేంద్రం

సాక్షి, విశాఖపట్నం: కచ్చితమైన వాతావరణ అంచనాల్లో భారత వాతావరణ విభాగానికి (ఐఎండీకి) ప్రపంచ దేశాల్లో పేరుంది. ఇప్పుడు తాజాగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఐఎండీ మరింత ముందుకెళ్తోంది. ప్రస్తుతమున్న రాడార్ కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు కొత్త రాడార్ కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తోంది. తూర్పు తీర ప్రాంతంలో అత్యధిక సామర్థ్యం కలిగిన ఎస్-బ్యాండ్ డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు విశాఖపట్నం, మచిలీపట్నం, చెన్నై, కోల్‌కతాల్లో ఉన్నాయి. వీటి పరిధి 500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంటుంది. ఆయా కేంద్రాల పరిధిలో అల్పపీడనాలు, వాయుగుండాలు, తుపాన్ల స్థితిగతులు, వాటి తీవ్రత, ప్రభావం, గమనం, గాలుల తీవ్రత, వర్షపాతం వంటి వాటిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ వేవ్స్ ద్వారా అంచనావేస్తూ ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని తెలియజేస్తాయి. రాడార్ కేంద్ర స్థానం నుంచి 18 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న మేఘాల తీరుతెన్నులనూ రికార్డు చేస్తాయి.

స్వదేశీ పరిజ్ఞానంతోనే..

ఈ నేపథ్యంలో.. ఐఎండీ ఇప్పుడు కోల్‌కతా, చెన్నై సహా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, మచిలీపట్నం డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రస్తుతమున్న డాప్లర్ రాడార్ పరికరాలు, యంత్ర సామగ్రికి బదులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంత్ర పరికరాలను అమర్చనున్నారు. ప్రస్తుతం నడుస్తున్న డాప్లర్ రాడార్ స్టేషన్లు విదేశీ టెక్నాలజీతో ఏర్పాటుచేసినవే. అయితే, ఆధునీకరణలో భాగంగా ఏర్పాటయ్యేవి మాత్రం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైనవే ఉండనున్నాయి.

ఇవీ ప్రయోజనాలు..

ప్రస్తుతమున్న డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు ప్రతి గంటకూ వాతావరణ సమాచారాన్ని అందిస్తున్నాయి. ఆధునీకరణలో భాగంగా ఇకపై నిరంతరం రాడార్ కార్యకలాపాలు కొనసాగుతాయి. ఫలితంగా అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని తెలుసుకునే వీలుంటుంది.

రెండు దశాబ్దాల క్రితం నాటివి..

విశాఖ, మచిలీపట్నం డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు 20 ఏళ్ల క్రితం ఏర్పాటయ్యాయి. వాటిలో అప్పుడప్పుడు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు కొత్తవి అమరిస్తే మరి కొన్నేళ్లపాటు అవాంతరాల్లేకుండా సమాచారం నిరంతరం అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

నగర వార్తలు

వీధి కుక్కల స్వైర విహారం

పీఏనగర్‌లో ముగ్గురు చిన్నారులపై దాడి




గాయపడిన చిన్నారులు

మియాపూర్: మియాపూర్‌లోని పీఏనగర్‌లో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు చిన్నారులపై దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. బాధిత కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పీఏనగర్‌కు చెందిన భీమయ్య, కవిత దంపతుల కుమారుడు మోక్షిత్ (6) శుక్రవారం రాత్రి తల్లితో కలిసి దుకాణానికి వెళ్లి వస్తుండగా వీధి కుక్కలు అతడిని వెంబడించి దాడి చేశాయి. అదే కాలనీకి చెందిన రవి, సుశీల దంపతుల కుమారుడు సిద్దరామేశ్వర్ (7) సోదరి శృతిలయతో కలిసి దుకాణానికి వెళ్లి వస్తుండగా కుక్కలు దాడి చేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. మరో వీధిలో చందు అనే బాలుడు కూడా కుక్కల దాడిలో గాయపడ్డాడు. బాధితులను తల్లిదండ్రులు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. వారం రోజులుగా కుక్కలు దాడులు చేస్తున్నాయని జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో బైక్‌లను వెంబడిస్తుండటంతో వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు.

మానవత్వం చాటిన పోలీసులు

- పరీక్ష కేంద్రంలో తల్లి..
- రెండు నెలల పసికందును లాలించిన కానిస్టేబుల్
- ప్రశాంతంగా ముగిసిన ఎస్ఐ రాత పరీక్ష



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

సాక్షి, సిటీబ్యూరో: సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం గ్రేటర్‌లో జరిగిన రాత పరీక్షకు వేలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించారు.

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ల పోలీసు ఉన్నతాధికారులు పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. రామంతాపూర్‌లోని ప్రిన్స్‌టన్ కాలేజీ, మీర్‌పేటలోని టీకేఆర్ కాలేజీల్లో పరీక్షా కేంద్రాలను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, కూకట్‌పల్లిలోని ప్రతిభ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ, జీడిమెట్లలోని రెయిన్ బో గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ సెంటర్లను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర పరిశీలించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 24 కేంద్రాల్లో 19,973 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. మేడ్చల్ జోన్ డీసీపీ టీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, కూకట్‌పల్లి ఏసీపీ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు, ట్రాఫిక్ సీఐ నగేష్ తదితరులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.





శభాష్.. పోలీస్..

మణికొండ/మీర్‌పేట: పోలీసులు అంటే లాఠీల కాఠిన్యమే కాదు మానవత్వం కూడా ఉందని మరోసారి రుజువైంది. శనివారం గ్రేటర్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) తుది రాత పరీక్షలు జరిగాయి. పలు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంలో మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవటంతో పోలీసులు సహకరించి, మానవత్వం చాటుకున్నారు. ఓ గర్భిణికి పరీక్ష ప్రారంభ సమయం దాటిపోతుండటంతో మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తన కారులో ఎక్కించుకుని టీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎస్ఐ పరీక్ష కేంద్రం వద్ద దించి మానవత్వం చాటుకున్నారు. అలాగే గండిపేటలోని ఎంజీఐటీ కాలేజీ సెంటర్‌లో ఓ లేడీ కానిస్టేబుల్ మాతృత్వాన్ని చాటుకుంది. సెంటర్ వద్దకు రెండు నెలల పసికందుతో అఖిల అనే అభ్యర్థి పరీక్ష రాసేందుకు వచ్చింది. తల్లి పరీక్ష రాస్తుండగా చంటి బిడ్డను కానిస్టేబుల్ కన్యాకుమారి లాలిస్తూ డ్యూటీ చేసింది. పరీక్ష ముగిసి బయటికి వచ్చిన అనంతరం పోలీసుల మానవత్వానికి అందరూ సలాం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ శాంతాసిన్హా

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ శాంతాసిన్హా అన్నారు. ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాంతాసిన్హా మాట్లాడుతూ దేశంలో జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పథకాన్ని అర్థాంతరంగా నిలిపివేయడం దారుణమన్నారు. బాల కార్మికులను ఆదుకునేందుకు జాతీయ స్థాయిలో ఉన్న ఒకే ఒక్క పథకాన్ని రద్దు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణను బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పాలకులు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. 99 శాతం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించినట్లు అధికారులు కాగితాల్లో నమోదు చేస్తున్నారని విమర్శించారు. పాఠశాలల సంఖ్యను పెంచాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో 18 ఏళ్లలోపు పిల్లల జాబితాను సిద్ధం చేయాలన్నారు. జాబితాలో పేర్కొన్న వారి రక్షణపై తరచూ సమీక్షించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు దేవయ్య, రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరం సౌత్ ఇండియా సభ్యులు సీహెచ్ మురళీమోహన్, ఎం.ఏ.సలీం, మదర్స్ అసోసియేషన్ కన్వీనర్ భాగ్యలక్ష్మి, నాగరాజు, నిమ్మయ్య, హాస్సెన్, దివ్య, జానకీ ఫౌండేషన్ రాచమల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతులకు స్వస్తి పలకాలి

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్: విద్యార్థినులు పాత పద్ధతులకు స్వస్తి పలుకుతూ కాలంతో పాటు మారాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఫిక్కీ లేడీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్, వెండింగ్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పీరియడ్స్ నిర్వహణలో పాత పద్ధతులకు దూరంగా ఉండాలని సూచించారు. మారుతున్న కాలంతో పాటు నేటి తరం బాలికలు కూడా మారాలన్నారు. శానిటరీ ప్యాడ్స్ ఉపయోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. పీరియడ్స్ అనేవి సహజమైన, జీవసంబంధమైన ప్రక్రియ అన్నారు. ఎఫ్ఎల్‌వో చైర్ పర్సన్ రీతూషా మాట్లాడుతూ... తమ సంస్థ సస్టేన్ హర్ హెల్త్ చొరవ కింద మిషన్లు, ప్యాడ్లను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. పీరియడ్స్ కారణంగా ఎవరూ పాఠశాలకు గైర్హాజరు కావొద్దనేదే తమ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేతా అగర్వాల్, కనికాజైన్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్బీటీ నగర్ పాఠశాలకు ప్యాడ్ వెండింగ్ మిషన్‌ను అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి

భాషపై స్పష్టత అవసరం



సాక్షి టీవీ న్యూస్ రీడర్ అనుశ్రీకి పురస్కారం అందజేస్తున్న జస్టిస్ రామలింగేశ్వరరావు

చిక్కడపల్లి: తెలుగు టీవీ చానెళ్లలో పనిచేస్తున్న న్యూస్ రీడర్లకు భాషపై స్పష్టత ఉండాలని ఆంగ్ల పదాలు ఎక్కువగా వాడరాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏ.రామలింగేశ్వరరావు అన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై ఆరాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో టీవీ న్యూస్ ప్రజెంటర్లకు జీవిత సాఫల్య పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రామలింగేశ్వరరావు పురస్కారాలు అందజేశారు. సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ ఆకాశవాణి తొలిరోజుల్లో తెలుగులో జగ్గయ్య, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, పీఎస్ ఆంజనేయశాస్త్రి తదితరులు తెలుగు వార్తలు చదివేవారన్నారు. వారి భాషలో స్పష్టత ఉండేదన్నారు. కళాభిమాని హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో చిల్లా రాజశేఖర్‌రెడ్డి, ఫరీద్‌బాబు, లంకా లక్ష్మీనారాయణ, శైలజ తదితరులు పాల్గొన్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో 'సాక్షి' టీవీ న్యూస్ రీడర్ అనుశ్రీ, టీవీ.9 శ్రీలత, కాంతి కిరణ్, ఏబీఎన్, యాదగిరి దూరదర్శన్ గౌతమ్‌కుమార్, 10 టీవీ సుమలత, టీ న్యూస్ కవితారెడ్డి తదితరులు ఉన్నారు.

ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- 11న సిద్దిపేటలో రెడ్డి, ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

కవాడిగూడ: ముఖ్యమంత్రి కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో చేసిన వాగ్దానాలకు అనుగుణంగా రెడ్డి, వైశ్య కుల పేదల సంక్షేమం కోసం, ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతికి ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. శనివారం దోమలగూడలోని సంఘం కార్యాలయంలో ఓసీ, రెడ్డి, ఆర్యవైశ్య సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రతినిధుల ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. మరో 8 నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో తక్షణమే ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓసీల్లోని ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు విదేశాల్లో విద్యాభ్యాసానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు.రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 11న సిద్దిపేటలో నిర్వహించనున్న నిరసన దీక్షకు ఓసీ సామాజిక వర్గాలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కేశవ రెడ్డి, బి.శ్రీనివాస్, పురుషోత్తమరావు, రామిరెడ్డి, నర్సింహారెడ్డి, తాడిశెట్టి పశుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలాడి రామారావు

భూదాన్ భూములు పేదలకు దక్కేంత వరకు పోరాటం





మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి, కీసర భూదాన్ భూముల్లో జెండాలు పాతిన దృశ్యం

కీసర: కీసరలోని భూదాన్ భూములు పేదలకు దక్కేంత వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం కీసరలో సీపీఐ, బీకేఎంయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. మొదట కీసర చౌరస్తా నుంచి వేలాదిమంది పేదలతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక విద్యుత్ కార్యాలయ సమీపంలోని భూదాన్ భూమిలో జెండాలు పాతేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 2007లో కీసరలోని 22 ఎకరాల భూమిలో అప్పటి సీపీఐ నేత బర్దన్ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారన్నారు. కొన్ని రోజుల తర్వాత అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించిందన్నారు. అయితే ఇప్పటివరకు నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయలేదన్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలని , లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, స్వంత స్థలం ఉన్న పేదలకు రూ. 6 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాలమల్లేష్ మాట్లాడుతూ భూదాన్ భూముల్లో జెండాలు పాతేందుకు వచ్చిన మహిళలు , నిరుపేదలపై బీఆర్ఎస్ గుండాలు దాడిచేశారని, వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, కృష్ణమూర్తి, శంకర్, వివిధ తదితరులు పాల్గొన్నారు.

వైరల్

ప్రియాంకుడు!



ఆర్టిస్ట్ జోస్ ఆంటోనియో సలిబ టాలెంట్‌ను చూసి 'నువ్వు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంటే ఇంటెలిజెంట్ నాయనా' అని ముచ్చటపడిపోతున్నారు నెటిజనులు. మంత్రదండంలాంటి తన డిజిటల్ పెన్‌తో కనుబొమలు, చుబుకం, పెదవులు, ముక్కు, తలకట్టు... మారుస్తూ క్షణాల వ్యవధిలో ప్రియాంక చోప్రాను అందమైన పురుషుడిగా మార్చేశాడు జోస్.

'ప్రియాంక చోప్రా యాజ్ ఏ మ్యాన్' టైటిల్‌తో ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. 4.1 మిలియన్‌ల వ్యూస్ వచ్చాయి.

'గివ్ హిమ్ ఏ నేమ్' అని అని నెటిజనులను అడిగాడు జోస్.

ప్రియాంక్ కుమార్, ప్రియ నందన్, ప్రేమ్ చోప్రా... ఇలాంటి పేర్లు ఎన్నో కనిపించాయి. ఈ ప్రియాంకుడిని కొందరు జాన్ అబ్రహాం, నీరజ్ చోప్రా(జావెలిన్ త్రో స్టార్)తో పోల్చారు. 'ఎక్కడా కృత్రిమత్వం కనిపించడం లేదు' అంటూ చాలామంది జోస్ ప్రతిభను వేనోళ్ల పొగిడారు.

వన్ అండ్ వోస్లీ



కెనడియన్ హెల్త్ అండ్ బ్యూటీ ఇన్‌ఫ్లూయెన్సర్ క్రిస్సీ బ్రియెల్ 'స్టాప్ పీరియడ్ క్రాంప్స్ ఇన్ మినిట్స్' పేరుతో చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో 2.8 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకుంది.

పీరియడ్స్ బాధ నుంచి ఉపశమనానికి 'వన్ అండ్ వోస్లీ ట్రిక్' అని ఢంకా బజాయించి చెబుతుంది క్రిస్సీ.

'ఇది ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెషర్ మెథడ్‌లను పోలి ఉంది' అంటున్నారు కొందరు విశ్లేషకులు. ఆక్యుపంక్చర్ పెన్‌తో తన చెవిలో మసాజింగ్ చేస్తున్న దృశ్యం వీడియోలో కనిపిస్తుంది. మూడు నుంచి అయిదు నిమిషాల పాటు ఇలా చేయాలట.

ప్రేమభాష



ఎంత టెక్నాలజీ పెరిగినా ఆనాటి ప్రేమలేఖల వైభోగమే వేరు! ఇప్పుడు 'లవ్ మెసేజ్'లు తప్ప లవ్ లెటర్స్ కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో పాత ప్రేమలేఖలు అపురూపంగా అనిపిస్తాయి.

పద్దెనిమిది సంవత్సరాల క్రితం భర్త (ఈ లేఖ రాసేనాటికి పెళ్లి కాలేదు) రాసిన ప్రేమలేఖను బెంగళూరులోని చాణక్య యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి స్వరూప ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది.

ఇల్లు శుభ్రం చేస్తుండగా ఆమెకు దొరికిన అపూర్వమైన నిధి ఈ ప్రేమలేఖ.

ఈ ప్రేమలేఖను చూస్తూ 'రాశా...లేక లేక ఒక ప్రేమలేఖ' అని పాడుకుంటూ తమ ప్రేమలేఖల్లోకి వెళుతున్నవారు ఎందరో!

'లవ్లీ...ఈ ప్రేమలేఖ ఇంగ్లీష్‌లో కాకుండా మీ మాతృభాషలో ఉంటే ఎంతో బాగుండేది' అని ఒక యూజర్ స్పందించారు.

అయితే వారి మాతృభాషలు వేరు... ప్రేమభాష మాత్రం ఒక్కటే!

ఇన్‌స్పైరింగ్ కపుల్



కోవిడ్ పరిణామాలు ఎందరో వ్యాపారులను దెబ్బతీశాయి. అప్పుల పాలయ్యేలా చేశాయి. కోవిడ్ దెబ్బతో హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన అనితా సచ్‌దేవ్, ప్రదీప్ సచ్‌దేవ్ దంపతులు రోడ్డున పడ్డారు. కోవిడ్ కల్లోలంతో వీరు నడిపే ప్రింటింగ్ ప్రెస్ మూతపడింది.

వెయ్యి రూపాయల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో చిన్న ఫుడ్‌స్టాల్ ప్రారంభించారు. ఇక్కడ అమ్మే ఖడీ చావల్, రజ్మీ చావల్‌లు సూపర్‌హిట్ అయ్యాయి.

'పిల్లల చదువుల సంగతి ఎలా ఉన్నా రోజువారి అవసరాలకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి ఎన్ని రోజులని నెట్టుకొస్తాం! అందుకే ఫుడ్‌స్టాల్ మొదలు పెట్టాలనుకున్నాం. తెలిసినవారు చూసి నవ్వుతారేమో అనే సందేహం వచ్చింది. ఏం తప్పు చేశామని నవ్వుతారు అని మాకు మేమే సర్ది చెప్పుకున్నాం. మొదట్లో ఒక కాలనీలో మొదలు పెట్టిన ఫుడ్‌స్టాల్ కొన్ని కారణాల వల్ల మూతపడింది. అయినా ధైర్యం కోల్పోకుండా గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో మొదలుపెట్టాం. ఇక్కడ మాకు బాగా కలిసి వచ్చింది' అంటుంది అనితా సచ్‌దేవ్.

నిజానికి ఈ దంపతులకు ఫుడ్‌బిజినెస్‌లో ఎలాంటి అనుభవం లేదు. అయితే అవసరమే అన్నీ నేర్పిస్తుంది కదా!

గ్రీన్‌ఫీల్డ్ ఫుడ్‌స్టాల్ విజయవంతం అయిన ఉత్సాహంతో మరిన్ని ఫుడ్ స్టాళ్ల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు అనిత, ప్రదీప్‌లు.

ఈ ఫరీదాబాద్ దంపతుల స్టోరీ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'కోవిడ్ కల్లోలంతో భారీగా నష్టపోయిన చిరువ్యాపారులలో చాలామంది ఇప్పటికీ కోలుకోలేదు. అలాంటి వారికి ఈ స్టోరీ స్ఫూర్తిని ఇస్తుంది'

'ప్రింటింగ్ ప్రెస్‌ను నడిపిన మేము చిన్న ఫుడ్‌స్టాల్ నడపడం ఏమిటీ! అని వారు ఫాల్స్ ప్రెస్టేజికి పోయి ఉంటే స్టోరీ మరోలా ఉండేది. సరియైన నిర్ణయంతో ఎంతోమందికి స్ఫూర్తి ఇస్తున్న దంపతులకు అభినందనలు'...

ఇలాంటి కామెంట్స్ ఎన్నో సోషల్ మీడియాలో కనిపించాయి.

బ్యూటిప్



ప్రతిరోజూ టొమాటోలను ఎక్కువ మోతాదులో తీసుకుంటుంటే ఒంటి రంగుతోపాటు చర్మ లావణ్యం కూడా మెరుగవుతుంది.

వంటకోసం ప్రాణం ఇస్తాడు

ఇంటి అబ్బాయి
నయన్‌జ్యోతి సైకియా



వంట అమ్మ చేయాలి.. అది రూలట.
తర్వాత అమ్మాయి చేయాలి.. అది పెంపకం అట.
కాని అబ్బాయి చేస్తే? అబ్బాయి నేర్చుకుంటే?
వంట ద్వారానే విజేతగా మారితే?
అస్సాంలో టీ తోటల్లో కార్మికుడిగా ఉన్న
నయన్‌జ్యోతి సైకియా వంట మీద ధ్యాస పెట్టాడు.
మునివేళ్ల మంత్రం నేర్చాడు.
మాస్టర్ చెఫ్ పోటీలో విజేతగా నిలిచి
25 లక్షల ప్రైజు సాధించాడు.
అమ్మ ఊరికెళితే కర్రీ పాయింట్ వైపు అడుగులు వేసే
పుత్రరత్నాలు ఇతని నుంచి నేర్చుకోవాల్సింది ఉంది.

27 ఏళ్ల నయన్‌జ్యోతి సైకియాకు రాని వంట లేదు. మూడు నెలల పాటు ముంబైలో 'మాస్టర్ షెఫ్' రియాలిటీ షో కోసం ఉండి, రకరకాల వంటలు చేసి, భేష్ అనిపించుకుని, వారం క్రితం 25 లక్షల రూపాయల మొదటి ప్రైజ్ గెలిచాక ఎగువ అస్సాంలో ఉండే అతని ఊరి ప్రజలు ఉత్సవం జరుపుకుంటూ, ట్రోఫీతో తిరిగి వస్తున్న అతనికి స్వాగతం చెప్పడానికి రకరకాల వంటలు చేయిస్తూ 'ప్రత్యేకంగా ఏం చేయించమంటావ్' అని అడిగితే నయన్‌జ్యోతి సైకియా 'ఏం వద్దు... మా ఇంట్లో చేసే టొమాటో చేప కూర చాలు' అన్నాడు. దాదాపు రెండు వేల మంది అతనికి స్వాగతం చెప్పడానికి ఊరిలో జమ అయితే ఈ కూర నాలుకకు తగిలాకే 'అమ్మయ్య... ఇప్పటికి మన ఊరు చేరినట్టయ్యింది' అని నవ్వాడు.

ఇవాళ నయన్‌జ్యోతి సైకియాను అస్సాం అంతా తనవాడు అని గర్వంగా చెప్పుకుంటోంది. అతను ఆస్కారో నోబెలో తేలేదు. కేవలం వంట ద్వారానే తన ప్రాంతం తల ఎత్తుకు తిరిగేలా చేశాడు.

'నేను జీవితంలో ఇప్పటికీ పెద్ద రెస్టరెంట్‌కు వెళ్లలేదు. మా ఊళ్లో లేకపోవడం వల్ల. అంత డబ్బు లేకపోవడం వల్ల. కాని పెద్ద రెస్టరెంట్‌లలో చేసేవన్నీ నేను అంతకన్నా బాగా చేయడం నేర్చుకున్నాను'

మెకానికల్ ఇంజనీర్

నయన్‌జ్యోతి సైకియా సొంత ఊరు తిన్‌సుకియ. ఇది గౌహతికి 490 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సైకియా తండ్రి టీ ఎస్టేట్‌లలో పని చేస్తాడు. రైతు. 2018లో గౌహతిలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన సైకియా ఊరికి తిరిగి వచ్చి టీ ఎస్టేట్‌లో తండ్రి పనికి సాయంగా ఉంటూ వచ్చాడు. నిజానికి చిన్నప్పటి నుంచి ఇంట్లో వంట విషయంలో సాయం చేస్తూ వచ్చిన సైకియాకు వంట మీద రోజు రోజుకీ ఆసక్తి పెరిగిపోయిందని ఇంటి వాళ్లు గుర్తించలేదు. అది ఒక ముఖ్య ఉపాధి అని కూడా భావించలేదు. కాని సైకియా మాత్రం తన బెడ్‌రూమ్‌లో ఒక మూల చిన్న స్టవ్‌ను ఏర్పాటు చేసుకొని రకరాల వంటలు తయారు చేయడం మొదలుపెట్టాడు. ఇంటర్ వరకూ ఇది కొంత రహస్యం గా సాగినా ఇంజనీరింగ్ కోసం గౌహతికి వెళ్లాక ఆ నాలుగేళ్లు అతని ప్రయోగాలకు అడ్డు చెప్పేవారు లేకపోయారు.

నార్త్ ఈస్ట్ అంటే మాంసాహారం అని ఎక్కువమంది అనుకుంటారు. నేను శాకాహారం రెసిపీలు కూడా చేసి చూపించాను. మణిపూర్ నల్లబియ్యంతో సంగటి వొండితే వారికి బాగా నచ్చింది. ఇక రకరకాల పాస్తాలు చేయడంలో నన్ను మించినవారు లేరు.
– నయన్‌జ్యోతి సైకియా

ఇంటర్‌నెట్ గురువు

'నాకు గురువులు లేరు. వంట శాస్త్రం కాలేజీకి వెళ్లి చదువుకోలేదు. నాకు వచ్చిందంతా ఇంటర్‌నెట్‌లో రకరకాల షెఫ్‌లను ఫాలో అయి నేర్చుకున్నదే. నేను మంచి ఫొటోగ్రాఫర్ని. నేను చేసిన వంటలను చాలా ఆకర్షణీయంగా ఫొటోలు తీసి ఇన్‌స్టాలో పెట్టేవాణ్ణి. అలా అందరి దృష్టి నా మీద పడింది. ప్రఖ్యాత షెఫ్ వికాస్ ఖన్నా నా ఇన్‌స్టా పేజీలో నా వంటలను చూసి నన్ను వెతుక్కుంటూ అన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించి మా ఊరు వచ్చారు. మా ఇంట్లో మా సంప్రదాయ వంటలు వండి చూపించారు. నన్ను మాస్టర్ షెఫ్ ప్రోగ్రాంలో పార్టిసిపెంట్‌గా తీసుకెళతానని అడిగారు.


గట్టిపోటీలో ఈశాన్య రుచులు చూపి

'మాస్టర్ షెఫ్' రియాలిటీ షో అంటే మాటలు కాదు. కొమ్ములు తిరిగిన పార్టిసిపెంట్‌లు వస్తారు. అనుభవం సంపాదించుకున్నవారు వారిలో ఉంటారు. వారందరితో తలపడి మొదటి స్థానానికి వెళ్లడం చాలా గొప్ప. అదీ గాక జడ్జీలను మెప్పించాలి. ఈ షోకు జడ్జీలుగా వచ్చిన రణ్‌వీర్ బ్రార్, గరిమ అరోరా, వికాస్ ఖన్నాను ఆకట్టుకున్నాడు సైకియా. 'అందుకు కారణం నేను నా వంటల్లో మా ఊరి దినుసులను దాదాపుగా వాడటం. వాటితో ప్రయోగాలు చేయడం.' అంటాడు సైకియా.

ఎన్నో అడ్డంకులున్నా ఇంత విజయం సాధించాక పెద్ద పెద్ద రెస్టరెంట్లే అతణ్ణి భాగస్వామిని కమ్మని అడుగుతున్నాయి. విజయం అంటే ఇది. కోరుకున్న కలను ఛేదించాలంటే ఇలాంటి పట్టుదలే ఉండాలి.

హెల్త్

కొన్ని ఆరోగ్య సమస్యలు త్వరగా తగ్గడానికి స్టెరాయిడ్స్ తీసుకోవాల్సి వస్తుంది. దాంతో వాటి సాలభ్యాలూ, సమస్య వెంటనే తగ్గిన భావనతో వచ్చే హాయిదనం గుర్తొచ్చి కొందరు వాటిని మళ్లీ మళ్లీ వాడుతుంటారు. దాంతో 'కుషింగ్ సిండ్రోమ్' అనే వ్యాధి వస్తుంది. కార్టికోస్టెరాయిడ్స్ ఎక్కువగా వాడటం వల్ల గానీ, లేదా ఏదైనా కారణాలతో ఒంట్లోనే కార్టిసోల్ (అనే స్టెరాయిడ్) ఎక్కువగా ఉత్పత్తి కావడం వల్ల అనేక అనర్థాలను కల్పించే ఈ సిండ్రోమ్‌కు దారితీస్తుంది కాబట్టి దీన్ని 'హైపర్ కార్టిసోలిజమ్' అని కూడా అంటారు. ఈ వ్యాధిపై అవగాహన కాస్త తక్కువే. అయితే స్టెరాయిడ్స్‌తో తెరపి కలగడంతో తర్వాతి అనర్థాలు గుర్తించలేక కొందరు డాక్టర్ సూచించనప్పటికీ వాడేస్తుంటారు. దాంతో ఇటీవల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.



● కుషింగ్ సిండ్రోమ్...
అనేక వ్యాధుల లక్షణాలతో అయోమయం!

ఏ వ్యాధో తెలియని అయోమయాన్ని కలిగించే అనేక లక్షణాలతో కూడిన ఈ ఆరోగ్య సమస్యను 1912లో మొట్టమొదటిసారి నిర్దుష్టంగా ఇది ''పాలీ గ్లాండ్యులార్ సిండ్రోమ్'' అని చెప్పే ఈ ఆరోగ్య సమస్యను తొలిసారిగా అమెరికన్ న్యూరోసర్జన్ డాక్టర్ హార్వే కుషింగ్ కనిపెట్టారు. దాంతో ఆయన పేరిట ఈ వ్యాధిని 'కుషింగ్ సిండ్రోమ్'గానూ పిలుస్తారు.

కుషింగ్ సిండ్రోమ్ అంటే...

దేహంలో కార్టిసోల్ హార్మోన్ అవసరమైన మోతాదుల కంటే ఎక్కువగా ఉత్పత్తి కావడంతో అనేక వ్యాధుల్లో కనిపించే చాలా లక్షణాలు ఈ సిండ్రోమ్ ఒక్కదానిలోనే కనిపిస్తాయి. ఉదాహరణకు అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, థైరాయిడ్ వంటి అనేక సమస్యల్లోని చాలా లక్షణాలు కనిపిస్తాయి. పిల్లల్లో ఈ వ్యాధి వస్తే వారిలో ఊబకాయం, ఎత్తు పెరగక పోవడం (లేదా పెరగడం బాగా ఆలస్యం కావడం), పిల్లల్లోనూ హైబీపీ వంటి లక్షణాలు కనిపించవచ్చు.

కారణాలు : తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు అడ్రినల్ గ్లాండ్ నుంచి కార్టిసోల్ హార్మోన్ ఎక్కువగా వెలువడుతుంది. దీనివల్ల రక్తపోటు పెరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఇమ్యూన్ వ్యవస్థ బలహీనం కావడం; కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు, ప్రోటీన్లు వేగంగా దహనమై శక్తిగా మారడం జరుగుతాయి. ప్రమాదం నుంచి త్వరగా తప్పించుకునేందుకు లేదా పోరాడేందుకు ఇలా జరగడం అవసరం. అలాంటి సమయాల్లో శరీరం ఈ విధమైన రెస్పాన్స్‌ను ప్రదర్శిస్తుంది. కార్టికోస్టెరాయిడ్స్‌నూ, కార్టిసోల్స్‌ను దేహంలోకి ఇంజెక్షన్ ద్వారా ఎక్కువ మోతాదుల్లో ఇవ్వాల్సిన పరిస్థితుల్లో ఈ అనర్థాలన్నీ దేహంలో జరిగిపోయి... ఈ వ్యాధికి కారణమయ్యేందుకు అవకాశాలెక్కువ. అంతేకాదు... పిట్యుటరీ గ్రంథిపై ట్యూమర్ లేదా అడ్రినల్ అడెనోమా (కిడ్నీలపై వచ్చే ట్యూమర్) వల్ల ప్రభావితమై అడ్రినల్ గ్రంథులు అతిగా పనిచేసి కార్టిసోల్ హార్మోన్‌ను అతిగా పనిచేయడం వల్ల కూడా ఈ వ్యాధి రావచ్చు.

లక్షణాలు: ● బరువు పెరగడం, ముఖంలో కొవ్వు పేరుకోవడం (దాంతో ముఖం గుండ్రంగా అయిపోవడంతో ఈ లక్షణాన్ని 'మూన్ ఫేస్' అని పిలుస్తారు). ● నడుము దగ్గర, భుజాల మీద, మెడ వెనక భాగంలో కొవ్వు పేరుకుంటుంది. (మెడ వెనక భాగంలో కొవ్వు బాగా పేరుకుని గూనిలా కనిపించడం, అది దున్నపోతు మూపురంలా ఉండటంతో ఈ లక్షణాన్ని 'బఫెలో హంప్' అని కూడా అంటారు). పొత్తికడుపు చుట్టూ కొవ్వు బాగా పేరుకుని త్వరగా మధుమేహానికి దారితీయవచ్చు. ● మహిళల్లో రొమ్ములతో పాటు మహిళలూ, పురుషులిరువురిలోనూ ఛాతీ, భుజాలు, పొట్ట, తొడలు బాగా సాగిపోయి వాటి మీద పర్పుల్ రంగులో చారికల్లా 'స్ట్రైచ్ మార్క్స్' కనిపిస్తాయి. ● ముఖం నల్లగా మారిపోవచ్చు. ముఖమ్మీద అతిగా మొటిమలూ రావచ్చు. ● చర్మం బాగా పలుచబారి, ఏ చిన్న దెబ్బ తగిలినా తేలిగ్గా గాయమవుతుంది. పైగా మానడం కష్టమవుతుంది. చర్మంతో పాటు దేహానికి ఇన్ఫెక్షన్లు తరచూ వస్తుంటాయి. ● ఆస్టియోపోరోసిస్ రావచ్చు ● నీరసం, నిస్సత్తువ ● తీవ్రమైన మతిమరపు ● మహిళల్లో పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం వంటి గైనిక్ సంబంధిత సమస్యలు వారిని వేధిస్తుంటాయి. అవాంఛిత రోమాలు పెరగవచ్చు.

ఇవేగాకుండా మధుమేహపు లక్షణాలైన రక్తంలో చక్కెర బాగా పెరిగిపోవడం, అతి దాహం, అతిగా మూత్రానికి వెళ్లాల్సి రావడంతోపాటు హైబీపీ, తలనొప్పి, తరచూ మూడ్స్ మారిపోవడం, విపరీతంగా కోపం వచ్చేస్తూ ఉండటం, కుంగుబాటు (డిప్రెషన్) రావచ్చు.

నిర్ధారణ: ఈ వ్యాధి నిర్ధారణ ఒకింత కష్టమైన పని. అనేక వ్యాధుల్లో కనిపించే లక్షణాలన్నీ కలగాపులగంగా కనిపించడం వల్ల నిర్ధారణ కష్టం. పైగా అనేక కారణాలు సైతం కుషింగ్ సిండ్రోమ్‌కు దారితీయడం వల్ల కూడా నిర్ధారణ కష్టమవుతుంది. అందుకే చాలా నిశితమైన పరిశీలన, పరీక్షల తర్వాతే దీని నిర్ధారణ జరుగుతుంది. ముఖ్యంగా భుజాల మధ్య మూపురంలా కనిపించే గూని, స్ట్రైచ్ మార్క్స్, తేలిగ్గా తగ్గని గాయాలు/పుండ్ల వంటి లక్షణాలు ఈ వ్యాధిని పట్టివ్వడంలో కీలకమవుతాయి. ఇవిగాక ఈ కింద పేర్కొన్న కొన్ని పరీక్షలూ ఇందుకు ఉపయోగపడతాయి. అవి... ● ఉదయం 8 గంటలకు ఓ కార్టిసోల్ పరీక్ష నిర్వహిస్తారు. బయట ఎవరైనా ప్రిస్క్రయిబ్ చేయడం వల్ల దేహంలోకి చేరే 'ఎగ్జోజీనస్ గ్లూకోకార్టికోయిడ్స్' లేవని నిర్ధారణ చేసేందుకు నిర్వహించే పరీక్ష ఇది. ● 24 గంటల పాటు నిర్వహించే మూత్ర పరీక్షలో కార్టిసోల్స్‌ను పరిశీలిస్తే అవి పెరిగినట్లుగా కనిపించడం ద్వారా సమస్యను నిర్ధారణ చేస్తారు. ● సమస్య నిర్ధారణ కోసం కార్టిసోల్ మోతాదులు పెరిగాయని తెలుసుకోవడానికి మధ్యరాత్రి ఉమ్మి పరీక్షతో నిర్ధారణ చేస్తారు. ● ఒక మి.గ్రా. డెక్సామెథోసోన్ మధ్యరాత్రి ఇస్తారు. మర్నాడు ఉదయం కార్టిసోల్ హార్మోన్ పరీక్ష చేస్తారు. ఈ పరీక్షలో కార్టిసోల్ మోతాదు ఎక్కువగా ఉన్నట్లయితే కుషింగ్ సిండ్రోమ్ ఉన్నట్లుగా నిర్ధారణ చేస్తారు. ● ఇవేగాక మరికొన్ని రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, పిట్యుటరీ గ్రంథిపై ట్యూమర్ లేదా అడ్రినల్ అడెనోమా (మూత్రపిండాలపై వచ్చే ట్యూమర్)లను గుర్తించేందుకు కొన్ని స్కాన్స్, ఎమ్మారై వంటి పరీక్షలు చేయించడం అవసరం పడవచ్చు.

చికిత్స : పిట్యుటరీ గ్రంథిపైనా లేదా కిడ్నీలపై వచ్చే ట్యూమర్ సైజు పెరిగితే శస్త్రచికిత్స ద్వారా దాన్ని తొలగించాల్సి రావచ్చు. ఈ వ్యాధి చికిత్సలో కార్టిసోల్ ఉత్పత్తిని తగ్గించే మందులు ఉపయోగిస్తారు. చికిత్స తీసుకోవడంతో పాటు ఎత్తుకు తగినంతగా ఉండేలా బరువు తగ్గడం, ఆల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండటం, ఉప్పు బాగా తగ్గించడం, మనం తీసుకునే ఆహారంలో క్యాల్షియమ్, విటమిన్–డి మోతాదులు ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.



డా॥ కృష్ణారెడ్డి తాడూరి
సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్

మెడి టిప్
ఎగ్జిమా లేదా పోస్ట్ వైరల్ ఎగ్జింథిమ్ వస్తే...

కొందరు పిల్లల్లో అరచేతులు, అరికాళ్లలో దురదలు ఎక్కువగా వస్తుంటాయి. మడమల వద్ద కాళ్లు, అరిచేతుల్లో పగుళ్లు కూడా వస్తాయి. మరికొందరు పిల్లల్లోనైతే విపరీతమైన దురదతో పాటు అక్కడి చర్మం ఊడిపోతుంటుంది. ఈ సమస్యను ఎగ్జిమాగా చెబుతారు. ఇలా రావడం వచ్చి తగ్గిపోవడం సాధారణమే. అనేక కారణాల వల్ల ఇలా జరగవచ్చు. అయితే కొందరిలో ఏదైనా వైరల్ జ్వరాల వచ్చి తగ్గాక ఒళ్లంతా దద్దుర్లు, ఎర్రబారడం, తీవ్రమైన ర్యాష్ వస్తుంది. వైరస్ సోకిన తర్వాత వచ్చే ఈ అలర్జిక్ రూపాన్ని 'పోస్ట్ వైరల్ ఎగ్జింథిమ్' అంటారు. సాధారణంగా ఇది రెండు నుంచి మూడు వారాల్లో దానంతట అదే పూర్తిగా తగ్గిపోతుంది. చూడటానికి భయంగొలిపేలా అనిపించినా ఇది ప్రమాదకరం కాదు. ఈ కండిషన్ వచ్చినప్పుడు చేతులు తేమగా ఉంచుకోవడం (వెట్ సోక్స్), మాయిశ్చరైజింగ్ క్రీమ్స్ రాయడం వంటివి చేయాలి. జింక్ బేస్‌డ్ క్రీమ్స్ రాయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు, సూచనల మేరకు తక్కువ మోతాదు స్టెరాయిడ్స్ (మైల్డ్ స్టెరాయిడ్స్) వల్ల ఉపశమనం పొందవచ్చు. అప్పటికీ తగ్గక పోయినా, చేతులు, కాళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చినా, లక్షణాలు మరీ తీవ్రతరమవుతున్నా డెర్మటాలజిస్ట్‌ను తప్పక సంప్రదించాలి.

లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్! కొంతమందికి పాలూ సరిపడవు... ఎందుకంటే?



పాలు సంపూర్ణాహారం. తల్లికి పాలు పడకపోతే... పోతపాలే ఇచ్చి పెంచుతారు. కానీ అందరికీ సరిపడే పాలు... కొంతమందికి మాత్రం సరిపడవు. పాలలోని చక్కెర వారి ఒంటికి సరిపడకపోవడంతో కడుపు ఉబ్బరం, నీళ్లవిరేచనాలు వంటి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ కండిషన్‌ను 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఈ సమస్యపై అవగాహన కలిగించే కథనమిది.

సాధారణంగా మనందరి చిన్నపేగుల్లో లాక్టోజ్ అనే పాలలో ఉండే చక్కెరను జీర్ణం చేసేందుకు 'ల్యాక్టేజ్' అనే ఎంజైము విడుదలవుతుంది. కొందరిలో ఈ ఎంజైమ్ ఉత్పాదన చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి వారిలో 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అనే ఈ సమస్య కనిపిస్తుంది.

ఇందులో రకాలు: లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్‌లో మూడు రకాలు ఉంటాయి. అవి...

ప్రైమరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : చిన్నప్పుడు పాలు పట్టే సమయంలో ఉత్పత్తి అయ్యే ల్యాక్టేజ్ మోతాదు... పిల్లల్లో పాలు మాన్పించాక అకస్మాత్తుగా బాగా తగ్గిపోతుంది. దాంతో వాళ్లు పెరిగి పెద్దయ్యాక పాలు, పాల ఉత్పాదనల్ని చక్కగా జీర్ణం చేసుకోలేరు.

సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి తగ్గాక కొందరిలో చిన్నపేగుల్లో ల్యాక్టేజ్ ఉత్పాదన తగ్గిపోవచ్చు. మరికొందరిలో ఏదైనా సమస్య వచ్చి, చిన్నపేగుల ప్రాంతంలో శస్త్రచికిత్స జరిగినప్పుడూ ఇదే జరగవచ్చు. ఇలా వచ్చిన సమస్యను 'సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. చిన్నపిల్లల్లో ఎక్కువగా విరేచనాలు అయినప్పుడు కూడా సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటప్పుడు కొద్దిరోజుల పాటు పిల్లలకు పాలు, పాలపదార్థాలు ఇవ్వకుండా ఉండాలి.

లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వల్ల పేగుల్లో బ్యాక్టీరియా పెరగడంతో సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్ వంటి జబ్బులకు దారితీయవచ్చు.

కంజెనిటల్ / డెవలప్‌మెంటల్ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : కొందరు పిల్లల్లో స్వతహాగానే పుట్టినప్పటి నుంచి ల్యాక్టేజ్ ఎంజైము సరిగా ఉత్పాదన కాదు. వీళ్లల్లో పసితనం నుంచే ఈ సమస్య వస్తుంది.

లక్షణాలు : ఈ సమస్యతో బాధపడే వారిలో పాలు తాగిన 30 నిమిషాల నుంచి రెండు గంటల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. పాలు మాత్రమే కాకుండా లాక్టోజ్ అనే పాలలో ఉండే పోషకం ఉన్న ఇతర ఆహారాలు తీసుకున్నా ఇవే లక్షణాలు కనిపిస్తాయి. అవి... ● నీళ్ల విరేచనాలు ● వికారం / వాంతులు ● కడుపు కండరాలు పట్టేయడం (స్టమక్ క్రాంప్స్) ● కడుపులో గ్యాస్ నిండడం.

చికిత్స: ఈ సమస్య వల్ల కనిపించే ఇబ్బందికరమైన లక్షణాలు కొంతసేపటికి వాటంతట అవే సద్దుమణిగిపోవచ్చు. కొంతమందిలో మాత్రం దీనివల్ల ఇబ్బందులు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే చికిత్స కోసం ఏ సమస్య కారణంగా ఇది వచ్చిందో తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆ సమస్య తాలూకు అసలు కారణానికి (అండర్‌లయింగ్ కాజ్‌కు) పూర్తి చికిత్స చేసినప్పుడు ఈ సమస్య కూడా తగ్గిపోవచ్చు.

డాక్టర్‌ను ఎప్పుడు కలవాలంటే... ముందుగా చెప్పినట్లు సమస్య తీవ్రత ఒకింత తక్కువగానే ఉన్నవారిలో ఇది దానంతట అదే తగ్గుతుంది. అలా కాకుండా పాలతో మాత్రమే కాకుండా ఇతర పాల ఉత్పాదనలు (డయిరీ ప్రాడక్ట్స్) తిన్నప్పుడు సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే తప్పక డాక్టర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.



డాక్టర్ సురేందర్ రావు,
కన్సల్టెంట్ నియోనేటాలజిస్ట్ అండ్ పీడియాట్రీషియన్,
రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్
కాంటాక్ట్ నంబర్: 8882 046 046
www.rainbowhospitals.in



రన్నరప్‌గా తీర్థ శశాంక్ - సాయికార్తీక్ జోడి

ఐటీఎఫ్ (అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య) వరల్డ్ టెన్నిస్ టూర్ - ఎం15 పురుషుల టోర్నీ డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన గంటా సాయికార్తీక్ రెడ్డి - మాచర్ల తీర్థ శశాంక్ రన్నరప్‌గా నిలిచింది. చెన్నైలో శనివారం జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన మూడో సీడ్ మూడో సీడ్ విష్ణు వర్ధన్ - నితిన్ కుమార్ సిన్హా ద్వయం చేతిలో సాయికార్తీక్ - తీర్థ శశాంక్ ఓటమిపాలయ్యారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో విష్ణు - నితిన్ 6-1, 6-7 (2/7), 10-7 స్కోరుతో సూపర్ టైబ్రేక్‌లో విజయం సాధించారు.

ముంబైకి చెన్నై చెక్

- వాంఖెడేలో ధోని సేన గెలుపు
- 7 వికెట్లతో ఓడిన రోహిత్ బృందం
- రహానే అర్ధ సెంచరీ, రాణించిన జడేజా



రహానే

ముంబై: ఐదు సార్లు ఐపీఎల్ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో తొలి విజయం కోసం మరింతగా నిరీక్షించక తప్పదు. తొలి పోరులో బెంగళూరు చేతిలో చిత్తుగా ఓడిన రోహిత్ సేన రాత సొంత మైదానంలోనూ మారలేదు. శనివారం జరిగిన పోరులో చెన్నై సూపర్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో ముంబైపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (21 బంతుల్లో 32; 5 ఫోర్లు), టిమ్ డేవిడ్ (22 బంతుల్లో 31; 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రవీంద్ర జడేజా (3/20) కీలక వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. అనంతరం చెన్నై 18.1 ఓవర్లలో 3 వికెట్లకు 159 పరుగులు చేసింది. అజింక్య రహానే (27 బంతుల్లో 61; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా...రుతురాజ్ గైక్వాడ్ (36 బంతుల్లో 40 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.

సమష్టి వైఫల్యం...

ముంబైకి లభించిన ఆరంభం చూస్తే భారీ స్కోరు ఖాయమనిపించింది. తొలి ఓవర్లో రోహిత్ శర్మ (13 బంతుల్లో 21; 3 ఫోర్లు, 1 సిక్స్) రెండు ఫోర్లు కొట్టగా, మగాలా ఓవర్లో ఇషాన్ కిషన్ 3 ఫోర్లు బాదాడు. తుషార్ ఓవర్లో సిక్స్‌తో జోరు పెంచే ప్రయత్నం చేసిన రోహిత్, అదే ఓవర్లో ఒక అద్భుత బంతికి క్లీన్ బౌల్డయ్యాడు. అంతే...ఆ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. గత మ్యాచ్ తరహాలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (18 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత డేవిడ్ మెరుపులు ముంబైకి కాస్త గౌరవప్రదమైన స్కోరును అందించాయి. తుషార్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్లో డేవిడ్ వరుసగా 6, 4, 6 కొట్టి తర్వాతి బంతికే వెనుదిరగడం విశేషం.



రోహిత్ బౌల్డ్

కీలక భాగస్వామ్యం...

ఛేదనలో తొలి ఓవర్లోనే చెన్నై జట్టు కాన్వే (0) వికెట్ కోల్పోయింది. అయితే రహానే దూకుడైన బ్యాటింగ్‌తో స్కోరు వేగంగా సాగింది. ముఖ్యంగా అర్షద్ వేసిన ఓవర్లో అతను చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో తొలి ఐదు బంతుల్లో రహానే వరుసగా 6, 4, 4, 4, 4 బాదడం అతని సత్తాను చూపించింది. ఈ ఓవర్లో మొత్తం 23 పరుగులు వచ్చాయి. చావ్లా ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన రహానే 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ సీజన్ ఐపీఎల్‌లో ఇదే వేగవంతమైన అర్ధ సెంచరీ కాగా...ఐపీఎల్‌లో 2020 తర్వాత రహానేకు ఇదే మొదటి ఫిఫ్టీ కావడం మరో విశేషం.

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రోహిత్ (బి) తుషార్ 21; ఇషాన్ కిషన్ (సి) ప్రిటోరియస్ (బి) జడేజా 32; గ్రీన్ (సి) అండ్ (బి) జడేజా 12; సూర్యకుమార్ (సి) ధోని (బి) సాన్‌ట్నర్ 1; తిలక్ వర్మ (ఎల్బీ) (బి) జడేజా 22; అర్షద్ (ఎల్బీ) (బి) సాన్‌ట్నర్ 2; టిమ్ డేవిడ్ (సి) రహానే (బి) తుషార్ 31; స్టబ్స్ (సి) రుతురాజ్ (బి) మగాలా 5; షోకీన్ (నాటౌట్) 18; చావ్లా (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 157. వికెట్ల పతనం:** 1-38, 2-64, 3-67, 4-73, 5-76, 6-102, 7-113, 8-131. **బౌలింగ్:** దీపక్ చహర్ 1-0-10-0, తుషార్ దేశ్‌పాండే 3-0-31-2, మగాలా 4-0-37-1, సాన్‌ట్నర్ 4-0-28-2, జడేజా 4-0-20-3, ప్రిటోరియస్ 4-0-28-0.

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: కాన్వే (బి) బెహ్రన్‌డార్ఫ్ 0; రుతురాజ్ (నాటౌట్) 40; రహానే (సి) సూర్యకుమార్ (బి) చావ్లా 61; దూబే (బి) కార్తికేయ 28; రాయుడు (నాటౌట్) 20; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (18.1 ఓవర్లలో 3 వికెట్లకు) 159. వికెట్ల పతనం:** 1-0, 2-82, 3-125. **బౌలింగ్:** బెహ్రన్‌డార్ఫ్ 3-0-24-1, అర్షద్ ఖాన్ 2.1-0-35-0, గ్రీన్ 3-0-20-0, చావ్లా 4-0-33-1, కార్తికేయ 4-0-24-1, హృతిక్ షోకీన్ 2-0-19-0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	3	2	1	4	2.067
లక్నో	3	2	1	4	1.358
గుజరాత్	2	2	0	4	0.700
చెన్నై	3	2	1	4	0.356
పంజాబ్	2	2	0	4	0.333
కోల్‌కతా	2	1	1	2	2.056
బెంగళూరు	2	1	1	2	-1.256
ముంబై	2	0	2	0	-1.394
ఢిల్లీ	3	0	3	0	-2.092
హైదరాబాద్	2	0	2	0	-2.867

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్ × కోల్‌కతా (మ. గం. 3:30 నుంచి)
హైదరాబాద్ × పంజాబ్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ఫైనల్లో ప్రియాన్షు

ఓర్లియాన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్



ఓర్లియాన్స్ (ఫ్రాన్స్): బ్యాడ్మింటన్‌లో భారత యువ సంచలనం ప్రియాన్షు రజావత్ తన జోరు కొనసాగిస్తూ మరో కీలక విజయాన్ని అందుకున్నాడు. ఓర్లియాన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ (బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300) టోర్నీ పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు ఫైనల్లోకి ప్రవేశించాడు. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రియాన్షు 21-12, 21-9 స్కోరుతో ప్రపంచ 35వ ర్యాంకర్ ఎన్‌హట్ ఎన్‌గుయెన్ (ఐర్లాండ్)పై ఘన విజయం సాధించాడు. ఒక సూపర్ 300 టోర్నీలో అతనికిదే తొలి ఫైనల్ కావడం విశేషం. 44 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో ఆద్యంతం ప్రియాన్షు ఆధిపత్యం కొనసాగింది. తొలి గేమ్‌లో ఒక తన పదునైన రిటర్న్స్‌తో ఒక దశలో 11-9లో ముందంజ వేసిన అతను ఆ తర్వాత దానిని 17-11కు పెంచుకున్నాడు. ఈ దశలో మరో పాయింట్ మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చిన అతను తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లోనూ ప్రియాన్షు దూకుడు ముందు ఎన్‌గుయెన్ నిలవలేకపోయాడు. నేడు జరిగే ఫైనల్లో మాగ్నస్ జొహాన్సెన్ (డెన్మార్క్)తో రజావత్ తలపడతాడు.

కివీస్‌దే టి20 సిరీస్



క్వీన్స్‌టౌన్: సొంతగడ్డపై శ్రీలంకతో జరిగిన మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన చివరి మ్యాచ్‌లో కివీస్ 4 వికెట్ల తేడాతో లంకపై విజయం సాధించింది. ముందుగా శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ (48 బంతుల్లో 73; 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా, కుశాల్ పెరీరా (33), నిసాంక (25) అండగా నిలిచారు. బెన్ లిస్టర్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం కివీస్ 19.5 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' టిమ్ సీఫెర్ట్ (48 బంతుల్లో 88; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒంటి చేత్తో జట్టుకు విజయాన్నందించాడు.

ఢిల్లీ మళ్లీ మళ్లీ...

- క్యాపిటల్స్‌కు వరుసగా మూడో ఓటమి
- 57 పరుగులతో రాజస్తాన్ ఘనవిజయం
- యశస్వి, బట్లర్ అర్ధ సెంచరీలు



బట్లర్ యశస్వి

గువహటి: రాజస్తాన్ రాయల్స్ తొలి ఓవర్లో 5 ఫోర్లతో 20/0...ఢిల్లీ క్యాపిటల్స్ తొలి ఓవర్లో 'సున్నా'కు 2 వికెట్లు... ఇరు జట్ల మధ్య స్పష్టంగా కనిపించిన తేడా! ఆరంభంనుంచే జోరు ప్రదర్శించిన రాయల్స్ చివరి వరకు దానిని కొనసాగించగా...ఛేదనలో మొదటి ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయిన ఢిల్లీ మళ్లీ కోలుకోలేకపోయింది. ఫలితంగా ఆ జట్టుకు వరుసగా మూడో పరాజయం తప్పలేదు. శనివారం బర్సపర స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ 57 పరుగుల తేడాతో ఢిల్లీపై ఘన విజయం సాధించింది. రాజస్తాన్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేయగా, ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 142 పరుగులకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యశస్వి జైస్వాల్ (31 బంతుల్లో 60; 11 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (51 బంతుల్లో 79; 11 ఫోర్లు, 1 సిక్స్) దూకుడైన ఆరంభం అందించారు. ఖలీల్ వేసిన తొలి ఓవర్లో యశస్వి 5 ఫోర్లతో చెలరేగగా, నోర్జే వేసిన తర్వాతి ఓవర్లో బట్లర్ 3 ఫోర్లు కొట్టాడు. ఆ తర్వాత అక్షర్ ఓవర్లోనూ యశస్వి 3 ఫోర్లు బాదడంతో పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 68/0. ఇందులో 56 పరుగులు 14 ఫోర్లతోనే రావడం విశేషం. 25 బంతుల్లోనే యశస్వి అర్ధసెంచరీ పూర్తయింది. ఎట్టకేలకు 98 పరుగుల భాగస్వామ్యం (51 బంతుల్లో) యశస్వి వెనుదిరగ్గా, సామ్సన్ (0), పరాగ్ (7) తక్కువ వ్యవధిలో అవుటయ్యారు. అయితే చివర్లో షిమ్రాన్ హెట్‌మైర్ (21 బంతుల్లో 39 నాటౌట్; 1 ఫోర్, 4 సిక్స్‌లు) మెరుపులు రాయల్స్‌కు భారీ స్కోరును అందించాయి. ఛేదనలో డేవిడ్ వార్నర్ (55 బంతుల్లో 65; 7 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా, క్యాపిటల్స్ విజయానికి అది సరిపోలేదు. వార్నర్‌తో పాటు లలిత్ యాదవ్ (24 బంతుల్లో 38; 5 ఫోర్లు) మాత్రమే ఫర్వాలేదనిపించగా, మిగతావారంతా విఫలమయ్యారు. సన్‌రైజర్స్ మ్యాచ్‌లోలాగే ఈ సారి కూడా బౌల్ట్ తన అద్భుత బౌలింగ్‌తో తొలి ఓవర్లోనే 2 వికెట్లు పడగొట్టాడు. పృథ్వీ షా (0), మనీశ్ పాండే (0) డకౌట్ కాగా, రోసో (14) కూడా ఆరు ఓవర్ల లోపే అవుట్ కావడంతో ఢిల్లీ ఛేదన కష్టంగా మారిపోయింది.


స్కోరు వివరాలు

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (సి) అండ్ (బి) ముకేశ్ 60; బట్లర్ (సి) అండ్ (బి) ముకేశ్ 79; సామ్సన్ (సి) నోర్జే (బి) కుల్దీప్ 0; పరాగ్ (బి) పావెల్ 7; హెట్‌మైర్ (నాటౌట్) 39; జురేల్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 199. వికెట్ల పతనం:** 1-98, 2-103, 3-126, 4-175. **బౌలింగ్:** ఖలీల్ 2-0-31-0, నోర్జే 4-0-44-0, ముకేశ్ కుమార్ 4-0-36-2, అక్షర్ 4-0-38-0, కుల్దీప్ 4-0-31-1, పావెల్ 2-0-18-1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి) సామ్సన్ (బి) బౌల్ట్ 0; వార్నర్ (ఎల్బీ) (బి) చహల్ 65; మనీశ్ పాండే (ఎల్బీ) (బి) బౌల్ట్ 0; రోసో (సి) యశస్వి (బి) అశ్విన్ 14; లలిత్ యాదవ్ (బి) బౌల్ట్ 38; అక్షర్ (స్టంప్డ్) సామ్సన్ (బి) చహల్ 2; పావెల్ (సి) హెట్‌మైర్ (బి) అశ్విన్ 2; పోరెల్ (సి) హెట్‌మైర్ (బి) చహల్ 7; కుల్దీప్ (నాటౌట్) 3; నోర్జే (బి) సందీప్ 0; ముకేశ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 142. వికెట్ల పతనం:** 1-0, 2-0, 3-36, 4-100, 5-111, 6-118, 7-138, 8-139, 9-140. **బౌలింగ్:** బౌల్ట్ 4-1-29-3, సందీప్ 4-0-20-1, ఆర్. అశ్విన్ 4-0-25-2, హోల్డర్ 3-0-28-0, చహల్ 4-0-27-3, మురుగన్ అశ్విన్ 1-0-11-0.

సినిమా

ఆకాశ వీధుల్లో...



అక్షయ్ కుమార్

నేల మీద సాగే కథలను మనం వెండితెరపై చాలానే చూశాం.. చూస్తున్నాం. నింగి నేపథ్యంలో సాగే కథలు అరుదుగా వస్తుంటాయి. అయితే ఇప్పుడు బాలీవుడ్‌లో కొన్ని సినిమాల కథలు ఆకాశంలో తిరుగుతున్నాయి. ప్రేక్షకులను అలరించేందుకు ఆకాశ వీధుల్లో గగన విహారులుగా మారిన స్టార్స్ గురించి తెలుసుకుందాం.

- బాలీవుడ్ కిలాడీ అక్షయ్‌కుమార్ నటించిన 'ఎయిర్‌లిఫ్ట్', 'బేబీ' వంటి సినిమాల్లో విమానంలో సాగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్న 'స్కై ఫోర్స్'లో అక్షయ్ కుమార్ పైలట్‌గా నటించనున్నారు. అక్షయ్ కుమార్ హీరోగా దినేష్ విజన్ నిర్మాతగా రూపుదిద్దుకోనున్న ఈ సినిమాతో సందీప్ కెల్వానీ, అభిషేక్ కపూర్‌లు దర్శకులుగా పరిచయం కానున్నారనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తోంది. అలాగే ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకులు కెప్టెన్ జీఆర్ గోపీనాథ్ జీవితం ఆధారంగా సూర్య హీరోగా నటించిన చిత్రం 'శూరరై పోట్రు' (తెలుగులో 'ఆకాశం నీ హద్దురా!') హిందీ రీమేక్‌లో అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో కొన్ని ఎయిర్‌ఫోర్స్ సీన్స్ ఉన్న విషయం తెలిసిందే. ఒరిజినల్ తమిళ వెర్షన్‌కు దర్శకత్వం వహించిన సుధా కొంగరనే హిందీ వెర్షన్‌కూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సహ నిర్మాతగా ఉన్న సూర్య, ఇందులో ఓ గెస్ట్ రోల్ చేయడం విశేషం.
- 'బ్యాంగ్ బ్యాంగ్', 'వార్' వంటి హిట్ ఫిల్మ్స్ తర్వాత బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'ఫైటర్'. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, డింపుల్ కపాడియా, అనిల్ కపూర్ కీ రోల్స్ చేస్తున్నారు. దాదాపు యాభై శాతానికిపైగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో హృతిక్ రోషన్ జెట్ పైలట్‌గా నటిస్తున్నారని సమాచారం. జ్యోతీ దేశ్‌పాండే, అజిత్ అంధరే, మమతా ఆనంద్, రామన్, అంకు పాండే, సిద్ధార్థ్ ఆనంద్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2024 జనవరి 25న విడుదల కానుంది.



కృతీ సనన్ / వరుణ్‌తేజ్

- పూర్తిగా ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న సినిమా 'ది క్రూ'. ఎయిర్‌లైన్ సెక్టార్‌లో ఉద్యోగాలు చేసే ముగ్గురు మహిళల జీవితాల ఆధారంగా రాజేష్ కృష్ణన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. టబు, కరీనా కపూర్, కృతీ సనన్ లీడ్ రోల్స్ చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఆల్రెడీ మొదలైంది. కాగా ఏక్తా కపూర్, రేఖా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాదే రిలీజ్ కానుంది. ''ఎయిర్‌లైన్ ఇండస్ట్రీలో పని చేసే ముగ్గురు మహిళలు ఊహించని ఘటనలు జరిగినప్పుడు ఎలా రియాక్టయ్యారు? అనే అంశాలను వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా ముంబైకి వెళ్తున్నారు హీరో వరుణ్ తేజ్. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాతో హీరోయిన్ మానుషీ చిల్లర్ తెలుగుకి వస్తున్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రంలో వరుణ్ తేజ్ పైలట్‌గా కనిపించనున్నారు. తెలుగు, హిందీ భాషల్లో సోనీ పిక్చర్స్ ఇంటర్ నేషనల్ ప్రొడక్షన్స్ సహకారంతో నందకుమార్ అబ్బినేని, సందీప్ ముద్దా నిర్మిస్తున్నారు.

ఇవే కాదు... మరికొన్ని బాలీవుడ్ చిత్రాలు ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్నాయి.



హృతిక్ రోషన్


చలో మాల్దీవ్స్



రామ్‌చరణ్

హీరో రామ్‌చరణ్ విహారయాత్ర కొనసాగుతూనే ఉంది. తన భార్య ఉపాసనతో కలిసి రామ్‌చరణ్ ఇటీవల దుబాయ్ వెళ్లారు. బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో అక్కడ ఉపాసన బేబీ షవర్ సెలబ్రేషన్స్ ముగించుకుని ఇటీవల హైదరాబాద్ వచ్చారు. తాజాగా రామ్‌చరణ్, ఉపాసన కలిసి శనివారం మాల్దీవులకు పయనమయ్యారు. ఈ షార్ట్ వెకేషన్‌ను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగొచ్చిన తర్వాత 'గేమ్ ఛేంజర్' షూటింగ్‌లో పాల్గొంటారు చరణ్. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, అంజలి, ఎస్‌జే సూర్య, జయరాం, సునీల్, నవీన్‌చంద్ర కీ రోల్స్ చేస్తున్నారు. 'దిల్' రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదలపై త్వరలో ఓ స్పష్టత రానుంది.

వెండితెరకు మిరాకిల్ మ్యాన్



మాధవన్

మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన తమిళనాడుకు చెందిన దివంగత శాస్త్రవేత్త గోపాల స్వామి దొరై స్వామి నాయుడు(జీడీ నాయుడు) బయోపిక్ వెండితెరకు రానుంది. జీడీ నాయుడుగా హీరో మాధవన్ నటించనున్నారు. కృష్ణకుమార్ దర్శకత్వంలో మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను నిర్మించనుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ''సైన్స్, ప్రయోగాలు, పరిశోధన, ఆవిష్కరణల పట్ల నేటితరం యువతలో స్ఫూర్తి నింపేందుకునే ఈ సినిమా తీస్తున్నాం'' అని జీడీ నాయుడు మనవడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. కాగా కోయంబత్తూర్‌లోని ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన జీడీ నాయుడు ప్రయోగాలపై ఆసక్తితో వివిధ ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఇండియాలో ఎలక్ట్రిక్ మోటార్ సృష్టికర్తగా జీడీ నాయుడుని చెప్పుకుంటారు.

భారతీయులు గర్వించాలి

- నిర్మాత కేఎస్ రామారావు



''ఆర్ఆర్ఆర్' చిత్రానికి 'ఆస్కార్' వంటి ప్రతిష్ఠాత్మక అవార్డు రావడమంటే ఇండియాకి వచ్చినట్టే. ఇందుకు ప్రతి భారతీయుడు, ముఖ్యంగా ప్రతి తెలుగువారు గర్వించాల్సిన సమయం ఇది'' అని నిర్మాత కేఎస్ రామారావు అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ–''పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డులకంటే గొప్ప అవార్డు తీసుకొచ్చిన 'ఆర్ఆర్ఆర్' యూనిట్‌ని, సాంకేతిక నిపుణులను మనం సన్మానించుకోవాలి.. గౌరవించుకోవాలి. ఎందుకంటే ఇది తెలుగు వారందరికీ దక్కిన గౌరవం. అందుకే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి 'ఆర్ఆర్ఆర్' యూనిట్‌ని, అవార్డు గ్రహీతలను చాలా గొప్పగా సత్కరించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ వంతుగా 'ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్', 'ప్రొడ్యూసర్స్ కౌన్సిల్' కార్యవర్గం ఆధ్వర్యంలో నేడు శిల్పకళావేదికలో సన్మానం చేస్తుండటం చాలా గొప్ప విషయం. ఇందులో ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ కూడా భాగస్వామ్యం అయితే బాగుంటుంది'' అన్నారు.

మళ్ళీ పెళ్లి



పవిత్ర, వీకే నరేశ్

వీకే నరేశ్ హీరోగా నటిస్తూ, నిర్మిస్తున్న చిత్రం 'మళ్ళీ పెళ్లి'. ఎంఎస్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నరేశ్‌కి జోడీగా పవిత్ర నటిస్తున్నారు. తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతోన్న ఈ చిత్రం టీజర్ ఈ నెల 13న విడుదల కానుంది. ''ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. కుటుంబ సమేతంగా చూసేలా ఉంటుంది'' అని వీకే నరేశ్ అన్నారు. జయసుధ, శరత్ బాబు, వనితా విజయ్ కుమార్, అనన్య నాగళ్ల, అన్నపూర్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, నేపథ్య సంగీతం: అరుల్ దేవ్.

రంగమ్మా.. ఇటు చూడమ్మా...



ప్రియదర్శి, చైతన్యరావు

చైతన్య రావు, లావణ్య జంటగా చెందు ముద్దు దర్శకత్వంలో యశ్ రంగినేని నిర్మించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ప్రిన్స్ హెన్రీ స్వరాలు అందించిన ఈ చిత్రంలోని 'రంగమ్మ..' అనే పాట లిరికల్ వీడియోను నటుడు ప్రియదర్శి విడుదల చేశారు. 'కంటిచూపు నిన్నే దాటి పోనంటోందమ్మా..' అంటూ మొదలై.. 'రంగమ్మా.. ఓ నా రంగమ్మా.... ఇటు చూడమ్మా...'అంటూ సాగుతుందీ పాట. ఈ పాటకు శ్రీనివాస మౌళి సాహిత్యం అందించగా, ఎస్పీబీ చరణ్ పాడారు. ''ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే వెల్లడిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

తెలుగువారంతా ప్రోత్సహించాలి

- నటి అంకిత ఠాకూర్



అంకిత, రష్మీ


''పెగాసిస్' సంస్థ నిర్వహిస్తున్న 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్స్‌కు నేను ఎంపికయ్యాను. తెలుగు ప్రజలంతా ఓటింగ్ ద్వారా నన్ను ప్రోత్సహించాలి'' అని సినీ నటి అంకిత ఠాకూర్ అన్నారు. 'పెగాసిస్' సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్స్ ఈ నెల 11న కేరళలోని కొచ్చిలో జరగనున్నాయి. ఈ ఫైనల్స్‌కి ఎంపికైన అంకిత ఠాకూర్ హైదరాబాద్‌లోని ఫిలించాంబర్‌లో మాట్లాడుతూ– ''తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ ఫైనల్స్‌కు చేరుకోవడం చాలా సంతోషంగా ఉంది'' అన్నారు. ''నా కజిన్ అంకిత ఠాకూర్ 'మిస్ ఇండియా గ్లోబల్' క్రౌన్ గెలుచుకుంటుందనే నమ్మకం ఉంది'' అన్నారు 'మిస్ ఏసియా', 'తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అధ్యక్షురాలు రష్మీ ఠాకూర్. ''అంకిత ఠాకూర్, రష్మీ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో రెండు చిత్రాలు నిర్మిస్తున్నాను'' అని తెలంగాణ ఫిలించాంబర్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణగౌడ్ అన్నారు.

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డి/1996/5'11" / B.Tech/ MBA/ Own Industrial / 60 Cr ప్రాపర్టీ, కాపు/MBA/ బ్యాంక్ మేనేజర్, 50 K, 50 Cr ప్రాపర్టీ. Ph: 9032079490 [H-796770]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/50yrs/ BE/ Govst. ఆఫీసర్/ 3లక్షలు (pm), ఏ బాదరాబందీలేని 50 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్ట్ వరుడికి వధువు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7396213324 [H-797655]

పెద్దకాపు/39, డబుల్ గ్రాడ్యుయేట్, 5.4, ల్యాండ్ లార్డ్/ ఇండస్ట్రియల్, ఏకైక వారసునికి వధువు కావలెను. కుల, కట్నం, విడో అభ్యంతరం లేదు. కాంటాక్ట్ 8050493348 (డైరెక్ట్). [Q-862939]

SC మాల/B.Tech/C.Govt.సెంట్రల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్/90,000/-PM/ 5'9" ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13935]

SC మాదిగ/ M.Tech / C.Govt. ఇంజినీర్/ BEL/1 లక్ష. PM/ 5'8" ఎత్తు/31 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 7032058965 [HA-13935]

యాదవ/M.Tech/ C. Govt. Officer (Income Tax Dept.)/ 1 Lakh pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-13936]

మాల క్రిస్టియన్/M.Tech/ C. Govt. PO (SBI)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-13936]

మాల హిందూ/M.Tech/ C. Govt. Scientist (DRDO)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-13936]

SC మాదిగ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech (EEE)/C.Govt.డిప్యూటీ మేనేజర్/85000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13937]

మాదిగ/B.Tech (EEE) / Govt.AE/ ట్రాన్స్‌కో/80,000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9703978131 [HA-13937]

పద్మశాలి/2వ పెళ్లి/48Y, Govt. టీచర్ /85000/-PM/Own House పిల్లలు లేని వరునికి వధువు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 9701605100 [HA-13937]

బి.సి./కుల పట్టింపు లేదు/విడోయర్/ వయస్సు 60 సం॥లు పెన్షనర్ వరునికి OC/BC వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్. సంప్ర: 8309158580 [HA-13937]

SC హిందుమాల : కట్నప్రసక్తి లేదు B.Tech/Govt AEE/ ఎలక్ట్రికల్ Dept/ 90,000/-PM, 6' ఎత్తు, 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. 9618007652 [H-10715]

SC హిందు మాదిగ : M.TECH/ C.Govt.P.O/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 50,000/- P.M. 5'11" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [H-10715]

కాపు :/ డైవర్స్/ 46సం॥/5'11/ MBA/ సొంత బిజినెస్/ ఆర్థికంగా వెల్ సెటిల్ట్ వరుడుకి తగిన OC వధువు కావలెను. (నో బ్రోకర్స్) Ph: 9014573952 [H-796888]

ఆర్యవైశ్య: /30Y/5'9"/ B.Tech/ MBA హైదరాబాద్ Rich గల అందమైన వరుడికి ఉన్నత కుటుంబానికి చెందిన సాంప్రదాయ వెల్ సెటిల్ట్ Fair వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు (నో బ్రోకర్స్) Ph: 9032006001 [H-796888]

36 సం॥ల బిజినెస్ మ్యాన్‌కి సెకండ్ మ్యారేజ్, కుల ప్రసక్తిలేని వరుడికి సెకండ్ మ్యారేజ్/విడో, అయినా సంప్ర నో డౌరీ Warangal సంప్ర: ఫోన్: 8885582668. [HA-29295]

రిటైర్డ్ గవర్నమెంట్ ఇంజినీర్/ వెల్‌సెటిల్ట్, Hyd/ విడోయర్ కు BC/ OC ఏ బాదరాబందీలేని వధువు కావలెను. డైరెక్ట్ సంప్రదించండి. Ph: 8179713792 [H-793748]

ఫ్రీ రిజిస్ట్రేషన్: 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువులు కావలెను. అన్ని కులాల (OC, BC, SC, ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. [HA-1036]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/H1/USA/1991/5'11"/200Cr. *1995/6'/140K/200Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Sc/UK/Business/Hyd / 1994/ 5'11"/250Cr. * B.Tech/ 1997/ 5'11"/ 100CrBusiness//Hyd. Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1997/6'/ Intel/400Cr. *1995/ 5'10"/ 250K/70Cr. *1992/5'11"/495K. * Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS.PG *DM/ CARD/ 1994/ 5'10"/75Cr *Gastro/ 1993/ 5'10"/50Cr *1999/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA/Doc(CITIZEN) /1998/ 5'8"/(Rich) *1989/ 5'10"/ *1990/6'/50Cr *1992/ 5'11"/10Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/CATHOLIC/Job Canada/ B.Tech/MBA/1990/6'/100K/15Cr/Now in Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd Ph: 9347807015/9849321309

Reddy/(Divorcee)/BS/MS/USA/1986 /5'11"/380K/40Cr *1986/ 6'/220K/ 15 Cr *1988/ 5'11"/150K/100Cr. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee) India/B.Tech/MBA/ 1994/5'10"/300Cr *MD/Doc/1994/ 5'9"/50Cr *1985/5'8"/50Cr *B.Tech/1979/ 5'9"/300Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MBA/Business/1989/ 5'11"/400Cr *1990/6'/1000Cr *1992/ 6'/ 100 Cr *1995/5'8"/250Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Australia Citizen/Parents Also Citizens/1994/5'8"/150K/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy / USA Citizen Doctor/ Beautiful/2002/5'7"/Parents USA Citizens/Business USA *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/MBBS/Most Beautiful/ 1998/5'9"/50Cr * Needs Doctor or Business Well Settled *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee/Most Beautiful/ B.Tech/SWE/Hyd/1991/5'4"/10Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd Ph:9849321309/9347807015

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr-*Cont: K.C. Reddy-Mar- Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ MS/ Job India/Most Beautiful/ Father Bureaucrat/ 1994/ 5'3"/400Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/MBBS /MD /Final yr/ 1995/ 5'5"/100Cr-Needs Doc or any Business. *Cont: K.C. Reddy- Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Buautiful/1996/5'9"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)B.Tech/IIT/MS/H1/USA /Most Beautiful/ Rich / 1992 / 5'6"/110K. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

Reddy/USA-Doctor/Most Beautiful/1992/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Marriage Bureau- Hyd-Ph: 9849321309/9347807015 [D-508]

కాపు/60 సం॥/5'7"/M.Sc.,/గవర్న మెంట్ జాబ్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు 1,50,000/- సంపాదించు వరునకు తగిన వధువు కావలెను. బ్రోకర్లు లేరు. ✆ : 95503 95951 [R-1687]

Reddy, Divorcee, 55 years, KKD Dist., 13 సం॥లు దత్తపుత్రుడు ఉన్న వరుడుకి వధువు కావలెను ✆ 75690 69119 [R-05]

Reddy/రెండవ పెళ్లి/33/5'10"/ MS-USA, 20 Cr & 40/5'8"/ MS-USA Citizen, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Groom/29/5'10"/ M.Tech/ C. Govt. Agm/ 2,30,000/- pm & 27/5'8"/ BDM- Business, 3 Cr P/A, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

★

నో బ్రోకర్, డై. ప్రముఖ వ్యక్తి, 62, BC, 2వ పెళ్లికి కులమత భేదంలేని స్త్రీమూర్తి 45 నుండి 60 లోపు పెళ్లికి కావాలి. Ph: 9951881755, 8328361053 [H-793472]

రెడ్డి /విడోయర్/62y/5'10" పిల్లలు సెటిల్డ్/ రిటైర్డ్ గెజిటెడ్ అధికారి, PM Rs.75,000/- పెన్షన్ వరునికి రెడ్డి/ఓసి, విడో/ డైవర్స్ 58 సం॥లోపు బాదరాబందీలేని వధువు కావలెను. డైరెక్ట్ Ph: 9492827685 [HA-13938]

రెడ్డి /లేట్ మ్యారేజ్/35y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్స్/విడో అయినా OK డైరెక్ట్ Ph: 7989079290 [H-792998]

ఆర్యవైశ్య అమ్మాయి కావలెను. 1వ ఆర్యవైశ్య అబ్బాయి 34, M.Sc., M.Ed., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 30 వేలు, ఆస్తి 40 లక్షలు నల్లగొండ. డైరెక్ట్ : 9121325068 [Y-772530]

★★

డైవర్స్/29/6'/ M.Sc/ మంచి బిజినెస్, 2 లక్షలు నెలకి, ఒక్కడే కొడుకు, కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. కుల పట్టింపులేదు. Ph: 8309208120, Genuine Ad. [H-793547]

డైరెక్ట్ 53 సం॥ మంచి రంగు పర్సనాలిటీ ఎత్తు 5.9 కలిగిన అబ్బాయికి మంచి కుటుంబములోని అమ్మాయి కావలెను. డైరెక్ట్ ✆ 89858 00554 [B-1157964]

భీమవరం, క్షత్రియరాజులు, గవర్నమెంట్ ఉద్యోగం, సొంత ఇల్లు, 2వ పెళ్ళి, 46 సం. వరుడికి సంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్: 95734 28169 [B-752818]

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]

రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA/ 20L Per Year/2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 28+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

దేవాంగుల వెల్ సెటిల్డ్ వరుడుకి వధువు కావలెను. లేట్ మ్యారేజస్, కస్టర్లీ, రెండవ వివాహ సంబంధములు కూడా అన్ని కులముల వారికి చూడబడును. మణిశ్రీ మ్యారేజ్ బ్యూరో (8), పత్తేబాద-ఏలూరు, దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కల్గిన సంస్థ. సంప్ర : 93907 67614 [G-1323]

శెట్టిబలిజ 58 సం॥లు 5'2" హైట్ 2 ఇల్లులు, పొలం ఉన్న వ్యక్తికి ఆలనా చూసుకొనుటకు తగిన స్త్రీ కావలెను. నెలకు ఆదాయం 25 వేలు కులప్రసక్తి లేదు. ✆ 77319 67139 [R-1188233]

కమ్మ 37/5'9"/ M.Sc / 12L PA / బిజినెస్ చేయు వరుడుకి తగిన 1st, 2nd విడో వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్న OK. ఫోన్ : 87907 89210 [V- 778128]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MTech (IIT), MS, 28, 5' 7", 330 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, 29, 5' 6", Engineer, 150 K, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, PGDM, 5' 8", Manager, 31 LP/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA (IIM), 29, 6' 1", Sr Consultant, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 24, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 27, 5' 7", Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 28, 5' 7", Doctor, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



AVINASH REDDY MARRIAGES
USA, UK వివాహ సంబంధాలకు సంప్రదించండి
98480 11818
D.V. Koti Reddy

రెడ్డి BE, MS, 31, 5' 11", SWE, H1, 150 K, 6 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech (BITS), 28, 5' 9", SWE, 24 L P/A, 6 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 31, 6' 1", SWE, H1, 180 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి BE, 25, 5' 5", Sr SWE, 16 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA Citizen, BS, 27, 5' 3", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", 135 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5' 7", SWE, 200 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-796835]

రెడ్డి/1996/5'5"/MBBS/ 50 Cr ప్రాపర్టీ, CNB, కాపు/35yrs/5'5"/ కుల పట్టింపు లేదు/ M.Com/ Govt. ఎంప్లాయి, 70 K, 60 Cr ప్రాపర్టీ. Ph: 7075870016 [H-796769]

కాపు/కుల పట్టింపులేదు/రెండవ పెళ్లి/32y విడో/ సొంత ఇల్లు/ రెంట్స్/ పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ/ ఎలాంటి బాదరాబందీలు వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం Ok) (నో బ్రోకర్స్).Ph:7799083500,7386660643 [H-797655]

కాపు/Any OC, BC, 40yr, 5'4" ఫెయిర్ & 45y/5'2" చామనఛాయ Good Family, 2nd మ్యారేజ్ వధువులకు తగిన వరులు కావలెను (మ్యారేజ్ చేసుకోవాలి అనుకున్నవాళ్ళు మాత్రమే కాల్ చేయండి) Ph: 8688671906 [H-797655]

2వ పెళ్లి /కుల ప్రసక్తిలేదు/42 yrs/M A English/ PhD/ Govt. లెక్చరర్/ 2 లక్షలు (pm) పిల్లలులేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok).సంప్ర: 7396213324 [H-797655]

రజక/CA/Govt.అకౌంటెంట్/40,000/- PM/ 5'4"/ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13935]

2వ పెళ్ళి/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt.క్యాషియర్/SBI/40,000/- PM/5'4"ఎత్తు/29 సం॥ల వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [HA-13935]

ముదిరాజ్/M.Tech/C.Govt.Asst.మేనేజర్/ఆంధ్రాబ్యాంక్/60,000/-PM/ 5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13935]

రజక/కులప్రసక్తి లేదు/లేట్ మ్యారేజ్/ 44/5'4"/B.Sc/జాబ్/50,000/-PM/ అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13935]

క్రిస్టియన్/విడో/కులప్రసక్తి లేదు/ B.Tech/ Jr.Asst/గ్రామ పంచాయతీ/35000/-PM/ 5'4" ఎత్తు/38 సం॥ల పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9550650024 [HA-13935]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. *28/5'3"/MBA. *30/ 5'2"/B.Sc. *31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/వధువుకున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13935]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"/B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13935]

OC/50y/ విడో/ బ్యాంక్ మేనేజర్/Own Supermarket / 18 Acres Lands & Rents, 32 Lakhs Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 9989394054 [H-781461]

పద్మశాలి/55y/ విడో/5'3"/ మార్బుల్, గ్రానైట్ బిజినెస్/ 1 L pm/ సొంత ఇల్లు & రెంట్స్/ ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 7793999346 [H-781461]

వెలమ/విడో/ 54y/ Family Pensioner/ సొంత వ్యాపారం/ 9 ఎకరాల మాగాణి, సొంత ఇల్లు గల మంచి స్నేహభావం గల వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8297484478 [H-781461]

రెడ్డి/విడో/ 55y/ Housewife/ తక్కువ చదువు/ రెంట్స్/ Own బిజినెస్ గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-781461]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో (రెడ్డీస్)

గజ్జల ప్రభాకర్ రెడ్డి Mobile : 9059189869, 9966808059

రెడ్డీస్ : హై రిచ్ ఫ్యామిలీస్: డాక్టర్స్/సాఫ్ట్‌వేర్/ బిజినెస్ /Govt / IAS / IPS / IRS / IFS / IES & All ఇండియా & విదేశీ సంబంధాలు 1వ, 2వ Matches కలవు.

వధువు కావలెను

రెడ్డి/1996/ 5'11"/ B.Tech/100Crs ప్రాపర్టీ /Own Pharmaceuticals Pvt Ltd/10 Lakhs Rents PM గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1990/5'11"/MS Ortho/50Crs ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్ / 1987/5'9" / MS Computer Science/ 200 Crs ప్రాపర్టీ/Settled in Bangalore గల వరుడికి Good ఫ్యామిలీ నుండి 1వ, 2వ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1995 /5'11" / B.Tech/Own Car Showrooms/150Crs ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1994 / 6' / MS Engineering/ USA/USD/200K/20Crప్రాపర్టీ గల వరుడికి Good Looking వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1996/5'11"/B.Tech, MBA/ ఓన్ ఇండస్ట్రియల్ / 1000Crs ప్రాపర్టీగల వరుడికి Well Settled వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1993/5'8" / D.M Cardiology/ 15Crs / Well Settled Family గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1993 / 5'10"/ MCH Surgical Gastroenterology / 50 Crs ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్/1987/6'1"/MS Engineering/ USA / 260K/USAలో Own హౌస్/30Crs ప్రాపర్టీ గల వరుడికి ఇండియా or అబ్రాడ్‌లో ఉన్న 1వ, 2వ వధువు కావలెను. Ph :9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్/1993/5'11"/MS Engineering/ USA/USD 200K/30Crs ప్రాపర్టీ గల వరుడికి ఇండియా or USA లో ఉన్న 1వ, 2వ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059 [H-792854]

వరుడు కావలెను

రెడ్డి/డైవర్స్/1988/5'6"/B.Tech/MBA/ 50 Crs ప్రాపర్టీ/ Software Job గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్/1992/5'5"/MSC/5000Crs ప్రాపర్టీ/1 Cr రెంట్స్ PM/Bangoloreలో ఉన్న వధువుకి Bangoloreలో సెటిల్డ్‌ఐన 1వ, 2వ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1999/5'4"/MBA/150Crs ప్రాపర్టీ / (Industrialist) గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1993/5'4"/MS OBG/ 20Crs/ ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ or Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్/1987/5'7"/MS Engineering/ USA/USD/ 180K/Well Settled వధువుకి USA లో ఉన్న 1వ, 2వ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1996/5'5"/MBBS/100Crs ప్రాపర్టీ/ Father Business గల వధువుకి డాక్టర్ or Business వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1994/5'4"/CA/150 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి /1997 / 5'7" / MBBS/Own Industrial/500Crs ప్రాపర్టీ గల వధువుకి Welled Insustrial వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1995/5'5"/MD Gen.Medicin/Own Nursing Home/100Crs ప్రాపర్టీ గల వధువుకి ఏదైనా సూపర్ స్పెషాలిటీ చేసిన డాక్టర్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్స్/1991/5'4"/M.Tech/Own Business/30Crs ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

యాదవ/B.Tech/ C. Govt. Officer (Income Tax Dept.)/ 50,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-13936]

మాల క్రిస్టియన్/B.Tech/ C. Govt. Asst. Manager (Canara Bank)/ 55,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-13936]

వడ్డెర/ B.Tech / C.Govt.బ్యాంక్ మేనేజర్/కెనరా బ్యాంక్/55000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13937]

SC మాల/B.Tech(EEE)/Govt. AEE/ ట్రాన్స్‌కో/65000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13937]

క్రిస్టియన్ మాదిగ/MDS Endocrinoligist/ డాక్టర్/5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు Any డాక్టర్ వరుడు కావలెను. Ph: 9492102655, 9515755529 [HA-13937]

మాదిగ/B.Tech / Govt.AE /ఇరిగేషన్ Dept/70,000/-PM / 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-13937]

2వ పెళ్లి/55yrs/ఫ్యామిలీ పెన్షన్/ 40,000/-PM/Own House గల వధువుకు కులంతో సంబంధం లేని వరుడు కావలెను. Ph: 8179207047 [HA-13937]

ముదిరాజ్ : M.Sc/Govt అకౌంటెంట్ ఆఫీసర్/ ట్రాన్స్‌కో/ 45,000/- PM, 5'-4" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9908222406 [H-10715]

రజక: B.Tech/ C.Govt.Asst./ మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ బరోడా/50,000/- PM, 5'-5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 [H-10715]

SC హిందుమాల: 50 లక్షల ఆస్తి, B.Tech/ Govt. Jr.Asst./ రెవెన్యూ Dept/ 35,000/- PM, 5'-5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [H-10715]

రెండవపెళ్ళి: విడో/ 50y/ భద్రాచలం/ Govt Job/ 80,000/- PM/ పిల్లలు లేని/Own House (Rents)/Well సెటిల్ ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్టు ఉండుము) 7997175138 [H-796888]

కుల, ఆస్తి పట్టింపులేదు/కమ్మ/విడో/ 34' 5'6"/ Degree/ Full Fair Own Apartment/ 90K P/M/ మంచి ఆస్తి గల వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: Ph: 8886364138 [H-796888]

FC/ విడో/58y/ 5'3"/ Govt. Job/ 60,000/- Income/ సొంత ఇల్లు 3 ఎకరాల పంటపొలం/ మిర్చి బిజినెస్/ 1LPM/ గల ఎవరూలేని ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8688368288 [H-796888]

బ్రాహ్మిణ్/విడో/49/5.4"/M.A.B.Ed/Govt.టీచర్/ VRS/60K P.M Super Market/Own House Rents/3L PM కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు మధ్య తరగతి FC/BC ఇల్లరికం వరుడు కావలెను. ఫోన్: 9542256979. [HA-10827]

కాపు/విడో/48/5.5"/PG/Govt.Job/70K PM మార్బుల్ & గ్రానైట్ Business Own House /10 ఎ॥ పొలం/4L/20cr ప్రాపర్టీ పూర్తి ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 9063710965. [HA-10827]

Goud/విడో/48y/5'5"/PG/Govt. EMP/VRS/50K PM/Restaurant, Finance Business/Own House /4 L PM కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 9177831661. [HA-10827]

రెడ్డి/విడో/50y/5'4"/Degree/Govt. EMP/VRS/50K PM/ Finance & R.E / Own House /పొలాలు, తోటలు/ Rents/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 8297518729. [HA-10827]

కుల, ఆస్తి పట్టింపు లేదు/48y/5'4"/విడో/Govt.EMP /VRS/50K P.M /Own House Lands, తోటలు/3L P.M /Well Settle వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 7386919418. [HA-10827]

రెడ్డి/విడో/49/5'5"/ V. ఫెయిర్/గవర్నమెంట్ టీచర్/ సొంత ఇల్లు, బిజినెస్‌లు, 20 ఎకరాల పొలం గల ఏ బాదరాబందీలేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-793748]

SC మాల హిందూ/26/5'4"/ B.Tech/ కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్/Hyd, 60K per month చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-793748]

రెడ్డి/విడో/35 సం॥, 5'3" ఎత్తు, 18 ఎకరాల పొలం, సొంత ఇల్లు, స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపులేదు). Send Photos Only Whatsapp: 7207516654 [H-793748]

క్రిస్టియన్ SC మాదిగ వధువులకు వరులు కావలెను. MA, M.Ed. 39 నుండి 42 మధ్య ఒకరు MA, B.Ed. 46 నుండి 49 మధ్య వయస్సు వున్న క్రైస్తవ భక్తిగల కుటుంబ వరులు కావలెను. Whatsapp Biodata : 80086 78969 [L-795038]

Reddy Widow, Very Fair, 27 yrs, KKD Dist., 12 yrs. పాప ఉన్న వధువుకి బాగా స్థిరపడిన వరుడు కావలెను ✆ 75690 69119 [R-04]

Reddy/రెండవ పెళ్లి/32/5'3"/ V.Fair/ Rich, B.Tech - SWE & 32/5'6"/ B.Tech, SWE/ V. Fair, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Br/27/5'7"/ B.Tech, MS-USA/ Rich & 25/5'5"/ MD (Radiology) II yr/ Rich & 22/5'6"/B.Com, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Br/26/5'4"/ B.Tech, MS-Australia & 26/5'4"/ B.Tech, SWE/ Fair/ Rich & 30/5'5"/ MBBS-MD, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

★

హిందూ మాదిగ / M. Pharmacy / 29 / 5.3 / చాలా అందమైన HYD వధువుకు తగిన వరుడు కావలెను. Direct: 9381160075 [W-6943]

★★

గౌడ్: 29/5'.4"/MS Gen Surgery 3rd Year *29/ 5'.6"/ MS Gen Medicine 2nd Year *33/5'4"/MD Dermotology *33/5'.7"/ MS Peadiatrist/ Critical Care *33/5'.4"/ M.Pharmacy/ M.S London *34/5'.3"/ MD Pathology *34/5'3"/ MS MCH Peadiatrician/ 41/ 5'4"/ MBBS అమ్మాయిలకు తగిన సంబంధములు కావలెను. సం॥ శుభమస్తు, DSNR. Hyd. S.నాముల గౌడ్. Ph: 8790690309 [H-781460]

వేదికలు



ఫ్రీ. ఆర్యవైశ్య / 1st/2nd/లేటు వధూ/ వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్‌మెంట్‌కై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర : జి. సుప్రజా గుప్తా: "మా సేవ". PH/WA: 9291503949 [H-793748]

1వ/2వ /లేట్/విడోయర్స్/పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కుల పట్టింపులేని అన్నికులాల వారికి వ: 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా కుదర్చబడును. సంప్ర: 9492081545 [H-797655]

ఫ్రీ రిజిస్ట్రేషన్. కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, OC, BC, ST, SC అన్ని కులాల NRI,Govt. ఇంజనీర్స్, డాక్టర్, 1వ, 2వ లేట్ మ్యారేజెస్ ఫాస్ట్ సెటిల్ కై సంప్ర: Ph: 9247217621 [HA-13935]

మాదిగ వివాహ పరిచయ వేదిక: ప్రతి శని, ఆదివారాలు 12-6pm, ముందుగా మీ ప్రొఫైల్ రిజిస్టర్ చేసుకోవాలి *సికింద్రాబాద్ స్టేషన్ బ్లూసీ బ్యాక్. ఫోన్: 9347046175. [H-781461]

గౌడ వివాహ పరిచయ వేదిక. 30.04.23 ఉ.9.45 కూకట్‌పల్లి A/C హోటల్‌లో (నో కమీషన్) 15వ తేది లోపు రిజి. ఫీలో 25% కట్టి కన్సర్వేషన్ పొందండి. Ph: 9948666645 [HA-13937]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-8986]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యాక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

పెళ్లి కాలేదని బాధపడుతున్నారా? సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ 1, 2 ఆఫీసర్స్, అబ్రాడ్ వారికి ఫాస్ట్‌గా పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724 . [T-469]

15 రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888 [B-939]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 8500688938/Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Kamma -Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

★

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781407]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE Govt Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-1004]

kalyanimatrimony.in కాపు, కమ్మ, రెడ్డి, గౌడ్, బ్రాహ్మణ, వైశ్య వారి సాంప్రదాయ వివాహ సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969. [H-781456]

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులములలో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబందాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్ సంప్ర : 83095 25477 [V- 776914]

జూడాల సమ్మె బాట

- హామీలు అమలు కాకపోవడంతో సమ్మెకు నిర్ణయం
- మిగతా విధులన్నీ బహిష్కరిస్తామని జూనియర్ డాక్టర్ల సంఘం ప్రకటన




సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, పలు డిమాండ్లపై వినతులు ఇచ్చినా స్పందించకపోవడంతో జూని యర్ డాక్టర్లు సమ్మెబాట పట్టాలని నిర్ణయించారు. సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వానికి వినతులు సమర్పించారు. వీటిని ఈనెల 10వ తేదీ నాటికి పరిష్కరించాలని, లేకుంటే ఈనెల 11వ తేదీ నుంచి అత్యవసర సేవలు మాత్రమే అందిస్తామని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. మిగతా విధులను బహిష్కరించనున్నట్లు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ రమేశ్‌రెడ్డికి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కౌశిక్ కుమార్ పింజర్ల, డాక్టర్ ఆర్.కె.అనిల్ కుమార్ నోటీసులు అందించారు.

- జూనియర్ డాక్టర్లు, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు చేసే ప్రతి వైద్యుడు తప్పకుండా డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం(డీఆర్‌పీ) తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. వంద పడకల ఆస్పత్రిలో కనీసం 3 నెలల పాటు సేవలందించాలి. వైద్య విధాన పరిషత్ అధికారులు జూనియర్ డాక్టర్లకు రొటేషన్ పద్ధతిలో అక్కడ డ్యూటీలు వేస్తారు. ఈ క్రమంలో జూడాలు నిర్దేశించిన ఆస్పత్రి పరిధిలోనే ఉండాలి. అయితే ఈ కార్యక్రమం అమలు లోటుపాట్లపై జూడాలు ఫిర్యాదులు చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించి వసతి, భోజనం, భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ప్రభు త్వం నుంచి స్పందన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.
- ఇక జూనియర్ డాక్టర్లకు స్టైఫండ్ విడుదలలో కూడా జాప్యం జరుగుతోంది. నెలల తరబడి నిధులు విడుదల చేయడం లేదు. బిల్లులు ఆమోదించినప్పటికీ ఆర్థిక అనుమతులు లేకపోవడంతో నిధులు విడుదల కావడం లేదని సంఘ నేతలు ఆరోపిస్తున్నారు.
- స్టైఫండ్ పెంపు ప్రతి రెండేళ్లకోసారి చేపట్టాలి. ఏళ్లు గడుస్తున్నా స్టైఫండ్ పెంపు లేకపో వడం పట్ల జూడా సంఘం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

డీబారైన విద్యార్థి హరీశ్‌కు ఊరట

మిగతా పరీక్షలు రాసేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశం

సాక్షి,హైదరాబాద్/ సాక్షిప్రతినిధి, వరంగల్/కమలాపూర్: పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీక్లో ఐదేళ్లపాటు డీబారైన విద్యార్థి హరీశ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. విద్యాశాఖ అధికారుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దొండబోయిన హరీశ్ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ కె.లక్ష్మణ్ శనివారం విచారణ చేపట్టి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు హరీశ్‌ను అనుమతించాలని విద్యాశాఖను హైకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతివాదులైన స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హనుమకొండ డీఈవో, ఎస్‌ఎస్‌సీ బోర్డు సెక్రటరీ, డైరెక్టర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్, కమలాపూర్ హెడ్మాస్టర్ కం చీఫ్ సూపరింటెండెంట్‌లకు నోటీసులు జారీ చేసింది. హరీశ్ నుంచి స్వాధీనం చేసుకున్న హాల్‌టికెట్‌ను తిరిగి అప్పగించాలని, 10, 11 తేదీల్లో జరగనున్న మిగిలిన రెండు పరీక్షలు రాసేందుకు అనుమతించాలని సూచించింది. అంతేగాక హిందీ, ఇంగ్లిష్



పేపర్ల పరీక్షలకు కూడా సప్లిమెంటరీకి అనుమతి ఇవ్వాల్సిదేనని చెప్పింది. ఈ ఆదేశాలు తాము వెలువరించే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది.

బల్మూరికి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు

తాము హైకోర్టులో పిటిషన్ వేసేందుకు అండగా నిలిచిన ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, కాంగ్రెస్ నేతలకు బాధిత విద్యార్థి హరీశ్ తల్లిదండ్రులు రాజు, సరిత కృతజ్ఞతలు తెలిపారు. హరీశ్ తరఫున తాను హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా, ఆ విద్యార్థి మిగతా పరీక్షలు రాసుకోవడానికి అనుమతినిచ్చిందని కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ ట్వీట్ చేశారు. కాగా, హరీశ్‌పై డీబార్ ఎత్తివేత, పరీక్షలను అనుమతించే విషయమై శనివారం సాయంత్రం వరకు తమకెలాంటి ఆదేశాలూ అందలేదని, ఉత్తర్వులు వస్తే ఆ మేరకు వ్యవహరిస్తామని హనుమకొండ డీఈఓ ఎండీ అబ్దుల్ హై 'సాక్షి'కి తెలిపారు.

గ్రామీణ ఆవిష్కరణలే రక్ష

- పాలకులు, ప్రజలు గుర్తెరగాల్సిన తరుణమిది
- సివిల్ 20 సదస్సులో వక్తల అభిప్రాయం

సాక్షి సాగుబడి, హైదరాబాద్: 'ప్రకృతి నుంచి దూరంగా జరిగిన మానవ జీవన శైలి వినాశకరమైన వినిమయ సంస్కృతికి దారితీసింది. ఇది మానవ మనుగడకే ప్రమాదకరంగా మారింది. విధ్వంసక సంస్కృతి నుంచి తిరిగి పర్యావరణ పరిరక్షణ సంస్కృతి వైపు సమాజాన్ని మళ్లించి మౌలిక మార్పుల దిశగా వడివడిగా అడుగులు వేయాల్సి ఉంది. ఈ కృషిలో సువిజ్ఞాన సంపన్నమైన మన గ్రామీణ ఆవిష్కరణలు కీలకపాత్ర పోషిస్తాయని' పలువురు వక్తలు అభిప్రా యపడ్డారు. గ్రామీణ ఆవిష్కరణలే మానవ మను గడకు రక్ష అని ప్రపంచవ్యాప్తంగా పాల కులు, ప్రజలు గుర్తెరగాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. జీ–20 చర్చాగోష్టుల్లో భాగంగా సివిల్ 20–లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్ మెంట్ వర్కింగ్ గ్రూప్ ''గ్రామీణ ఆవిష్కరణలు–జీవన విధానం'' అనే అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థల సదస్సు శనివారం ముగిసింది. యోజిక్, పల్లె సృజన, ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ తదితర సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రామీణ ఆవిష్కర్తలు పాల్గొన్నారు.

సాంకేతికత వల్లనే ప్రకృతికి దూరమయ్యాం



డా. గజానన్ డాంగే

'యోజిక్' సంస్థ వ్యవస్థాపకులు డా. గజానన్ డాంగే మాట్లాడుతూ మానవ జీవితంలో సాంకేతికత అతి జోక్యం వల్ల ప్రకృతికి మనిషి దూరమయ్యాడ న్నారు. జీ–20 దేశాలకు భారత్ సారథ్యం వహి స్తున్న ఈ తరుణంలో ఈ సదస్సులో చర్చల సారాంశాన్ని ప్రభుత్వం ద్వారా ప్రపంచ దేశాలకు నివేదిస్తామన్నారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా. పి.ఎస్. గోయల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ సంస్థ 4 లక్షల గ్రామీణ ఆవిష్కరణలను గుర్తించిందన్నారు. వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ డా.ఆంజనేయులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యా ప్రణాళికలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సమూల మార్పులు జరగాలన్నారు. ఇప్పుడున్నకరిక్యులంలో విద్యార్థులను సృజనాత్మక ఇంజనీర్లుగా తీర్చిదిద్దే కంటెంట్ పది శాతానికి మించిలేదన్నారు.

కప్పులో ముప్పు!




పేపర్ కప్పుల్లో లీక్ ప్రూఫ్ పొరగా 'మైక్రోప్లాస్టిక్'

వేడి పదార్థాలు పోస్తే 15 నిమిషాల్లో కరిగిపోతున్న వైనం

తప్పనిసరైతే నిమిషాల వ్యవధిలో వాడుకోవడం మేలు

ప్లాస్టిక్ అయాన్లతో పాటు భార లోహాల విడుదల

అయినా కొంత మేరకు హానికరమే అంటున్న నిపుణులు



సాక్షి, అమరావతి: 'పేపర్ కప్పుల్లో వేడివేడి టీ, కాఫీ, సూప్‌లు తీసుకుంటే హానికరం' అని ఇటీవల సోషల్ మీడియాలో ఒక మెసేజ్ తెగ వైరల్ అవుతోంది. దీనిని కొందరు కొట్టిపారేస్తుంటే మరికొందరు గాజు, స్టీలు, పింగాణీ పాత్రలే ముద్దంటున్నారు. మన దేశంలో ఏటా 22 బిలియన్ (2,200 కోట్లు) పేపర్ కప్పులను వాడుతున్నారు. మరి ఈ ప్రచారంలో నిజాని జాల్లోకి వెళితే.. కాఫీలు, టీలు తాగేందుకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఇటీవలి కాలంలో పేపర్ కప్పుల వాడకం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో 70 – 80 డిగ్రీల వేడిగల ద్రవాలు, పదార్థాలు పేపర్ కప్పుల్లో పోసినప్పుడు దాని లోపల అతికించేందుకు పూత పూసిన 'మైక్రోప్లాస్టిక్' పొర కరిగిపోయి ద్రవాలతో కలిసిపోతున్నట్టు ఖరగ్‌పూర్ ఐఐటీ ప్రొఫెసర్ సుధా గోయెల్ బృందం వెల్లడించింది. ఆ వేడి ద్రవాన్ని ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోప్‌తో పరిశీలించగా 15 నిమిషాల్లో గ్లాసులోని మైక్రో ప్లాస్టిక్ పొర కరిగిపోయినట్లు గుర్తించారు. 100 ఎంఎల్ గ్లాసులోని పొర 25,000 మైక్రో ప్లాస్టిక్ కణాలను విడుదల చేసింది. ఈ పొరలో ప్లాస్టిక్ అయాన్లు, జింక్, మాంగనీస్, నికెల్, కాపర్, లెడ్, కాడ్మియం, క్రోమియం, పల్లాడియం లాంటి భార లోహాలను గుర్తించారు. మైక్రోప్లాస్టిక్ కణాలతో క్యాన్సర్ బారిన పడినట్లు నిర్ధారణ కాకపోయినా, దీర్ఘకాలంలో బ్రెయిన్ స్ట్రోక్, వివిధ అవయవాలకు పక్షవాతం సోకడం, ప్రత్యుత్పత్తి వ్యవస్థ దెబ్బ తినడం లాంటి దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. 15 నిమిషాల్లో 25 వేల మైక్రో ప్లాస్టిక్ కణాలు విడుదలవుతున్నపుడు.. నాలుగైదు నిమి షాల్లో తాగేస్తే పోలా! అన్న వారూ ఉ న్నారు. అలా చేస్తే పెద్దగా హాని ఉండకపోవచ్చు కానీ, ఎంతో కొంత మేర మైక్రో ప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయన్నది వాస్తవం.

భారత్‌లో రెట్టింపు వేగంతో..

అంతర్జాతీయ మార్కెట్ పరిశోధనా సంస్థ ఐమార్క్ గ్రూప్ నివేదిక ప్రకారం 2022లో ప్రపంచ వ్యాప్తంగా 263.80 బిలియన్ల పేపర్ కప్పులు వినియోగించారు. 2028 నాటికి ఇది 283.22 బిలియన్లకు చేరుతుందని అంచనా. 2022లో మన దేశంలో 22 బిలియన్ పేపర్ కప్పులు వినియోగించగా 2028 నాటికి 25.7 బిలియన్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వీటి వినియోగం ఏటా 1.11 శాతం పెరుగుతుండగా భారత్‌లో పెరుగుదల 2.5 శాతంగా ఉంది.

పునరుత్పత్తి వ్యవస్థకు చేటు



నిత్యం పేపర్ కప్పుల్లో వేడి పదార్థాలు తీసుకోవడం మంచిది కాదు. వాటిల్లోని మైక్రోప్లాస్టిక్ పొర కరిగిపోయి ద్రవాలతోపాటు శరీరంలోకి చేరుతుంది. మైక్రోప్లాస్టిక్ పునరుత్పత్తి వ్యవస్థకు చేటు చేస్తుంది.

– డాక్టర్ భరణి ధరణ్, ఎస్ఐటీ–ఏపీఅసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ విభాగం హెచ్‌వోడీ

నరాలపై దుష్ప్రభావం



చాలా స్వల్ప పరిమాణంలో ఉండే మైక్రో ప్లాస్టిక్ కణాలు నరాలు, రక్తం ద్వారా ప్రయాణించి శరీర భాగాల్లోకి చేరుతాయి. అలా చేరే క్రమంలో అవి ఎక్కడో ఒకచోట పేరుకుపోవడంతో ఆ అవయవం దెబ్బ తింటుంది. నరాల వ్యవస్థను దెబ్బతీసి పక్షవాతానికి కారణమయ్యేలా చేస్తుంది. పురుషుల్లో వంధ్యత్వ సమస్యలకు ఇవి కూడా ఒక కారణం.

– డాక్టర్ కంచర్ల సుధాకర్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, విజయవాడ.



భద్రగిరికి పోటెత్తిన భక్తులు

నిత్యకల్యాణంలో 276 జంటలు ● భద్రాద్రి ఆలయ చరిత్రలోనే రికార్డు

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులుదీరారు. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. కాగా, ప్రతిరోజూ బేడా మండపంలో నిర్వహించే స్వామివారి నిత్యకల్యాణ వేడుకలో ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 276 జంటలు పాల్గొనడం విశేషం. తద్వారా ఆలయానికి ఒక్కరోజే రూ.5 లక్షల ఆదాయం సమకూరింది.

వసతి కోసం ఇక్కట్లు..

స్వామి వారి దర్శనం కోసం భద్రాచలం వచ్చిన భక్తులు వసతి కోసం నానా పాట్లు పడ్డారు. శుక్రవారం రాత్రి నుంచే దేవస్థానం కాటేజీలు, వసతి గదులు, ప్రైవేట్ లాడ్జీలన్నీ నిండిపోయాయి. దీంతో వసతి సౌకర్యం లేక పలువురు భక్తులు ఇబ్బంది పడ్డారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న టీటీడీ కాటేజీలను త్వరగా అందుబాటులోకి తీసుకువస్తే ఇబ్బందులు కొంతయినా తగ్గేవని భక్తులు అంటున్నారు.

గూగుల్ పాడైనా గురువే కావాలి!

- సినీ గ్లామరే కాదు.. గ్రామర్ ఉండాలి
- స్వాతంత్ర్యోద్యమం–తెలుగుసినిమా పుస్తకావిష్కరణ సభలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్య నాయుడు. చిత్రంలో తమ్మారెడ్డి భరద్వాజ, రమణాచారి, సంజయ్ కిషోర్, మండలి బుద్ధ ప్రసాద్

సాక్షి, హైదరాబాద్: 'నేటి తరం గురువును మర్చిపోయి, గూగుల్‌ను చూస్తోంది. గూగుల్ పాడైతే, దాన్ని బాగుచేయడానికి సాంకేతిక నిపుణుడనే గురువునే పిలవాలి. అది మర్చిపోకండి' అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. 'శక్తిమంతమైన ప్రచార, ప్రసార మాధ్యమం సినిమా. అలాగే, నేటికీ ప్రజలకు అత్యంత చౌకగా వినోదం అందించే సాధనమూ సినిమానే. కానీ, నేటి సినిమాల్లో ఎక్కువగా గ్లామర్, అక్కడక్కడా హ్యూమర్ నిండి, అసలైన గ్రామర్ (చెప్పుకోదగ్గ విషయం) తక్కువగా ఉంటోంది. ఒకప్పటి సినిమాల్లా వినోదంతో పాటు, విజ్ఞానం, ఎంతో కొంత సందేశం ఉండేలా చూసుకోవడం సినీరంగం బాధ్యత' అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ సినీ పరిశోధకుడు సంజయ్ కిశోర్ రూపొందించిన 'స్వాతంత్ర్యోద్యమం – తెలుగు సినిమా – ప్రముఖులు' పుస్తకాన్ని శనివారం హైదరాబాద్‌లో ఆయన ఆవిష్కరించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన 'స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న పాత తరం సినీ ప్రముఖులపై ఇలాంటి మంచి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో విలువలు దిగజారిపోయాయని, ఇవాళ సభ అంటే బస్, బిర్యానీ, బాటిల్ అనే 3 బీ ఫార్ములా అనుసరించి జనాన్ని తరలిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సభకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణాచారి అధ్యక్షత వహించగా, ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని కృష్ణయ్య, పారిశ్రామికవేత్తలు వి. రాజశేఖర్, రాజు, జేవీ కృష్ణప్రసాద్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా రమణాచారి ఇచ్చిన సలహా మేరకు ఎంతో శ్రమించి, ఈ పుస్తకం రాసినట్టు సంజయ్ కిశోర్ తెలిపారు.



నాలుగు తరాల బలగం

నిజాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద కలిసిన నాలుగు తరాల కుటుంబాలు

నిజాంసాగర్ (జుక్కల్): నాలుగు తరాల బలగమంతా ఒకచోట చేరింది. ఆటపాటలతో సందడి చేసింది. నిజాంసాగర్ ప్రాజెక్టు అతిథి గృహం వేదికగా శనివారం ఈ అపురూప సమ్మేళనం జరిగింది. సంగారెడ్డి జిల్లా జోగిపేటకు చెందిన అర్థం రామలచ్చమ్మ, మల్లయ్య దంపతులది వ్యాపార కుటుంబం. వీరి కుటుంబానికి చెందిన నాలుగు తరాల తాతలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు, పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు.. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. నాలుగు తరాల బంధువులంతా నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఆనందోత్సాహాలతో గడిపారు.

ప్రశాంతంగా మొదటిరోజు ఎస్సై తుది రాతపరీక్ష



సాక్షి, హైదరాబాద్: ఎస్సై, తత్సమాన పోస్టులకు శనివారం నిర్వహించిన తుది రాతపరీక్ష మొదటిరోజు ప్రశాంతంగా ముగిసింది. టీఎస్‌పీఎస్సీ, ఎస్సెస్సీ ప్రశ్నపత్రాల లీకేజీల నేపథ్యంలో ఎస్సై తుది రాతపరీక్షలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలీస్ ఉన్నతాధికారులు, రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి అధికారులు చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల పరిధిలో మొత్తం 81 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారన్న సమాచారాన్ని అధికారికంగా ప్రకటించలేదు. అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానంలో తీసుకున్నారు. ప్రాథమిక రాతపరీక్ష, దేహదారుఢ్య పరీక్షల సమయంలో నమోదైన వేలిముద్రలతో సరిపోలిన అభ్యర్థులను మాత్రమే పరీక్షకేంద్రంలోకి అనుమతించారు.

నేడు సివిల్ ఎస్సై అభ్యర్థులకు మరో రెండు పేపర్లు

ఎస్సై సివిల్ అభ్యర్థులకు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జనరల్ స్టడీస్ పేపర్, మధ్యాహ్నం 2–30 నుంచి 5–30 గంటల వరకు తెలుగు లేదా ఉర్దూ లాంగ్వేజ్ పేపర్ల పరీక్ష నిర్వహించనున్నారు. తెలుగు లేదా ఉర్దూ పరీక్షల్లో అభ్యర్థులు అర్హత సాధిస్తే సరిపోతుంది. ఈ రెండు పేపర్లలోనూ పార్ట్ 'ఏ'లో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.